RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 ‖ సంచిక : 37 ‖ గుంటూరు ‖ సోమవారం, ఏప్రిల్ 01, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12




## సీఈసీ సమావేశానికి ఢిల్లీ వెళ్లనున్న సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క

హైదరాబాద్, మార్చి 31(వుదయం ప్రతినిధి) సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ వ్యవహరాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీలు నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు. నేడు ఢిల్లీలో జరిగే సమావే శంలో వారు పాల్గొనను న్నారు.సీఈసీ సమావేశంలో భాగం గా తెలంగాణకు సంబంధిం చి మిగిలిన నాలుగు లోక్స భ స్థానాల అభ్యర్థులకు సంబంధించి అధిష్టానంతో వారు చర్చించనున్నారు.రెండు రోజులుగా నియోజ కవర్గాల నేతల అభిప్రాయా లను స్క్రీనింగ్ కమిటీ సేకరించింది. కాగా, ఇప్పటికే 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ వరంగల్, ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది.నేటితో ఈ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులెవరో క్లారిటీ రానుంది. దీంతోపాటు సికింద్రాబాద్ అభ్యర్థిగా ఇప్పటికే దానం నాగేందర్‌ను ఏఐసిసి ప్రకటించగా, ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకపోతే ఆయన స్థానంలో వేరే అభ్యర్థిని ప్రకటించే అవ కాశం ఉన్నట్టుగా కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.అయితే ఈ అభ్యర్థుల జాబితా నేడు లేదా రేపు ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

## ద్వారకలో ఘోర అగ్నిప్రమాదం

అలహాబాద్: గుజరాత్ లోని ద్వారకలో ఆదిత్య రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులో ఆదివారం తెల్లవారు జామున 3.30 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఓ చిన్నారి ఉండడం విషాదకరం. ఎయిర్ కండిషనర్ పేలుడు కారణంగా ఈ ప్రమాదం సంభించిందని ప్రాథమికంగా గుర్తించారు.గాఢనిద్రలో ఉన్నసమయంలో మంటలు చెలరేగడంతో పొగ కమ్ముకుని గదిలో ఉన్నవారు బయటకు రాలేక మంటలకు బలయ్యారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీస్‌లు ఆ ప్రదేశానికి వెళ్లి చూడగా ఇద్దరు భార్యాభర్తలు, వారి చిన్నారి ఎనిమిది నెలల కుమార్తె, మరో వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నారు. వారిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయారని వైద్యులు నిర్ధారించారు. అదే అపార్ట్‌మెంట్ లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో నిద్రిస్తున్న ఓ మహిళ మాత్రం ప్రాణాలతో బయటపడ గలిగింది.

## కెసిఆర్ వాహనాన్ని చెక్ చేసిన ఈసి అధికారులు

హైదరాబాద్: సూర్యాపేట్ కు ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి వెళుతున్న తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు వాహనాన్ని ఎన్నికల అధికారుల మార్గమధ్యంలో ఆపి తనిఖీ చేశారు. మే 13న రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో గస్తీలో భాగంగా కెసిఆర్ వాహనాన్ని అధికారులు చెక్ చేశారు. కెసిఆర్ ఆదివారం ఉదయం జనగామ జిల్లా లోని ఎర్రవెల్లి నుంచి ధరావత్ తండాకు తన ప్రయాణాన్ని మొదలెట్టారు. బాధిత రైతులను కలుసుకుంటామని బిఆర్ఎస్ ఇదివరకే ప్రకటించింది.

అంతేకాక రైతు సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ పై పోరాటం చేస్తామని కూడా ప్రకటించింది. కెసిఆర్ తుంగతుర్తి , సూర్యాపేట్ లోని అర్వపల్లిలో పర్యటించబోతున్నారని మాజీ మంత్రి జి. జగదీశ్ రెడ్డి తెలిపారు.

సూర్యాపేట్ క్యాంపస్ లో బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ విలేకరుల సమావేశం కూడా నిర్వహించనున్నారని జగదీశ్ రెడ్డి తెలిపారు.



## అద్వానీ ఇంటికెళ్లి భారత రత్న ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ: బిజెపి సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ ఇంటికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెళ్లి 'భారత రత్న'పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ దన?ర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తదితర నేతలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఐదుగురికి భారత రత్న అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. వారిలో మాజీ ప్రధాని పివి. నరసింహా రావు, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రజ్ఞుడు ఎమ్.ఎస్.స్వామినాథన్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ లకు మరణానంతరం భారత రత్న అవార్డులు దక్కాయి. మార్చి 30న రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'భారత రత్న' అవార్డులను అందజేశారు.

పివి. నరసింహా రావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్ రావు, చరణ్ సింగ్ తరఫున ఆయన మనుమడు జయంత్ సింగ్ అవార్డులను అందుకున్నారు. ఇక స్వామినాథన్, కర్పూరి ఠాకూర్ తరఫున వారి కుటుంబ సభ్యులు అవార్డును అందుకున్నారు. అద్వానీ అనారోగ్య కారణాల వల్ల ఇవాళ రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ ఆయన ఇంటికి వెళ్లి 'భారత రత్న' ప్రదానం చేశారు.

## ఢిల్లీలోనూ ఆరు గ్యారంటీలు

### -ప్రకటన చదివి వినిపించిన సునీతా కేజ్రీవాల్




న్యూఢిల్లీ: దేశ రాజధాని రామ్ లీలా మైదాన్ లో ఆదివారం నిర్వహించిన ప్రతిపక్షం 'లోక్ తంత్ర్ బచావో' ర్యాలీలో సునీతా కేజ్రీవాల్ ఆరు గ్యారంటీలను చదివి వినిపించారు. లోక్ సభ ఎన్నికల్లో విపక్ష కూటమి (ఇండియా) అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తు, విద్య, ఢిల్లీకి రాష్ట్ర హోదా వంటి ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారని చదివి వినిపించారు. " దేశంలో విద్యుత్తు కోతలు ఉండవు, పేదలకు ఉచిత విద్యుత్తు ఇచ్చే పూచీ నాది, ప్రతి పిల్లాడికి బడి ఉంటుంది, వాడల్లో మొహల్లా క్లినిక్ లు ఉంటాయి. ప్రతి మూల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఉంటుంది. రైతులకు స్వామినాథన్ కమిటీ ఆమోదించిన రేట్లు ఉంటాయి. మా గ్యారంటీల్లో ఇవి భాగం. మా కూటమి తరఫున నేను భారత ప్రజలకు ఈ వాగ్దానం చేస్తున్నాను. 75 ఏళ్లుగా ఢిల్లీ ప్రజలకు అన్యాయం జరుగుతోంది. ఒకవేళ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఢిల్లీని పూర్తి స్థాయి రాష్ట్రంగా మార్చుతాము' అని సునీతా కేజ్రీవాల్ తన భర్త సందేశాన్ని చదివి వినిపించారు. ఇండియా బ్లాక్ ను గెలిపించితే మంచి ఆసుపత్రులు, విద్యతో పాటు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు.'ప్రధాని మోడీ, నా భర్తను జైలులో వేశారు. ఆయన చేసింది సరైనదేనా? బిజెపి వాళ్లు నా భర్త పదవికి రాజీనామా చేయాలంటున్నారు. ఆయన రాజీనామా చేయాలా? ఆయన గతంలో అమరుడైన స్వాతంత్ర యోధుడి వంటివారు, ఈ జన్మలో అలాంటి స్వాతంత్ర్య పోరాటం చేయడానికే ఆయన మళ్లీ జన్మించి ఉంటారు' అని సునీతా కేజ్రీవాల్ తన ప్రసంగంలో చెప్పుకొచ్చారు.

## మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్న ప్రధాని మోడీ : రాహుల్

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ మ్యాచ్ పాల్పడుతున్నారని, మ్యాచ్ ఫిక్సింగ్ లేకుండా 400సీట్ల నినాదం సాధ్యం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంపైర్లను ఒత్తిడి చేసి, ఆటగాళ్లను కొనుగోలు చేసి, కెప్టెన్లను బెదిరించి మ్యాచ్‌లు గెలవడాన్ని క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ అంటారని ఆయన వివరణ ఇచ్చారు. ఈవీఎంలు, మ్యాచ్‌ఫిక్సింగ్, సోషల్ మీడియా, ప్రెస్‌పై ఒత్తిడి లేకుండా బీజేపీ 180 సీట్ల కంటే ఎక్కువ సీట్లు గెలవలేదని తేల్చి చెప్పారు.లోక్‌సభ ఎన్నికల కోసం ప్రధాని అంపైర్లను ఎన్నుకున్నారని, ఈ ఎన్నికల మ్యాచ్‌కి ముందే తమ జట్టు ఆటగాళ్లైన ఇద్దరిని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. పేదల నుండి రాజ్యాంగాన్ని లాక్కోవడం కోసం ప్రధాని మోడీ 34 మంది క్రోనీ క్యాపిటలిస్టులను మ్యాచ్ ఫిక్సింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను మనీల్యాండరింగ్ కేసులో ఈడీ అరెస్ట్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆమ్‌ఆద్మీ పార్టీ , ఇండియా కూటమి అగ్రనేతలు ఢిల్లీలో ఆదివారం చేపట్టిన లోక్‌తంత్ర బచావో ర్యాలీలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అని, కానీ ఎన్నికల ముందు తమ బ్యాంక్ ఖాతాలన్నీ మూసివేయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల కోసం తాము ప్రచారాలు నిర్వహించాలని, కార్మికులను రాష్ట్రాలకు తరలించి పోస్టర్లు వేయాలని, కానీ బ్యాంక్ ఖాతాలు మూసివేస్తే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, హేమంత్ సోరేన్‌లను అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. ఇప్పుడు వస్తున్న ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునే చివరి అవకాశమని, స్పష్టం చేశారు. ఒకవేళ పూర్తిస్థాయిలో ఓటు వేయకపోతే వారి మ్యాచ్ ఫిక్సింగ్ ఫలిస్తుందని, అదే జరిగితే రాజ్యాంగం ధ్వంసమవుతుందని రాహుల్ హెచ్చరించారు. రాజ్యాంగం అనేది ప్రజల గొంతుకని, అది నాశనమైతే దేశం అంతమవుతుందని వెల్లడించారు.

400 కి పైగా సీట్లు వస్తే తాము రాజ్యాంగం మారుస్తామని ఓ బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలను కూడా రాహుల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## నేటి నుంచి పెరుగుతున్న నాన్-ఇమ్మిగ్రెంట్ యుఎస్ వీసా ఫీజు

వాషింగ్టన్: అమెరికా నాన్-ఇమ్మిగ్రెంట్ కొత్త వీసా నేటి నుంచి అమలులోకి రానున్నది. హెచ్-1బి వీసా ఫీజును 2050 శాతం పెంచారు. ఇది అత్యధిక పెంపుదల. హెచ్-1బి కాకుండా ఎల్-1, ఈబి-5 ఫీజులను పెంచుతున్నట్లు ఇదివరకే ప్రకటించారు. అవి కూడా నేటి నుంచే అమలులోకి వస్తున్నాయి. అమెరికా వెళ్లే భారతీయులు చాలా మంది ఈ వీసాలను పొందారు. కొత్తగా పెంచిన నాన్-ఇమ్మిగ్రెంట్ కేటగిరి ఫీజులు ఇలా ఉన్నాయి:

| వీసా | పాత ఫీజు(డాలర్లలో) | కొత్త ఫీజు(డాలర్లలో) |
|---|---|---|
| హెచ్-1బి | 10 | 215 |
| ఎల్-1 | 460 | 1385 |
| ఈబి-5 | 3675 | 11160 |

నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల పెంపుదల 2016 నుంచి ఇదే మొదలు.



# సంపాదకీయం

## ఇవిఎంలపై ఇంకా అనుమానాలే!

బిహెచ్ఇఎల్ తయారు చేసిన మన ఇవిఎం లకు పారిస్‌లో ఉన్న వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ సంస్థ ఎలాంటి ధ్రువీకరణ ఇవ్వలేదు. 2002 లో బిహెచ్ఇఎల్ పేటెంట్ కోసం దరఖాస్తు పంపి, తిరస్కరిస్తారనే భయంతో తన అభ్యర్థనను 2006లో వెనక్కి తీసు కుంది. 2010లో మాజీ న్యాయమంత్రి డా. సుబ్రమణ్య స్వామి ది హిందూలో 'బ్యాలెట్ రిగ్గింగ్ ఫలితాలపై కొంత ప్రభావం చూపితే ఇవిఎం చిప్ ద్వారా మొత్తం ఎన్నికలనే స్వాధీనం చేసుకోవచ్చు' అని రాశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కూటమి 400 స్థానాలు సాధించాలని మోడీ, వై నాట్ 175 అని జగన్ అంటుంటే వారి ధీమాకి ఆశ్చర్యం కలుగుతుంది. ఫలితాల నిర్ణయాలు తమ చేతుల్లోనే ఉన్నట్లు వారు మాట్లాడుతున్నారు. 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల్లో జగన్ 151 కైవసం చేసుకుంటే అప్పటికి పాలక పక్షమైన టిడిపి కేవలం 23 చోట్ల గెలవడం అనూహ్యమే. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కెసిఆర్ పై వ్యక్తమైనంత జన వ్యతిరేకత అప్పుడు బాబుపై కనబడలేదని చెప్పాలి. అయినా భారీ ఓటమిని చవిచూశారు. మోడీ 400 స్థానాల్లో గెలుపు కోరుకోవడం కూడా అత్యాశే. దక్షిణ భారతంలో 130 సీట్లు పోగా ఉత్తరాన మిగిలేవి 395. అందులో కొద్దీ చోట్లనైనా గెలిచే అవకాశాలున్న పార్టీలు ఎన్నో ఉన్నాయి. ఇలా చూస్తే గతం మాదిరే 300పై చిలుకుతో తృప్తి పడవలసిందే. అయితే ఈ ధీమాల వెనుక ఏమైనా గూడుపుఠాణి ఉందా! ఎన్నికల ప్రక్రియ, ఇవిఎంల నిర్వహణ ప్రభుత్వం కనుసన్నల్లో జరుగుతుంది కాబట్టి వాటిని తారుమారు చేసే అవకాశం వారికి లభిస్తుందా అనే అనుమానం కలుగుతుంది. దానికి బలం చేకూర్చే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మార్చి 18న భారత్ జోడో యాత్రలో భాగంగా ముంబైలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'ఇవిఎంలు లేకుండా మోడీ గెలవలేడు, రాజుగారి ప్రాణం ఇవిఎంల్లోనే ఉంది' అని అన్నాడు. విశేషమేమిటంటే మన ఇవిఎంలు సంపూర్ణంగా సురక్షితమైన ఎన్నిక సాధనాలు అని ఏ ప్రపంచ స్థాయి సంస్థ కూడా నిర్ధారించలేదు. బిహెచ్ఇఎల్ తయారు చేసిన మన ఇవిఎంలకు పారిస్‌లో ఉన్న వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ సంస్థ ఎలాంటి ధ్రువీకరణ ఇవ్వలేదు. 2002 లో బిహెచ్ఇఎల్ పేటెంట్ కోసం దరఖాస్తు పంపి, తిరస్కరిస్తారనే భయంతో తన అభ్యర్థనను 2006లో వెనక్కి తీసుకుంది. 2010లో మాజీ న్యాయమంత్రి డా. సుబ్రమణ్య స్వామి ది హిందూలో 'బ్యాలెట్ రిగ్గింగ్ ఫలితాలపై కొంత ప్రభావం చూపితే ఇవిఎం చిప్ ద్వారా మొత్తం ఎన్నికలనే స్వాధీనం చేసుకోవచ్చు' అని రాశారు. ఈ రోజుల్లో ప్రపంచంలో హ్యాకింగ్ చేయలేని ఎలక్ట్రానిక్ పరికరమేదీ లేదనేది అందరూ ఒప్పుకొనే సత్యం. గోవాలో ఈ నెలలోనే గోవాన్స్ అజినెస్ట్ ఇవిఎమ్స్ అని ఆందోళన చేపట్టారు. పంజాబ్ లోను అంబేడ్కర్ నవయువక్ దళ్ తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తోంది. చాలా కాలంగా మేము ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉన్నాము, 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున మళ్లీ ప్రజల దృష్టికి తీసుకు రావడానికి మేము ఈ ప్రచారాన్ని ప్రారంభించాం అని ఆ సంస్థ అధ్యక్షుడు బన్సీ లాల్ ప్రేమి అన్నారు. ఇవిఎంలను హ్యాక్ చేయవచ్చని ఎవరైనా నిరూపించాలని ఎన్నికల సంఘం కోరినప్పుడు సుప్రీంకోర్టు న్యాయవాదుల నేతృత్వంలోని ఇవిఎం హటావో దేశ్ బచావో మోర్చా సవాలును స్వీకరించిందని ప్రేమి చెప్పారు. తమకు యాభై యంత్రాలను అందించాలని, ఆ యంత్రాలను ఎలా తారు మారు చేస్తారో నిరూపిస్తామని అ సంస్థ అంది. అయితే ఇది ఇవిఎంల చట్టపర రక్షణ వ్యవస్థకు భంగకరంగా ఉందని ఎన్నికల సంఘం నిరాకరించింది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా వివిధ పార్టీలు పేపర్ బ్యాలెట్‌లకు తిరిగి తేవాలని లేదా ఓటర్– వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివిపిఎటి)ను మెరుగుపరచాలని డిమాండ్ చేశాయి. ఓటు వేసిన అభ్యర్థి గుర్తుతో కూడిన ప్రింటెడ్ పేపర్ స్లిప్ సీలు చేసిన పెట్టెలో వేయడానికి ముందు ఓటరుకు ఏడు సెకన్ల పాటు కనిపిస్తుంది. దాని కాపీని ఓటరుకు ఇవ్వాలని, అంతే కాకుండా ఆ స్లిప్‌పై ఓటు వేసిన తేదీ, సమయం కూడా ఉండాలని కాంగ్రెస్ నాయకులు సుప్రీం కోర్టులో పిటిషన్ కూడా వేశారు. అభ్యర్థులు కోరిన చోట వివి పాట్ చిట్టిలను లెక్కించాలని అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్ దాఖలు చేసిన పిటిషన్‌కు ప్రతిస్పందనగా ప్రతి ఎన్నికలలో అన్ని స్లిప్పులను లెక్కించినట్లయితే, అది పరోక్ష మార్గాల ద్వారా పేపర్ బ్యాలెట్‌లను తిరిగి ప్రవేశపెట్టినట్లే అవుతుందని సుప్రీం కోర్టు పేర్కొంది. సాంకేతిక నిపుణుల్లో కూడా ఇవిఎంల విషయంలో ఏకాభిప్రాయం లేదు. వీటి వల్ల పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరగడానికి అవకాశం లేదని కొందరు నిపుణులు వాదిస్తున్నప్పటికీ, ఎంపిక చేసిన చోట్ల తారుమారు జరగవచ్చని కొందరు సూచిస్తున్నారు. అప్పుడప్పుడు కొన్ని ఓట్లు వేరే పార్టీకి వెళ్లడం చూశాం. కానీ 20 లక్షల యంత్రాలలో ఇది నాలుగైదింట్లో జరుగుతుంది. అందువల్ల మొత్తం వ్యవస్థను వ్యతిరేకించడం తప్పు. అయితే ఆ రకమైన అవకతవకలను ఎలా ఆపాలి, నిరోధించాలి అనేది ముఖ్యం అని మాజీ ప్రధాన ఎన్నికల సాధికారి ఖురేషి అన్నారు. ఎన్నికలను తారుమారు చేయడం బ్యాలెట్ బాక్సులను నింపే పాత రోజులు కావివి. ఇప్పుడు మీరు శాసనసభలో మెజారిటీని ప్రభావితం చేసే రీతిలో ఎంపికను తారుమారు చేయవచ్చు అని జగదీప్ చోకర్ అనే రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఓట్ల లెక్కింపులో ఇవిఎంలను కంప్యూటర్‌కు కలిపి ఎవరికెన్ని ఓట్లు వచ్చాయో తేలుస్తారు. వాటి ఆధారంగా ఫలితాలను ప్రకటిస్తారు. కంప్యూటర్ లోపల ఏముందో, ఇవిఎంలో ఏముందో తెలియదు. అందుకే వివిపాట్ స్లిప్ లను 100 % లెక్కించాలని, తుది ఫలితాల ప్రకటనకు స్లిప్‌ల లెక్కే పరిగణనలోకి తీసుకోవాలని ఆగస్టు 2023లో 79 మంది రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. స్లిప్‌లపై అభ్యర్థి సంఖ్య, పార్టీ మొదలైన వాటి పేరును ముద్రించడంతో పాటు, ఆ కాగితంపై బార్‌కోడ్‌ను కూడా ముద్రించాలి. బార్‌కోడ్ ఆధారంగా లెక్కింపు జరగాలని వారు కోరారు. ముంబైకి చెందిన న్యాయవాది సునీల్ అహ్యా, సోర్స్ కోడ్ ఆడిట్ కోసం ఐఇఇఇ1028 అంతర్జాతీయ ప్రమాణమని, అయితే దీనిని భారత ఎన్నికల సంఘం ఉపయోగిస్తుందా లేదా అనేది తెలియదని కోర్టులో పిల్ వేశారు. ఆ విచారణ సందర్భంగా ఎన్నిక సంఘం సాంకేతిక మూల్యాంకన కమిటీ కోడ్‌ను ఆడిట్ చేస్తుందని, దాని వద్ద సమాచారం అందుబాటులో ఉందని ఎన్నిక సంఘం కోర్టుకు తెలిపింది. మెషీన్‌ల కోసం సాఫ్ట్‌వేర్‌ను డిజైన్ చేసే కమిటీ తన స్వంత పనిని ఎలా ఆడిట్ చేస్తుంది, ఇది ఒక స్వతంత్ర ఏజెన్సీ ద్వారా చేయవలసి ఉంటుంది అని ఆయన ఎన్నికల సంఘాన్ని కోరారు. సోర్స్ కోడ్‌లను ఎవరూ రహస్యంగా ఉంచరు. సోర్స్ కోడ్ ఇతర విషయాలతో పాటు పబ్లిక్ చేసిన తర్వాత కూడా యంత్రాలు సురక్షితంగా ఉండాలి. వాస్తవానికి హ్యాకింగ్‌కి తట్టుకొని యంత్రాలు సురక్షితంగా ఉన్నాయని నిరూపించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉంది అని ఐఐటిలో కంప్యూటర్ సైన్స్ మాజీ ప్రొఫెసర్ సుభాషిన్ బెనర్జీ అభిప్రాయపడ్డారు. పైన పేర్కొన్న సమాచారమంతా నిపుణులు, విశ్లేషకుల మాటల్లోంచి సేకరించిందే. ఇలా ఇవిఎంలపై అనుమానాలు, భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న చోట ఎన్నికల ప్రక్రియకు అర్థమేమిటి? ఇవిఎంలు వాడుతున్న కొన్ని దేశాలు ప్రజల, పార్టీల కోరిక మేరకు వాటిని పక్కనపెట్టాయి. మన దేశంలో కూడా వీటి వినియోగంపై రెఫరెండం కోరితే ఇలాంటి సందేహాలకు తెరపడింది.

# ఆటిజం కట్టడికి అవగాహనే ఔషధం


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచవ్యాప్తంగా ఆటిజం (మందబుద్ధి) సమస్యలతో వయస్సుకు తగిన మానసిక ఎదుగుదల కాకపోవడంతో ఆ పిల్లలు తమ జీవితాలను దయనీయంగా గడుపుతున్నారు. ఆటిజం రుగ్మత కలిగిన అభాగ్యులకు సంఘీభావంగా విశ్వ మానవాళి ఏకమై ప్రతి ఏట 02 ఏప్రిల్ రోజున "ప్రపంచ ఆటిజం అవగాహన దినం (వరల్డ్ ఆటిజం అవేర్‌నెస్ డే)" పాటించుట గత 17 ఏండ్లుగా జరుగుతున్నది. జన్యుపరమైన కారణాలు, గర్భధారణ సమయంలో ఇన్ఫెక్షన్/తీవ్ర ఉద్వేగం పాలుకావడం, మెదడు సరిగా పెరగకపోవడం, నెలలు నిండని శిశు జననాలు, పిల్లలతో తల్లితండ్రులు నాణ్యమైన సమయాన్ని గడపకపోవడం వంటి కారణాలతో ఆటిజం రుగ్మత కనిపిస్తుంది.

ఆటిజం స్పెక్ట్రల్ డిసీర్డర్ (ఏఎస్‌డి) లక్షణాలు:

శారీరక సమగ్రాభివృద్ధి లోపం కారణంగా సామాజిక, కమ్యూనికేషన్, ప్రవర్తన సమస్యల రుగ్మత కలగడాన్ని "ఆటిజం స్పెక్ట్రల్ డిసార్డర్ (ఏఎస్‌డి)" అని వర్గీకరిస్తారు. ఏఎస్‌డి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు సామాజిక ఏకీకరణ సమస్యలు, మానవ సంబంధాల్లో ఇబ్బందులు, సంభాషణా లోపాలు/సంభాషణను కొనసాగించడంలో ఇబ్బందులు, మాటల్ని రిపీట్ చేయడం, మూర్ఛ, నేరుగా కళ్ళలోకి చూడకపోవడం, శబ్దాలను పట్టించుకోకపోవడం, పిలిచినా పలకకపోవడం, చేసిన పనులనే తృమల్లీ మల్లీ చేయడం, స్పష్టంగా మాట్లాడకపోవడం, బాడీ లాగ్వేజ్‌లో లోపాలు, అసాధారణ ప్రవర్తనలు, ఇంద్రియ వినియోగాల్లో సున్నితత్వాలు, పరిమిత ఇష్టాయిష్టాలు, నిరాశ, ఆందోళన, ఒంటరితనాన్ని ఇష్టపడడం, నేర్చుకోవడంలో కష్టాలు, వినికిడి లోపాలు, హైపర్‌ఆక్టివిటి, గాయాలు తగిలినా పట్టించుకోకపోవడం, అకారణంగా ఏడ్వడం, ఎవరినీ పట్టించుకోకపోవడం లాంటి పలు ఇబ్బందులను ఏదుర్కొంటారు.

ఆటిజం రుగ్మత చికిత్స మార్గాలు:

ఆటిజం లేదా మందబుద్ధి ఓ అరుదైన జీవితకాల నాడీ సంబంధ రుగ్మత. ప్రతి వంద మందిలో ఒక్కరికి ఆటిజం రావచ్చు. మూడేళ్ల వయస్సుకు ముందే ఆటిజం లక్షణాలు కనిపించడం జరుగుతుంది. తొలి దశలో నిర్ధారణ జరిగితే సరైన వైద్య చికిత్సతో నైపుణ్యాలు/ప్రవర్తన సమస్యలను కట్టడి చేస్తూ స్వతంత్రంగా జీవించగల స్థితికి తీసుకురావచ్చని గమనించాలి. ఆటిజం రుగ్మతలతో సతమతమవుతున్న వారిలో కొన్ని ప్రత్యేక లక్షణాలు కూడా బయట పడతాయని తెలుసుకోవాలి. ఆటిజం పట్ల సంపూర్ణ అవహగాహన కలిగించడం, ఒంటరితనాన్ని తగ్గిస్తూ సమాజంతో కలిసి పోవడం, ఆటిజం పట్ల అపోహలను ఎదిరించడం, ఆటిజం రోగుల మానవ హక్కులను కాపాడడం, వారిలో ఉన్న ప్రత్యేక గుణాలను/బలాలను గుర్తించి ప్రోత్సహించడం జరగాలి. ప్రపంచ ఆటిజం అవగాహన దినం – 2024 నినాదంగా "బతకడం నుంచి అభివృద్ధి దిశగా నడవడం (మూవింగ్ ఫ్రమ్ సర్వైవింగ్ టు త్రైవింగ్)" అనబడే అంశాన్ని తీసుకొని ఆ వర్గం అభాగ్యుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి కార్యాచరణ రూపొందించాలి. ఆటిజమ్ రుగ్మతను తొలి దశలో గుర్తించడం, పోషకాహారాన్ని అందించడం, తల్లితండ్రులు ఆటిజం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండడం, వైద్య చికిత్సను కొనసాగించడం, నాణ్యమైన విద్యను అందించడం, ఉద్యోగ ఉపాధులను కల్పించడం, మానసిక ఆరోగ్యానికి ఊతం ఇవ్వడం, ఆటిజం బాలలకు ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పడం నిరంతరం జరగాలి. ఆటిజం రుగ్మతకు చికిత్సగా స్పీచ్ థెరపి, ప్రవర్తన విశ్లేషణ, అక్కుపేషనల్ థెరపి, సోషల్ స్కిల్ ట్రేనింగ్, మెడికేషన్ పద్ధతులు పాటించాలి. ఆటిజం సమస్య తీవ్రతను ఐరాస గుర్తించి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన ఎస్‌డిజి–3 (ఆరోగ్యం– సంక్షేమం), ఎస్‌డిజి–4 (నాణ్యమైన విద్య), ఎస్‌డిజి–8 (ఉద్యోగ ఉపాధుల కల్పన ద్వారా ఆర్థికాభివృద్ధి), ఎస్‌డిజి–10 (అసమానతల తగ్గింపు)లను ప్రవేశపెట్టడం మనకు తెలుసు. ఆటిజం నిర్ధారణ అయితే కొన్ని ప్రత్యేక ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, నైపుణ్యాలను మెరుగు పరచడం, వైద్యుల సలహా మేరకు చికిత్సను కొనసాగించడం లాంటి చర్యలు తీసుకుంటూ ఈ సమస్య నుంచి మన పిల్లలను కాపాడుకుందాం, ఆటిజం లేని భారతాన్ని నిర్మించుకుందాం.

# శతాధిక వసంతాల ఆంధ్ర పత్రిక దిన పత్రిక

స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర వహించిన తెలుగు పత్రిక ఆంధ్ర పత్రికకు పత్రికా రంగంలో విశిష్ట స్థానం ఉంది. తెలుగులో మొట్టమొదటి వార్తాపత్రిక 1885లో వెలువడింది. ఆంధ్ర ప్రకాశిక అనే పత్రికను ఆవుల చినపార్థసారథి నాయుడు ప్రారంభించారు. తరవాత కాలంలో కృష్ణా పత్రిక (1901), స్వరాజ్య (1905), ఆంధ్ర ( వార) పత్రిక (1907), ఆంధ్ర (దిన) పత్రిక (1914), కాంగ్రెస్ 1921), జమీన్ రైతు (1930), వాహిని 1935), ఆంధ్రప్రభ 1938) ఇలా తెలుగులో పత్రికలు తెలుగు నాట ప్రారంభించ బడి ఆదరించ బడ్డాయి.

తెలుగు పంచాంగం ప్రకారం ఆనంద నామ సంవత్సరం చైత్ర శుద్ధ షష్ఠి నాడు ఆంధ్ర దిన పత్రిక పుట్టువు నొందింది. 1814 ఏప్రిల్ 1వ తేదీన తెలుగు వారి అభిమాన దిన పత్రిక పురుడు పోసుకుంది. వాస్తవంగా 1908 సంవత్సరం సెప్టెంబరు 9 తేదీన, తెలుగు కాలమానంలో కీలక నామ సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి హిందువులకు పండుగ దినమైన వినాయక చవితి నాడు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర పత్రికను వారపత్రికగా ప్రారంభించారు. ఇది బొంబాయి లోని తత్వవివేచక ముద్రాక్షర శాలలో ముద్రించ బడేది. 1910 నుండి ఆంధ్రపత్రిక 'ఉగాది సంచిక'లను ప్రచురించడం మొదలు పెట్టింది. సంవత్సరాది సంచికలు ఎక్కువ పేజీలతో ప్రత్యేక వ్యాసాలు, ఇతర రచనలతో విలక్షణంగా ఎప్పటికీ దాచు కొనేవిగా ఉండేవి. మొదటి ఉగాది సంచికలో 248 పేజీలు 126 చిత్రపటాలు ఉన్నాయి. కేవలం ముద్రణకే రెండు నెలలు పట్టేదట. అప్పటి ప్రసిద్ధ రచయితలు, పరిశోధకులు, కవులు రచనలు చేసేవారు. సంవత్సరం మొత్తంలో జరిగిన రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక సంఘటనలను ఇందులో ప్రస్తావించే వారు. అయితే 1914 సంవత్సరంలో పత్రికను మద్రాసుకు తరలించారు. అదే సంవత్సరం ఆంధ్రపత్రిక దిన పత్రికగా ఏప్రిల్ 1 వ తేదీన ప్రచురణ ప్రారంభమైంది.

నాగేశ్వరరావు తరువాత శివలెంక శంభుప్రసాద్ ఆంధ్ర పత్రిక దిన, వార పత్రికలకు, భారతికి సంపాదకులైనారు. ఆయన కాలంలోనే హైదరాబాదు, విజయవాడలలో ఆంధ్రపత్రిక ఎడిషన్లు ప్రారంభ మయ్యాయి.. 2017లో ఆంధ్రపత్రికను రేపల్లె నాగభూషణం అలియాస్ పాంచజన్య అనే సీనియర్ జర్నలిస్టు ఆధ్వర్యంలో నడిపించారు. దాదాపు ఏడాదిన్నర తర్వాత పాంచజన్య మరణించడంతో 1991లో పత్రిక నిలిచి పోయింది. తరువాత 1995లో పత్రికా ప్రారంభోత్సవానికి భారత ఉ పరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరు కాగా, పత్రిక పున:ప్రస్థానం మొదలైంది. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర పత్రిక బ్రిటీష్ పాలనలో దేశం ఉన్న స్థితిలో, తెలుగువారిలో రాజకీయ చైతన్యం తీసుకు రావడానికి ఉపకరించింది. భారత జాతీయోద్యమాన్ని పత్రిక సూత్ర ప్రాయంగా సమర్థించడమే కాక, తొలినాళ్ళ నుంచీ గాంధేయ వాదానికి మద్దతుగా నిలిచింది. 1936 కాలంలో తెలుగునాట కమ్యూనిస్టులు పల్లెల్లోకి కమ్యూనిస్టు, సోషలిస్టు సాహిత్యం తీసుకు వెళ్ళినప్పుడు ముందు ఆ ఊరిలో ఆంధ్రపత్రిక తెప్పించే వారెవరనేది కనుక్కునేవారు. ఆంధ్రపత్రిక తెప్పించేవారు కనీసం రాజకీయ, సాంఘిక విషయాల పట్ల కొంత అవగాహన అయినా కలిగివుంటారన్నది వారి అంచనా. అప్పటి వరకూ తెలుగు పత్రికలన్నీ గ్రాంధిక భాషలో ఉండగా, తెలుగు పత్రికా రంగ చరిత్ర 1941 నుంచి ఒక కొత్త పుంత తొక్కే దిశగా అడుగులు వేసింది. నార్ల వెంకటేశ్వరరావు ఆంధ్రప్రభ సంపాదకత్వాన్ని చేపట్టడం, గిడుగు రామమూర్తి వ్యావహారిక భాషా ఉద్యమం, తాపీ ధర్మారావు వాడుక భాష వినియోగ ప్రయోగాలు ఊతం ఇవ్వగా, పత్రికా రచనలో ప్రజల భాషను ఒక పద్ధతిలో ప్రవేశపెట్టి, వాడుక భాషలోనే వార్తలను అందించే ఆధునిక సంప్రదాయానికి తెర లేచింది. ఒకనాడు సమాజ శ్రేయస్సే పత్రికల ప్రధాన లక్ష్యం ఉండేది. అందుకే ఆ నిబద్ధత కారణంగానే ఎక్కువ కాలం పత్రికలు మనగలిగాయి.


రామ కిష్టయ్య సంగన భట్ల...

ప్రస్తుతం యజమానుల వ్యాపార, రాజకీయ ప్రయోజనాలకు సాధనాలుగా పత్రికలు ఉపయోగ పడు తున్నాయి. దీర్ఘకాలిక మనుగడ, ప్రజాదరణ కోసం ఈ ధోరణి మారాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# ఆధునిక శరీర ధర్మశాస్త్ర పితామహుడు విలియం హార్వే

శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతి గురించి చాలా కాలం క్రితమే పరిశోధించి, భావి వైద్యులకు అపూర్వ విజ్ఞానాన్ని అందించిన గొప్ప శాస్త్రవేత్త విలియం హార్వే. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విల్లియం హార్వేకు దక్కుతుంది. శరీరం ద్వారా రక్త ప్రసరణను కనుగొన్న మొదటి పరిశోధకుడు. శరీరంలో రక్త ప్రసరణను సరిగ్గా వివరించి, విలియం హార్వే, ధమనులు మరియు సిరలు పూర్తి సర్క్యూట్ ను ఏర్పరుస్తాయని చూపించాడు. సర్క్యూట్ గుండె వద్ద మొదలై గుండెకు తిరిగి వెళు తుందని అపూర్వ పరిశోధనల ఫలితాలను రుజువు పరిచాడు.

మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండెకు, రక్త ప్రసరణ వ్యవస్థ కు సంబంధించి లోతుగా అధ్యయనం చేసిన క్రమంలో గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టు కుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు.

విలియం హార్వే (ఏప్రిల్ 1, 1578 – జూన్ 3, 1657) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకు డయ్యాడు. నేడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుండో చెప్పగలుగు తున్నారు. అదే 16 వ శతాబ్దం వరకు గుండె గురించి దేవునికి తప్ప మానవ మాత్రులకు ఏమీ తెలియదు అని భావించే వారు. విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హారోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం చేశాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చు కొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొంద గలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితు డయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నులు ఎవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసు కోడానికి పరిశోధకుడిగా మారాడు. గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలు దేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఆయనలో బయలు దేరింది. 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఆయన లెక్చరర్ గా నియమింప బడ్డాడు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయ సాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళుతుందని తెలుసు కున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయ బడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసు కున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకో గలిగాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయా కారంలో ప్రవహిస్తుందని తెలుసు కున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్ప గలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. 1628 లో, 50 సంవత్సరాల వయస్సులో, హార్వే తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు – సాధారణంగా దీనిని డి మోటో కార్డిస్ – ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అని పిలుస్తారు. ఆంగ్లంలో అనాటమికల్ స్టడీస్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ యానిమల్స్ అంటారు. ఈ ప్రచురణ వైద్య శాస్త్ర చరిత్రలో అపూర్వమైనది. పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను మళ్ళీ పరిశోధనల ద్వారానే రూఢి పరచాలనే శాస్త్రవాది హార్వే. ఈ పుస్తకం ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత హార్వే మొదటి చార్లెస్ మహారాజుకు రాజ వైద్యునిగా నియమించ బడ్డాడు. కానీ రాజకీయ విపరిణామాల కారణంగా హార్వే లండన్ విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పుడే కొంతమంది దుండగులు హార్వే ఇంటిలో లేని సమయం చూచి ఆయన నాలుగు దశాబ్దాలుగా సేకరించిన దాచుకున్న అమూల్యమైన విజ్ఞాన సంపద నంతా నాశనం చేశారు. అయినా హార్వే బాధ పడలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. ప్రత్యుత్పత్తి, పిండాభివృద్ధి అంశాల మీద జీవితమంతా పరిశోధించాడు. 1651 లో "ఎక్సర్ సైజస్ ఆన్ ది జనరేషన్ ఆఫ్ ఆనిమల్స్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం ప్రతులు అతి త్వరిత గతిలో అమ్ముడైపోయి కొత్త చరిత్రను సృష్టించాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు.

# వైవిధ్య పాత్ర చిత్రణలు మధురాంతకంకే సొంతం

400కు పైగా కథలు, రెండు నవలలు, నవలికలు, నాటకాలు, గేయాలు, సాహితి వ్యాసాలు రచించిన మధురాంతకం రాజారం (అక్టోబర్ 5, 1930 – ఏప్రిల్ 1, 1999) తెలుగు సాహితీ ఉన్నతికి చేసిన కృషి అనన్య సామాన్యం. తెలుగు సాహిత్యపు మాధుర్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప కథకులు. . ఆయన ఎక్కువగా తమిళ రచనలను తెలుగులోకి అనువదించారు. ఆయన కథలు అనేకం తమిళ, కన్నడ, హిందీ, ఆంగ్ల భాష లలోకి అనుమతించ బడ్డాయి. చిన్ని ప్రపంచం – సిరివాడ నవల రష్యన్ భాషలోకి తర్జుమా చేయబడి ప్రచురితమైంది. 1993 లో మధురాంతకం రాజారాం కథలు పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది.

మధురాంతకం రాజారాం చిత్తూరు జిల్లా మొగరాల గ్రామంలో 1930, అక్టోబర్ 5న ఆది లక్ష్మమ్మ, విజయరంగం పిళ్ళై దంపతులకు జన్మించారు. ఆయన ప్రాథమిక విద్య ఒక ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. 1945 లో చిత్తూరులోని జిల్లా బోర్డు హైస్కూలు (ప్రస్తుతం పి. సి. ఆర్ కళాశాల) నుంచి ఎస్. ఎస్. ఎల్. సి పూర్తి చేశారు. చదువుకునే రోజుల నుంచి ఆయన సాహిత్యం పట్ల అభిరుచి కలిగి ఉండేవారు. రాజారాం వృత్తి రీత్యా ఉపాధ్యాయులు.

ఆయన ప్రాథమిక విద్య ఒక ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. 1945 లో చిత్తూరు లోని జిల్లా బోర్డు హైస్కూలు (ప్రస్తుతం పి. సి. ఆర్ కళాశాల) నుంచి ఎస్. ఎస్. ఎల్. సి పూర్తి చేశారు. ముందు గేయ రచయితగా తన రచనా ప్రస్థానం ప్రారంభించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. ఆయనకు ఆంధ్రపత్రిక, భారతి లాంటి పత్రికలతో పరిచయం ఏర్పడింది. అందులో రచనలు, పద్యాలు, గేయాలు చదివి ఆయన సాహితీ రంగం వైపు ఇంకా ఉత్తేజితులు కావడం జరిగింది. 1951లో ఆయన రాసిన పరమానంద శిష్యులు అనే కథా గేయం ఆంధ్రపత్రికలో ప్రచురితమైంది. ఆయన రాసిన మొట్టమొదటి కథ కుంపట్లో కుసుమం. 1968 లో ఆయనకు ఉత్తమ కథకుడిగా సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. తెలుగులో మలితరం కథా రచనలో రాజారం దొక భిన్నమైన శైలి. వందలాది కథలలో అమోఘమైన వైవిధ్య భరిత పాత్ర చిత్రణలు ఆయనకే ప్రత్యేకం. పోలికలు ఏ మాత్రం లేని విభిన్న వ్యక్తిత్వాలు దర్శనం ఇస్తాయి. ఆయన పాత్రలు వాస్తవాలకు ప్రతిరూపాలు. పలు రకాల మనుషులు, భిన్న మనస్తత్వాలు, గ్రామీణ జీవితాలు, మధ్యతరగతి మానవులు, సగటు మనిషి సమస్యలు ఆయన కథా వస్తువులు.

గ్రామీణ వాతవరణంలో పుట్టిపెరిగి, టీచరుగా పల్లెటూళ్ళు తిరుగుతూ, పలురకాల మనుషులను, భిన్న మనస్తత్వాలను లోతుగా, అత్యంత సమీపంగా చూసే అవకాశం ఆయనకు కలిగింది. ఆ అనుభవాలే కథల రూపంలో వ్యక్తీకరించ బడి, విడమరిచి చెప్ప బడి, గ్రామీణ జీవితానికి, మధ్య తరగతి మానవుల మానసిక ప్రవృత్తులకు, సగటు మనిషి సమస్యల భిన్నత్వాలకు నిలువుటద్దంగా నిలిచాయి. ఆయన రాసిన కథలన్నీ మనకు నిత్య జీవితంలో మన చుట్టూ జరిగినట్టే ఉంటాయి.

ఆయన కథలు మాత్రమే కాక, నవలలు, నాటకాలు, గేయాలు, వ్యాసాలు కూడా ఎన్నో రాశారు. 1968 లో తాను వెలిగించిన దీపాలు కథా సంపుటికకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం. అనువాద రచనకు తంజావూర్ విశ్వ విద్యాలయం వారి అవార్డు, 1990 లో గుంటూరు అరసం వారిచే కొండేపూడి శ్రీనివాసరావు సాహితీ సత్కారం, 1991 లో గోపీచంద్ సాహితి సత్కారంబీ 1993 లో మధురాంతకం రాజారాం కథలు పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతిబీ 1994 లో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌బీ 1996 లో అప్పాజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి ప్రతిభామూర్తి పురస్కారం లభించాయి. ఆయన 1999, ఏప్రిల్ 1వ తేదీన ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# డాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి మరొకరికి గాయాలు



పాలేరు మార్చి 31 (వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం దగ్గర అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొని ముదిగొండ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బొంత ఎల్లయ్య వయసు 70 సంవత్సరాలు వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందారు .మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి . గాయాలైన వ్యక్తిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డీకే అరుణ





నారాయణపేట జిల్లా మార్చి 31( వుదయం ప్రతినిధి)

పట్టణంలోని గోపాల్ పేట వీధిలో హెూలీ పండుగ రోజు వాటర్ ట్యాంకు కూలి మృతి చెందిన చిన్నారి లక్ష్మీ ప్రణీత కుటుంబాన్ని బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ శనివారం రాత్రి పరామర్శించారు. ఇంటి వద్దకు వెళ్లి తల్లి మంజుల తండ్రి రమేష్ యాదవ్ లను ఓదార్చరు. అంతేకాక ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయ సహకారాలు ఉన్న అదేవిధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు ఆమె వెంట నారాయణపేట నియోజకవర్గం ఇన్చార్జి రతంగ్ పాండు రెడ్డి, రఘువీర్ యాదవ్ , రఘు రామయ్య గౌడ్, సత్య యాదవ్, బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకంటే ముందు శాసనపల్లి రోడ్డు లోని లక్ష్మీ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు శాలువా పూలమాలలతో ఆమెను

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ ఎంపీటీసీ సభ్యురాలు ప్రియాంక

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ యూసుఫ్ నగర్ ఎంపీటీసీ సభ్యురాలు గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్ లు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి జువ్వాడి నర్సింగరావు పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా గుగ్గిళ్ళ ప్రియాంక మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం పట్ల ఆకర్షితురాలనై కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు వంద రోజులలో నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయల అభివృద్ధిని చేశారని ఆ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానన్నారు గుగ్గిళ్ళ ప్రియాంకతో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చ చంద్రశేఖర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కసవర్తి కళ్యాణ్ సోషల్ మీడియా కన్వీనర్ లింగంపల్లి ప్రవీణ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పు పార్టీలోకి ఆహ్వానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం యూసుఫ్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జెడ్పిటీసి దారిశెట్టి లావణ్య రాజేష్



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన మల్లన్న జాతరలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జెడ్పిటిసి సభ్యురాలు దారిశెట్టి లావణ్య రాజేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించారని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు

## హస్తం గూటికి మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్

నాంపల్లి, మార్చి (ఎ.ఎం.ఎస్): ఏఐసీసీ ఇన్చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ శనివారం హైదరాబాద్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయం నుండి కేసీఆర్ తో ఉన్నానని, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఆగమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ ఆధ్వర్యంలో తెలంగాణ ముందుకు పోతుందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని పురాణం సతీష్ పేర్కొన్నారు.

# సాగు, త్రాగు నీరు తక్షణమే విడుదల చేయాలి.

***సాగర్ జలాలతో పాలేరు జలాశయాన్ని వెంటనే నింపాలని డిమాండ్.***

***ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళన.***



ఖమ్మం మార్చి 31 (వుదయం ప్రతినిధి):కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ప్రజలు, రైతులు త్రాగు, సాగు నీరు తక్షణమే విడుదల చేయాలని బీ ఆర్ ఎస్ నేతలు డిమాండ్ చేశారు.సాగు,నీరు లేక పంటలు ఎండిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేకుండా మిన్నకుండి పోయింది అని ధ్వజమేత్తారు.పాలేరు జలాశయంను తక్షణమే నింపాలని జిల్లా బీ ఆర్ ఎస్ నేతలు పాలేరు జలాశయం వద్ద ఆందోళన నిర్వహించారు. ప్లకార్డ్స్ పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. తొలుత ఎండిపోయిన పాలేరు జలాశయాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్వర్యంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , మాజి ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య , బానోత్ మధన్ లాల్, చంద్రావతి మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొని ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎండిపోయిన వారి పంట ను పరిశీలించి రైతులు, కూలీలతో మాట్లాడారు.

రైతులు, ప్రజల పక్షాన ఉండి వారికి అండగా ఉంటామని, ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదదీసి వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యంతో పాలన చేతకాక ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందేకాక, సాగుత్రాగు నీరు ఇచ్చే పరిస్థితుల్లో లేకపోవడం విచారకరం అన్నారు.ఎండిపోయిన పాలేరు జలాశయాన్ని తాగు, సాగునీరు కొరకు వెంటనే సాగర్ జలాలతో నింపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, వివిధ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అద్వానికి భారతరత్న రావడం మాకెంతో గర్వకారణం

**ఈరోజు సుధీనం జాతి గర్వించదగ్గ రోజు**

**భారత ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు**

**భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వరంగల్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా.**



నర్సంపేట ,మార్చి 31(వుదయం ప్రతినిధి): అలుపెరగని బిజెపి రథసారధి అద్వానీకి భారతరత్న ప్రదానం భరత జాతి గర్వించదగ్గ విషయమని భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా తెలిపారు. రాష్ట్రపతి బిజెపి అగ్రనేత, మాజీ ఉపప్రధాని లాల్‌కృష్ణ అద్వానీకి దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న'ను ప్రదానం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి అవార్డు అందజేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో శనివారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన హాజరుకాలేకపోయారు. దీంతో ఆయన నివాసానికి వెళ్లి ఆదివారం పురస్కారాన్ని అందించారు. ఈకార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. అలుపెరగని బిజెపి రథసారధి అద్వాని కమలాన్ని గద్దెనెక్కించిన కురువృద్ధుడు

లాల్ కృష్ణ అద్వానీ. ఈ పేరే ఒక బ్రాండ్. 14ఏళ్లకే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో చేరి జన్‌సంఘ్‌తో ప్రజలకు చేరువైన ప్రజానేత. గోరంత బిజెపిను కొండంత చేసిన అగ్రనేత. రెండు సీట్ల కాషాయ దళాన్ని ఢిల్లీ పీఠం ఎక్కించిన అలుపెరగని రథసారథి. కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ (ఎన్‌డిఎ)కు రూపకల్పన చేసిన రాజకీయ శిల్పి. కీర్తిప్రతిష్టలతో పాటు అపవాదును తన మకుటంలో నిలుపుకొన్న అయోధ్య ఉద్యమకారుడు. పార్టీతోపాటే ఎదిగి ఉప ప్రధాని అయిన రాజనీతిజ్ఞుడు ప్రధాని కల తీరకుండానే అస్త్ర సన్యాసం చేసిన బిజెపి భీష్మ పితామహుడు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్ని ప్రారంభించి ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటులో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వానీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. రాజకీయ కురువృద్ధుడు, బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీకి అరుదైన గౌరవం దక్కడం కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో గౌరవించడం భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యుడిగా ఎంతో సంతోషంగా ఉందని మల్యాల వినయ్ కుమార్ గుప్తా తెలిపినారు.

# చివరి ఆయకట్టు వరకు నీటిని అందించడమే ఎమ్మెల్యే దొంతి లక్ష్యం

**-తుంగబంధం కాలువలో పేరుకుపోయిన నాసు తుంగను జెసిబిలతో శుభ్రం.**

**-కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటప్రసాదరావు.**



ఖానాపురం ,మార్చి 31(వుదయం ప్రతినిధి): రెండోవ పంట పాకాల సరస్సు ఆయకట్టు కింద సాగు చేసిన రైతుల చివరి ఆయకట్టు వరకు నీటిని సమృద్ధిగా అందించడమే నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల సరస్సు తుంగబంధం కాలువలో పేరుకుపోయిన నాసు, తుంగ, గుర్రపుడెక్కాకు చెత్తాచెదారం కాల్వలో లేకుండా ఇరిగేషన్ అధికారుల సమక్షంలో జెసిబిల సహాయంతో తొలగిస్తున్నట్లు ఆయన తెలుపుతూ పాకాల సరస్సు ఆయకట్టు పరిధిలో రెండోవ పంట సాగు చేసిన ప్రతి రైతు పంట పొలాన్ని ఎండిపోకుండా ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో ఆయకట్టు కాలువలను మూడు జెసిబిలతో శుభ్రం చేయిస్తున్నట్లు ఆయన తెలుపుతూ రైతులు నీటిని వృధా చేయకుండా పొదుపుగా పంట పొలాలకు నీటిని వాడుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే రాములు, వల్లే రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.



నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి) జిల్లా లోని బిజినపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం గంగారం గ్రామంలో రైతు వేదికలో లక్ష్మీ స్త్రీ పిల్లల హాస్పిటల్ నాగర్ కర్నూల్ వారి చేత డాక్టర్ కె ఉదయ్ కుమార్ ,డాక్టర్ కందూరి శ్రావణి ఇరువురు డాక్టర్లు ఉచితంగా చిన్నపిల్లలకు, స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కే ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో బడుగు బలహీన వర్గాల ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్ లో అధిక మొత్తంలో డబ్బులు చెల్లించలేక తమ ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహిస్తూ నానా రోగాల బారిన పడుతున్నారని ఆలోచనలతో ఈ సంవత్సరం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని

నూతనంగా స్థాపించిన లక్ష్మీ స్త్రీ అనే హాస్పిటల్ లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఒకే ఒక దృకృథంతో మానవసేవయే మాధవసేవ అని నమ్మకంతో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో ఎన్నో సంవత్సరాల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా హాస్పిటల్లో ప్రారంభించామని హర్షం వ్యక్తం చేశారు . అప్పుడే పుట్టిన పిల్లల నుంచి స్త్రీలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత సామాన్య ప్రజలు సైతం సునాయాసంగా చెల్లించే రుసుము తో వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఈ ఉచిత శిబిరం కార్యక్రమం ప్రతి ఆదివారం ఒక గ్రామాన్ని ఎంచుకొని అక్కడే క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి అన్న పదానికి నిలువెత్తు నిదర్శనం లక్ష్మీ స్త్రీ హాస్పిటల్ డాక్టర్లు చేస్తున్న సేవేనని స్వయంగా వారే గ్రామాల్లోకి వచ్చి ఒక రూపాయి ఆశించకుండా పేద ప్రజలకు వైద్య పరీక్ష నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు.

నేడు నిర్వహించిన ఉచిత సేవా శిబిరంలో దాదాపు 200 మంది ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు పొందారని ఇంత గొప్ప కార్యక్రమం గంగారం గ్రామంలో నిర్వహించిన డాక్టర్లకు గ్రామ ప్రజల నుంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది శివ ,మధు, సమ్రీన్, జంగిటి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



పాలేరు మార్చి 31 (వుదయం ప్రతినిధి):రావులపాటి సత్యనారాయణరావు ,హైమావతి ల విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముదిగొండ మండలం ముదిగొండ గ్రామంలో రావులపాటి సత్యనారాయణ, హైమావతి ల విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, వారి విగ్రహలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ.



ఖానాపురం ,మార్చి 31(వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన ఎస్.కె ఉబేదుల్లా రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే యాకూబ్ పాష, నాయకులు ఎస్.కె మౌలానా, డిస్కో జానీ, యాకూబ్, గుండు బాలకృష్ణ, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హమీద్ ఆధ్వర్యంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హమీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై పోలీసులు వాహన తనిఖీలు..



వెంకటాపురం మార్చి 31(వుదయం ప్రతినిధి )వెంకటాపురం మండల కేంద్రంలోని జాతీయ రహదారి పై కొత్తపల్లి క్రాస్ వద్ద సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ అశోక్ పార్ల మెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగకుండా రహదారి పై వెళ్ళే వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేయడం జరిగింది. అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని చేపట్టడం జరిగింది. ఎన్నికల కోడ్ అమలులో వున్నందున కోడ్ కు సంబందించిన అంశాలను పరిగణనలోకి తీసుకొని పోలీస్ అదికారులు విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది. వాహన తనిఖీల కార్యక్రమంలో సి అర్ పి ఎఫ్ పార్టీ పోలీసులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

తాండూరు, ,మార్చి 31(వుదయం ప్రతినిధి): తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని బార్ అసోసియేషన్ సభ్యులు ప్రజా భవన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి శ్రీనివాస్, సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయవాదుల అభివృద్ధికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# తెలంగాణ జాతిరత్నం జువ్వాడి రత్నాకర్ రావు...

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి) దివంగత మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు ఒక నియోజకవర్గానికి పరిమితమైన నాయకుడు కాదని యావత్ తెలంగాణ రాష్ట్రానికె రత్నం లాంటివాడని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహానేత దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఛాయాచిత్రాన్ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు ఈసందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారన్నారు వారి సిద్ధాంతాలు నేటికీ అనుసరణీయమని అన్నారు అనంతరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తమ తండ్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించారని వారి ఆశయ సాధన కోసం తాము అహర్నిశలు కృషి చేస్తామన్నారు

ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయిం మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ ఇబ్రహీంపట్నం బిసి సెల్ అధ్యక్షులు బుస రాజేశ్వర్ ఇంద్రాల హరీష్ తేలు రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ కట్కం దివాకర్ తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి కి జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ రాక

నర్సంపేట ,మార్చి 31(వుదయం ప్రతినిధి): నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్ లో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ ఆకస్మికంగా విచ్చేసి వారి బంధువులు బాణావత్ శివాని డెలివరీ అయ్యి బాబుకు జన్మనిచ్చిందని తెలుసుకొని వచ్చి వారి కుటుంబ సభ్యులకు హుసేన్ నాయక్ వారి సతీమణి ఇద్దరు కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి నందు సిబ్బందితో ఇతర పేషంట్లతో బాహుబలి తెలుసుకొని ఎలా ఉంటుందని విచారించి సంతోషాన్ని వెలిబుచ్చినారు. పేషంట్లని బాగా చూసుకోవాలని సిబ్బందికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ



ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ తో పాటు భారతీయ జనతా పార్టీ మాజీ సర్పంచ్ మెంబర్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా, రాంబాబు, నల్లపు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన



నారాయణపేట జిల్లా మార్చి 31( వుదయం ప్రతినిధి) పౌర హక్కుల పై ప్రజలకు నారాయణపేట పోలీసులు రెవిన్యూ అధికారులు ఆదివారం అవగాహన కల్పించారు. ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని వారు తెలిపారు .అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విదానం ల గురించి, పి ఓ ఏ ,(పోక్సో చట్టం), పి సి ఆర్ (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించారు. అంతేకాక వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్య%శీ%గా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్

మానకోండూరు 31(వుదయం ప్రతినిధి): మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవ మహోత్సవంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ హాజరై మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్, నాయకులు కంది రాజిరెడ్డి, వంగల ఆంజనేయులు, పాకాల పురుషోత్తం రెడ్డి, వూషకోయిల రమేష్, మచ్చ రవీందర్, గంగాదేవి శ్రీనివాస్, సింగారపు కుమారస్వామి, సింగారపు రాకేష్, పోచంపల్లి



శ్రీనివాస్, కోల శ్రీనివాస్, పోచంపల్లి రాజు, లోకినీ కళ్యాణ్, దూడం అనీష్, గంట్యాల సంజయ్, యాదవ సంగం అధ్యక్షులు నక్క మల్లేశం, జంగ సంపత్ ,దయ్యాల నాగరాజు, కొంకటి శ్రీనివాస్, అజయ్, గణేష్, పాల్గొన్నారు.

# భారాస ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

## కాంగ్రెస్ పాలనలో రైతులకు తీరని అన్యాయం

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





గద్వాల మార్చి 31 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో భారాసను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు, ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నారని కేసీఆర్ పొలాల్లో పర్యటిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం గులాబీ నేత కేకే ఇంటికి వెళ్ళి, కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీ నేతలను కాంగ్రెస్ లో చేర్చుకంటున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించినా ఇంతవరకు అమలు కాలేదన్నారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉన్నాయన్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు చావు అంచుల్లోకి వెళ్తున్నారని అవేదన చెందారు. కేసీఅర్ పాలనలో ఇలా ఉండేదా అని కార్యకర్త లను ఉద్దేశించి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ఛైర్మెన్ గా అవకాశం ఇస్తానంటే వద్దన్న మాట వాస్తవమేనన్నారు. భారాస–బీఎస్పీ పొత్తులు విఫలం కావడంవల్లే బీఆర్ఎస్ లో చేరినట్లు తెలిపారు. బిజెపి కుట్రల వల్లే భారాస–బీఎస్పీ పొత్తులు విఫలమయ్యాయని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా బెదిరింపులకు పాల్పడినా మాట తప్పకుండా, మడమ తిప్పకుండా కేసీఆర్ వెంట నడుస్తానని అన్నారు. సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా గత ప్రభుత్వ హయాంలో ఎంతో మంది పేద పిల్లలను అంతర్జాతీయ స్థాయి విద్యను అందించేలా కృషి చేశానని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడు తున్నారని ఆరోపించారు. బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్న ఆయన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ లను ఓడించి,నాగర్ కర్నూల్ లో భారాస గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రాములు, పద్మ వెంకటేశ్వర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, సలీం, ఎం సి కేశవరావు, అతికుర్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల దహార్తి తీర్చుటకై సత్యసాయి ఉచిత చలివేంద్రం ఆర్టీసిబస్టాండ్ లో ఏర్పాటు..

## నాగర్ కర్నూల్ లో 45 సంవత్సరాలుగా సత్యసాయి సేవలు...

నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి) వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చుటకు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సూచించిన విధంగా నాగర్ కర్నూల్ శ్రీ సత్యసాయి సేవా సమితి, శ్రీసాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆర్టీసీబస్టాండ్ లో ఉచిత చలివేంద్రాన్ని ఆదివారంనాడు ప్రారంభించారు.సత్యసాయి సేవాసమితి నాగర్ కర్నూల్ కన్వీనర్ హాకిం విశ్వప్రసాద్ మాట్లాడుతూ గత45 సంవత్సరాలుగా నాగర్ కర్నూల్ లో వేసవిలో నీటిసరఫరా సత్యసాయి సేవా సమితి ప్రత్యేకంగా ఉచిత సేవ కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 30 మార్చ్1979 వ సంవత్సరంలో నాగర్ కర్నూల్ సాయిమందిరం లో స్వయంగా షిరిడి బాబా విగ్రహం ను ప్రతిష్ఠించారని, అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన వినాయక విగ్రహాన్ని నాగర్కర్నూల్



సత్యసాయి సేవా సమితి వారికి పుట్టపర్తిలో అందజేశారని ఆయన గుర్తుచేశారు.నాగర్ కర్నూల్ లోజిల్లా కేంద్రంలోని 9జోన్లవారు ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉచితంగా ఆర్టీసీ బస్టాండ్ లో చల్లనిమినరల్ వాటర్ ను ప్రయాణికులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.నేటి నుండి 3నెలల పాటు చలివేంద్ర నీటి పంపిణీ సేవలు ఉంటాయని అన్నారు. ఆదివారం నాడు బాల వికాస్ విద్యార్థులు,సత్యసాయి అన్ని జోన్ల సమితి సభ్యులు చే ప్రత్యేకంగా భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.స్వామివారిని కొలుస్తూ అనంతరం చల్లని కుండ లలో ఉంచిన మినరల్ నీటిని గ్లాసులతో ప్రయాణికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ ఎలిమే ఈశ్వరయ్య, వి.బాలకృష్ణ,గంధం స్వామి, శ్రీరాములు, పాండురంగారెడ్డి, వెంకట్ శెట్టి,లక్ష్మణ్, మన్యపురెడ్డి,సాయిబాబా, బాలరాజ్,శారద,వెంకట్ రావు, రవికుమార్,విజయ భాస్కర్,అరుణ,లలిత,సువర్ణ,సాయి సేవల ఇన్చార్జులు, సత్యసాయి భక్తులు, బాలవికాస్ విద్యార్థులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# ఎం బి చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు..

నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని ఎం బి చర్చ్ లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

ఉదయము 5 గంటల సమయంలో ప్రభువైన ఏసుక్రీస్తు పునరుద్దానము ను పురస్కరించుకుని ఎం బి

చర్చి సమీపంలోని గుట్టమీద ప్రత్యేక ప్రార్థన లు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ వి ఎస్ భాస్కర్ మాట్లాడుతూ..ఏసుక్రీస్తు సిలువ వేయబడ్డ తర్వాత మూడవరోజు మృత్యుంజయుడుగా లేచిన సందర్భంగా ఈస్టర్ పండుగను నిర్వహించుకుంటున్నామని తెలిపారు.అనంతరము రెవరెండ్ కె వి పురుషోత్తం బాప్తీస్మము కార్యక్రమం నిర్వహించారు.

గుడ్ ఫ్రైడే సందర్భంగా నిర్వహించిన బైబిల్ క్విజ్ లోని విజేతలకు అడ్వకేట్ శ్రీకర్ బాబు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. తర్వాత సంఘస్తులు అందరూ స్తుతి ఆరాధన, ప్రత్యేక కీర్తనల ద్వారా ఏసుప్రభువు వారిని ఆరాధించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా హైదరాబాదు నుండి విచ్చేసిన డాక్టర్ రెవరెండ్ డి ఎం పురుషోత్తం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ ఎం బి

చర్చి 1904 నుండి1910 వరకు బర్తోల్డ్ దొర ఆధ్వర్యంలో కట్టబడింది అని అన్నారు. అంతేకాకుండా, ప్రభువైన ఏసుక్రీస్తు వారు శుభ శుక్రవారం రోజున సిలువపై మృతి నుండి మూడవ దినము మృత్యుంజయుడుగా తిరిగి ఏ విధంగా లేచాడో, అదేవిధంగా నాగర్ కర్నూల్ ఎం బి చర్చి సంఘము కూడా తిరిగి పునరుద్దానము కావలసి ఉండదని, అప్పుడే ప్రభువైన క్రీస్తు యొక్క నిజమైన ప్రేమను ఈ లోకంలో ప్రకటించగలుగుతామని అన్నారు.

అనంతరము చర్చ్ వైస్ చైర్మన్ బి. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఎంబి ఫీల్డ్ చైర్మన్ డాక్టర్. రెవరెండ్. కె వి పురుషోత్తమును బియ్యం పురుషోత్తం ను

శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దూర ప్రాంతాలలో నివసిస్తున్న నాగర్ కర్నూల్ సంఘస్తులు,పెద్దలు అందరూ ఈస్టర్ పండుగ సందర్భంగా ఈ ప్రత్యేక ఆరాధనకు హాజరు కావడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.

ఈస్టర్ పండుగకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ..తనకు నాగర్ కర్నూల్ ఎం బి చర్చితో ఎన్నో ఏళ్ల నుండి అనుబంధం ఉందని, ఈ చర్చ్ స్వాతంత్రం రాక ముందు నిర్మాణం జరిగిందని, ఈ చర్చి ద్వారా ఎంతోమంది పేద ప్రజల జీవితాలలోవెలుగులు నిండాయని, ఎంతోమంది పేదల ఆకలి, దప్పికలు తీరే విధంగా ఇక్కడి నుండే ఏర్పాట్లు చేశారని అన్నారు.అందుకే నాగర్ కర్నూల్ ఎం బి

చర్చి అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని, గౌరవమని అన్నారు. అనంతరం సంఘ కమిటీ వారు ఏర్పాటుచేసిన








విందులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు బి ఎన్. ఏలియా, నతనియల్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితుడికి సామాజిక మిత్రుల ఔదార్యం

## –బాధితడి కుటుంబానికి రూ. 1.22 లక్షల సాయం

ధర్మపురి మార్చి 31(వుదయం విలేకరి): దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై ఇంటికే పరిమితమైన ఓ బాధితుడి కుటుంబానికి వైద్యం, ఇతర ఖర్చులకోసం సామాజిక మిత్రులు రూ. 1.22 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు.వివరాలిలా ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ పుట్టపర్తి జిల్లా కేంద్రానికి చెందిన పసుపులేటి కృష్ణమూర్తి భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఉపాధి కోసం ఇంటి సమీపాన ఓ చిన్న షెడ్డును అద్దెకు తీసుకుని కిరాణం కొట్టును [redacted]హించేవాడు. దురదృష్టవశాత్తు [redacted]21 లో కిరాణా కొట్టులో జరిగిన [redacted] ప్రమాదంలో సామాగ్రి పూర్తిగా [redacted]ం కాగా కృష్ణమూర్తి సైతం 50 [redacted]తంకు పైగా కాలిపోవడంతో పాటు



వెన్నెముకకు తీవ్ర గాయాలయ్యాయి.అగ్ని ప్రమాదం జరిగిన నుండి కృష్ణమూర్తికి కర్ర సాయం లేనిదే నిలబడడం కూడా ఇబ్బందిగా మారింది. దాంతో కుటుంబ పోషణ, ఇంటి అద్దె కోసం తన భార్య సరిత కొంతమంది ఇండ్లలో వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది.వైద్య ఖర్చులు, పిల్లల చదువుల కోసం ఇబ్బందులు పడుతుండగా వీరి పరిస్థితిని అక్కడి మిత్రుల ద్వారా ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలుసుకొని స్పందించాడు. కృష్ణమూర్తి కుటుంబానికి సాయం అందించాలని కోరుతూ మార్చి 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి బాధితుడి భార్య సరిత బ్యాంక్ ఖాతా వివరాలను పొందుపరి చాడు.ఫేస్ బుక్ పోస్టుకు స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు సరిత బ్యాంకు ఖాతాకు రూ. 1.22 లక్షలు విరాళాలు అందించారు.వీరిలో రూ . 40 వేలు భవిష్యత్ అత్యవసర ఖర్చులకోసం సరిత పేరుతో బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేయగా, మిగతా విరాళాలు వైద్యం ఖర్చులు,ఇంటి అద్దె కోసం వాడుకుంటారని రమేష్ తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారు...

**: మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, మార్చి 31,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో గీతాంజలి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నారి శక్తి సెలబ్రేటింగ్ ఉమెన్ హుడ్ వేడుకలో పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షించి వారిని అభినందించారు. అనంతరం మేయర్ ను స్కూల్ యాజమాన్యం వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారని నారి శక్తి గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు భవిషత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని, మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ చేతుల మీదుగా గీతాంజలి ఉమెన్స్ కాలేజ్ డిజిటల్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నవారు, సమాజ సేవకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# దినదినాభివృద్ధి చెందుతున్న రెవిన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్...






కుత్బుల్లాపూర్, మార్చి 31,(వుదయం ప్రతినిధి ),2018 సంవత్సరంలో ప్రారంభించబడిన ల్యాబ్ ఇంతింతై వటుడుఇంతై అన్నట్లుగా దినదినాభివృద్ధి చెందుతుందని అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం ప్రజలు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి ఆదరించాలని రెవిన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్వాయి నాగార్జున రెడ్డి కోరారు. ఆలీప్ ఇండస్ట్రీ లోని రెవిన్ ల్యాబ్ ఉద్యోగుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ 2018లో కేవలం ఏడుగురు తో ప్రారంభమైన రెవిన్ పరిశోధనా సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ 2024 నాటికి 84 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతుందన్నారు. అంతర్జాతీయ సంస్థ (యూ ఎస్ ఎఫ్ డి ఏ) జాతీయ సంస్థ (ఎన్ఏబిఎల్ )రాష్ట్రస్థాయి సంస్థ (డిసిఏ)అనుమతితో డ్రగ్స్, ఆహారం, మెటల్స్ వాటర్ వంటి వాటిని పరిశోధనల ద్వారా నాణ్యమైన వాటిని గుర్తించి ప్రజలకు అందుబాటులోకి తెస్తుందని చెప్పారు. రెవిన్ సంస్థను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని మరింత ఎక్కువమంది నిరుద్యోగులకి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేయూతనివ్వాలని కోరారు. సంస్థ త్వరితగతిన అభివృద్ధి చెందడానికి ప్రధాన పాత్ర పోషించిన తమ సంస్థ ఉద్యోగులందరికి నాగార్జున రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు బి శ్రీకాంత్ రెడ్డి, ఈశ్వరరావు, సైకం మనోహర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సీతారాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కు తగిన ఏర్పాట్లు చేయాలని మేయర్ కు వినతి...



కుత్బుల్లాపూర్, మార్చి 31,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని బాచుపల్లి మండల్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల్ చైర్మెన్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, మండల్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖలీల్ అహ్మద్, మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రంజాన్ సందర్భంగా ప్రార్థనలకు అనుమతి, వారికి కేటాయించిన స్థలంలో తగు ఏర్పాట్లు చేయగలరని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, రాజీవ్ గృహకల్ప కాలనీ సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, బాలాజీ నాయక్, నాగేశ్, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# లోక రక్షకుని బోధనలు సమాజ హితం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి







నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి)లోక రక్షకుడు అయిన యేసు క్రీస్తు ప్రభువు శిలువ వేసిన తర్వాత తిరిగి మళ్లీ మూడు రోజుల అనంతరం లోక కళ్యాణం కోసమే తిరిగి ప్రజలను రక్షించడానికి తిరిగి వచ్చిన ఈ రోజు ఎంతో శుభదినం అని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు ఆదివారం ఈస్టర్ పర్వదినం సందర్భంగా జిల్లా లోని బిజీనపల్లి చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానవ జన్మ ఎంతో పవిత్రమైనది అని సన్మార్గంలో మనం జీవించినంత కాలం భగవంతుడు, ప్రకృతి సహకరిస్తాయని , సమాజం బాగున్నప్పుడే అందరూ బాగుంటారని ఆయన అన్నారు అందరూ సుఖసంతోషాలతో, కలిసి మెలిసి సోదరి భావంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. యేసు క్రీస్తు బోధనలు సమాజ హితం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యక్రమాలకు విరాళాలు అందించాలి

బాన్సువాడ, మార్చి (ఎ.ఎం.ఎస్): బిజెపి పార్టీ సంస్థ గత కార్యక్రమాల కోసం అవసరమైన నిధుల సేకరణ కోసం కార్యక్రమం చేపట్టడం జరిగిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి చెప్పారు. భిక్కనూరు మండల కేంద్రంలో నమో యాప్ ద్వారా విరాళాలు సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి, రమేష్, నరేందర్ రెడ్డి, నర్సింలు, బలరాం, నవీన్, శివ, సిద్ధు పాల్గొన్నారు.

# అడ్డు అదుపులేని అక్రమ నిర్మాణాలు

**-రోడ్డును కబ్జా చేసుకొని దర్జాగా అక్రమ నిర్మాణాలు**
**-మున్సిపల్ అధికారులు అడ్డుకున్న నిర్మాణాలు చేపట్టిన వైనం**
**-కబ్జా చేసుకున్నోల్లదే రాజ్యం**



గద్వాల మార్చి 31 (వుదయం ప్రతినిధి )గద్వాల జిల్లా కేంద్రంలో అడ్డ అదుపులేకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా వెలువెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధులే అండగా ఉంటూ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారు. గద్వాల మున్సిపాలిటి పరిధిలోని పాతబస్టాండు రథశాల సమీపంలో గల ఓ కాంప్లెక్స్ పక్కన ఉన్న రోడ్డును ఆక్రమించుకొని దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. గతంలో మున్సిపల్ అధికారులు నిర్మించిన డ్రైనేజీలను ధ్వంసం చేస్తూ నిర్మాణాలు చేపడుతున్న అటు జిల్లా ఉన్నతాధికారులు ఇటు మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములు అక్రమించి నిర్మాణాలు చేపడుతున్న అడిగే నాధుడు లేక ఇస్తానురాజ్యాంగా అక్రమ కట్టడాల వ్యవహారం రోజు రోజుకు పెరుగుతూ వస్తుంది. సంబంధిత అధికారులు వెంటనే అక్రమంగా రోడ్లను ఆక్రమించుకొని చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి. దీనిపై మున్సిపల్ కమీషనర్ శంకర్ సింగ్ దృష్టికి తీసుకెళ్లగా డ్యాకుమెంట్లు పరిశీలించి తదుపరి చర్యలు చేపడుతామన్నారు. అప్పటి వరకు నిర్మాణాలు నిలిపివేశారు. కాని రాత్రి రాత్రికే నిర్మాణాలు చేపట్టడం విశేషం.

# కుటుంబ యోగా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కె ఎస్ అర్...




కుత్బుల్లాపూర్, మార్చి 31,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ గోకరాజ్ రంగరాజు ఇంజనీరింగ్ కళాశాల దగ్గర పతంజలి యోగ ఆధ్వర్యంలో నిర్వహించిన కుటుంబ యోగా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరికీ యోగా కుటుంబ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ యోగా చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని రోజు ఒక గంట పాటు యోగా చేస్తే ఏ డాక్టర్ దగ్గరికి వెళ్ళనవసరం లేదని యోగతో అనేక రోగాల నుండి కాపాడుకోవచ్చు అని, ముఖ్యంగా బీపీ, షుగర్, క్యాన్సర్, తదితర రోగాల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. ఇక్కడ పతాంజలి యోగవారు గత రెండు సంవత్సరాల నుండి ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నారని వారికి అభినందనలు ధన్యవాదములు తెలిపారు. ఈ యోగాకు సంబంధించి ఏదైనా అవసరము ఉంటే తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చు అని పతంజలి యోగ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ నిర్వాహకులు రిటైర్ జడ్జి కే జనార్ధన్, మాస్టర్ మల్లికార్జున్, మాస్టర్ ఏ నాగేశ్వరరావు, కే లక్ష్మారెడ్డి, బైండ్ల నగేష్, ఇంద్రసేనారెడ్డి, శ్రీలక్ష్మి, కాశి, ప్రేమ్ కుమార్, ఏనుగుల సత్తిరెడ్డి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల సమృద్ధి మోదీ గ్యారెంటీ.

**-శివనగర్ లో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసిన**
**-బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.**



నర్సంపేట ,మార్చి 31(వుదయం ప్రతినిధి): లబ్ధిదారుల సంవృద్ధి అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి 34వ డివిజన్ 170 బూత్ అధ్యక్షురాలు మార్త ఉషారాణి, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో లబ్ధిదారులను కలిసి గత పది సంవత్సరల నుండి నేటి వరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి కేంద్రం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొంద్దిన లాభార్థులను వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ ప్రత్యేక్షంగా లబ్ధి దారులను కలిసి వారి ఇంటికి స్టిక్కర్లు అంటించి, సరల్ యాప్ లో అప్లోడ్ చేయించి,మరొక సారి మోడీ ని ఆశీర్వధించాలని కోరినారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్లకు పైగా భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ చేశారని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు కోట్లకు పైగా పేదలకు పక్కా ఇల్లు కట్టించారనీ, ప్రధానమంత్రి స్వనిధి యోజన కింద 53 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణం ని అందించి వారి అభివృద్ధికి తోడ్పడినారని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 11.8 కోట్ల రూపాయల రైతులకు 2.8 లక్షల కోట్లకు పైగా ఆర్థిక చేయూతను అందించారని మరియు 10 కోట్లకు పైగా ఉచిత ఎల్పిజి కలెక్షన్లు మరియు 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం చేశారని, అలాగే ఆయుష్మాన్ భారత్ కింద 55 కోట్ల లబ్ధిదారులకు ఐదు లక్షల ఆరోగ్య రక్షణ ఇచ్చారని అన్నారు. ఒక విజన్ తో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకుడు మన నరేంద్ర మోడీ అని మళ్లీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదలకు ప్రజలకు సంక్షేమ ఫలాలు సమానంగా అద్భుతాయని గంటా రవికుమార్ లాబర్టీ లబ్ధిదారుల గడపగడప తీరుగుతూ లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కంటేస్టెడ్ కార్పొరేటర్ బైరి శ్యామ్ సుందర్, శక్తి కేంద్ర ఇంఛార్జిలు గంట వేణు, కందుకూరి విజయ్ కుమార్, పోశాల సతీష్, బూత్ అధ్యక్షులు తోట సాగరిక, తాళ్లపల్లి శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టాన్ని ఉల్లంగిస్తున్న ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్...




మేడ్చల్, మార్చి 31,(వుదయం ప్రతినిధి ),అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా కొంపల్లి నగర ఆధ్వర్యంలో పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని , ఫీజు నియంత్రణ చట్టాన్ని ఉలంగించి ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజు వసూళ్లు చేస్తూన్నదని, అన్యాయాన్ని ఎదిరించి ప్రశ్నించిన విద్యార్థి తల్లీదండ్రుల ఎదుటే ఫీజు చెల్లించలేదని కారణంతో విద్యార్థికి అక్రమంగా టిసి ఇచ్చిందని, ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ పై స్పందించిన విద్య ఉన్నత అధికారి ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ కు నోటీసులు జారీ చేయగా వాటిని పెడచెవిన పెట్టి నోటీసులకు వ్యతిరేకంగా విద్యా ఉన్నత అధికారులను అగౌరవ పరిచేలా వ్యవహరిస్తుందని, ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ కు అర్హత లేకున్నా సీబీస్ఈ పేరిట 8వ తరగతి వరకు అక్రమంగా విద్యాని అందిసత్తా ఫీజుల దోపిడీతో తల్లీదండ్రులను మోసం చేస్తుంది అన్ని పేర్కొన్నారు. అక్రమంగా పుస్తకాలు అమ్మడమే కాకుండా యూనిఫామ్స్, ఐఐటీ పేరిట పేద విద్యార్థుల తల్లీదండ్రుల రక్తని తాగుతున్నారని మండిపడరు. విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్న ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ పై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లేనియెడల రానున్న రోజుల్లో ఏబీవీపీ తీవ్రంగా ఉద్యమిస్తుందని ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి బ్లాక్ మార్కెట్ స్కూల్స్ కు బుద్ధి చెప్తుందని హెచ్చరించారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి నారాయణపేట ఏఎస్ఐ ఆంజనేయులు



నారాయణపేట జిల్లా మార్చి 31( వుదయం ప్రతినిధి) ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని నారాయణపేట ఏఎస్ఐ ఆంజనేయులు అన్నారు. నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా సైబర్ నేరాగళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్బుక్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్లైన్ రుణ యాప్స్ నుండి డౌన్లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్లు పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని అన్నారు. అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండి తోటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930, 100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే యువత మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి డ్రగ్స్ మద్యం, ధూమపానం మొదలైనవి వాడటం వలన మానసిక శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా ఆసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చివరికి ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై బానిసలు కావడం జరుగుతుంది. అనంతరం అనేక నేరాలకు పాల్పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సూచించారు. చాలామంది డబ్బు లేక దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడడం జరుగుతుంది, అనేక రోగాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని సూచించారు.

అందువల్ల ప్రజలకు వాటికి దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ శివ, మహిళా కానిస్టేబుల్ సృజన, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాయపట్నం చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ

**-1లక్ష 33 వేల రూ నగదు సీజ్ చేసిన సీఐ రాం నరసింహా రెడ్డి**




ధర్మపురి మార్చి 31(వుదయం విలేకరి):మండలం లోని రాయపట్నం వద్ద గల అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద సిఐ రాం నరసింహా రెడ్డి,పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక కారులో 1లక్ష 33 వేల రూపాయలు ఎలాంటి సరైన ధ్రువపత్రాలు లేనందువల్ల సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించడం జరిగినట్లు సీఐ తెలిపారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా వాహనాల్లో ఎవరైనా డబ్బు, బంగారు ఆభరణాలతో వచ్చినా వాటికి సంబంధించిన ధృవ పత్రాలను దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్,ఏ ఎస్ ఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడేళ్ళ తర్వాత ఉద్యోగ విరమణలు !

-ఉమ్మడి జిల్లాల్లో 1653 మంది...
-తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్





జగిత్యాల మార్చి 31 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఉద్యోగంలో దశాబ్దాల పాటు సేవలందించిన 61 ఏళ్ల పెంపు తో ఆదివారం ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తమ అసోసియేషన్ తరపున ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కు చెంది వివిధ జిల్లాల్లో జిల్లాలో ఉద్యోగ విరమణ పొందుతున్న 12 మందిని సన్మానించారు ఈసందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ళ కిందట 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు ఉద్యోగ విరమణ వయసు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుందన్నారు అప్పట్లో కొందరు వ్యతిరేకించినా ఇంకొందరు స్వాగతించారన్నారు దీనితో 2021 మార్చి 31 నాటికి 58 ఏళ్ళు పూర్తైన వారంతా అప్పుడు విధులకు దూరం అవకుండా అప్పటి వరకు తాము చేసిన ఉద్యోగాల్లో కొనసాగారన్నారు ఇక నుంచి 31 మార్చి 2024 నుంచి ఉద్యోగులు రాష్ట్రంలో మూడేళ్ల సర్వీస్ పొడిగించిన ఉద్యోగులు పెన్షనర్లుగా మారనున్నారన్నారు రాష్ట్ర మంతటా అన్ని శాఖల్లో కలిపి మూడేళ్ల సర్వీస్ పొడిగింపబడిన ఉద్యోగుల సంఖ్య 26,133 మంది ఉంటారని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 336 మంది ఉద్యోగులు 31 మార్చి 2024 న పదవీ విరమణ పొందనున్నారన్నారు కరీంనగర్ జగిత్యాల పెద్ద పల్లి రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో కలిపి 31 డిసెంబర్ 2024 వరకు 1653 మంది ఉంటారని చెప్పారు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఆదివారం దాదాపుగా 200 మంది ఉద్యోగ విరమణ పొందుతున్నారన్నారు రెవెన్యూ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 31 డిసెంబర్ 2024 వరకు 55 మంది తహశీల్దార్లు పోలీసు శాఖలో 2024 మార్చి 31 న 29 మంది పోలీసు అధికారులు రిటైర్మెంట్ కానున్నారని రిటైర్మెంట్ అవుతున్న అధికారులకు ఉద్యోగులకు తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో అండగా ఉంటామన్నారు రిటైర్మెంట్ ప్రయోజనాలు చెల్లింపు విషయంలో కొందరు ఊహాగానాలతో చేస్తున్న విమర్శలను హరి ఆశోక్ కుమార్ ఖండించారు ప్రస్తుత కొత్త ప్రభుత్వం పై తమ అసోసియేషన్ తరపున విశ్వసనీయత వ్యక్తం చేశారు జగిత్యాల జిల్లాకు చెందిన తహశీల్దార్ ఎం రాజేందర్ నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండల తహసీల్దార్ గా రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా తమ అసోసియేషన్ సభ్యత్వ మిస్తూ స్వాగతిస్తూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహా అధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి ఉపాధ్యక్షులు వి ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు కొయ్యడ సత్యనారాయణ మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు గంగాధర్ ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాదర్ రాయికల్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు మల్యాల అధ్యక్షులు రెవెన్యూ యాకూబ్ నాయకులు మధుసూదన్ రావు నారాయణ దేవేందర్ రావు వెంకట్ రెడ్డి ప్రసాద్ నర్సయ్య హనుమాండ్లు రాజ్ మోహన్ సైఫోద్దీన్ దిండిగాల విట్ఠల్ కె గంగారెడ్డి వనమాల సత్యనారాయణ శంకర్ మనోహర్ సయ్యద్ యూసుఫ్ ఎండి ఎక్బాల్ విజయలక్ష్మి కమల గంగమ్మ వివిధ మండలాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# నిత్య జీవానికి మార్గం యేసు బోధనలు.

సి ఎస్ ఐ గురువు డేవిడ్ పాల్.
సిలువ గుట్టమీద ఘనంగా ఈస్టర్ వేడుకలు.





లక్షెట్టిపేట మార్చి 31: (వుదయం విలేకరి ):మనిషి మరణం తర్వాత నిత్యజీవం ఉందని అందుకు ఆధారం ఏసు బోధనలేనని సి ఎస్ ఐ పాస్టర్ డేవిడ్ పాల్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పట్టణములోని సిలువగుట్ట పైన ఈస్టర్ వేడుకలను భక్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈస్టర్ డే అనేది క్రైస్తవ క్యాలెండర్ లో ముఖ్యమైన రోజు క్రైస్తవులు జరుపుకుంటారన్నారు. యేసుక్రీస్తు మరణించి తిరిగి లేచిన రోజుగా ఆచరిస్తారు. ఈ ఈస్టర్ పండుగ ప్రారంభం గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తును సిలువ వేయడంతో ప్రారంభమవుతుందని తెలిపారు. మానవుడు మరణించి నా తర్వాత నిత్యం జీవించే ఉంటాడని క్రైస్తవుల యొక్క నమ్మకం అన్నారు. ఈ సిలువగుట్టపై ఈస్టర్ రోజున సుమారు 500 మంది భక్తులు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేయించుకుంటారన్నారు. ఇక్కడ ప్రార్థన చేసుకున్న భక్తులకు మనసులో కోరుకున్న కోర్కెలు తీరుతాయని వారి యొక్క నమ్మకం అని అన్నారు. ప్రపంచానికి శాంతి దూతగా ఈ లోకానికి ఏసుప్రభు వచ్చాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్నూర్ సి ఎస్ ఐ ప్రెస్ బీటర్ ఇంచార్జ్ ఆసాది సాల్మన్ కమిటీ సభ్యులు మామిడి ప్రసాద్, నక్క జాకబ్, బంటు పవన్, స్టువర్డ్ జైవీర్ కుమార్ సంఘ సభ్యులు విశ్వాసులు పాల్గొన్నారు.

# మాదిగల పక్షాన నిలిచిన వారికే కాంగ్రెస్ వరంగల్ ఎంపి టికెట్ కేటాయించాలి..

-ఎస్సీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు గబ్బేట బాబు



రాయపర్తి మార్చి 31 ( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ సీటును నిజమైన నికాలసైన మాదిగల పక్షాన నిలిచి పోరాటం చేసిన దొమ్మటి సాంబయ్య కు ఎంపి టికెట్ ఇవ్వడమే న్యాయం కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పని చేసిన వ్యక్తి దొమ్మటి సాంబయ్యకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భయభ్రాంతులకు గురికాకుండా ఈ తొమ్మిది సంవత్సరాలు కాపాడారు. వీరికి టికెట్ ఇవ్వడం వలన కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందని అనడానికి ఇది సంకేతం ఏర్పడుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తరపున దొమ్మటి సాంబయ్యకి టికెట్ కేటాయించాలని కోరుతున్నాము. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ఆధ్వర్యంలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని అలంటి తరుణంలో కొత్తగా చేరుతున్న వారికి ఎంపీ టికెట్ ఇవ్వకుండా కష్టపడి పార్టీ కోసం పనిచేసిన దొమ్మటి సాంబన్నకు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు చెడుపాక యాకయ్య, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు చిర్ర యాకయ్య, తాటికాయల వెంకటయ్య, తాటికాయల సంపత్, జిల్లా సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



లక్షెట్టిపేట మార్చి 31: (వుదయం విలేఖరి)'.మునిసిపాలిటీ పరిధిలోనీ గాంధీ చౌక్ లో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సదర్భంగా సేవా సమితి సమన్వయ కర్త గంప రవీందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సత్య సాయి బాబా ఆశీస్సులతో గాంధీ చౌక్ వద్ద చలివెంద్ర%శీ% ఏర్పాటు చేస్తున్నందుకు ఆనందంగా వుందని అన్నారు.దాతలు, సభ్యుల సహాయ సహకారాలతో ఇట్టి స్వచంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రమేష్ మురళి సుధాకర్ కృపాకర్ విశ్వనాథం రవీందర్ నగదర్ శ్రీనివాస్ అవొప నాయకులు రాజమౌళి కిరణ్ కుమారు సుదర్శన్ శ్రీనివాస్ , మహిళా కార్యకర్తలు సుమతి ఉమ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతున్నాం

విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలి
ఆహుతులను ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి)తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రిజం కిడ్స్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తుందని ప్రధానోపాధ్యాయులు స్వప్న అన్నారు. పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్ లో నిర్వహించారు . ప్రధానోపాధ్యాయులు స్వప్న మాట్లాడుతూ విద్యార్థులకు అధునాతన పద్ధతుల్లో విద్యాబోధన నేర్పించడం తమ లక్ష్యం అన్నారు .విద్యార్థులు కు చదువుతోపాటు నృత్యం, క్రీడలు, పోటీ రంగాల్లో రాణించే విధంగా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తములుగా తయారు చేయడం తమ లక్ష్యం అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. భవిష్యత్తు విద్యను అభ్యసించాలంటే ప్రైమరీ అనే పునాది గట్టిగా ఉన్నప్పుడే అది సాధ్యపడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎల్లప్పుడు పిల్లలకు మంచి చెడు గురించి వివరించాలని, సెల్ఫోన్లను పిల్లలకి ఇవ్వరాదని విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఎంత ఆధారపడి ఉందో తల్లిదండ్రుల నడవడిక పైన కూడా అదే స్థాయిలో ఉంటుందని అన్నారు., చిన్నారులు సినిమా పాటలకు గ్రూప్ డాన్సులు చేస్తూ, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం డాన్స్ ప్రోగ్రాం లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం నుంచి బహుమతులు అందజేసి విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల యాజమాన్యం సహపంతి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఉపాధ్యాయులు షబానా, అరుణ, సునీత, సుజాత, హిమబిందు, ప్రమీల, శిల్ప, రామ్ రెడ్డి , యాదగిరి, శ్రీదేవి , ప్రవీణ , జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పూలే దంపతుల విగ్రహా నిర్మాణానికి భూమి పూజ



ముధోల్, మార్చ్ 31 (వుదయం ప్రతినిధి)అణగారిన వర్గాల కోసం అహర్నిశలు పోరాడిన త్యాగమూర్తులు సావిత్రి బాయి పూలే, జ్యోతిరావు పూలే విగ్రహాలు ముధోల్ మండల కేంద్రంలో నిర్మించనున్నారు. గతంలోనే ఉన్న పూలే విగ్రహ ప్రాంగణం వద్ద నూతన విగ్రహాలు ఏర్పాటు చేయడంలో భాగంగా ఆదివారం పూలే కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల హక్కుల కోసం తమ జీవితాలనే త్యాగం చేసిన మహనీయ దంపతులు వారని కొనియాడారు. వారి జీవితాల్లో ఎన్నో అడ్డంకులు ఎదురైనా తడబడకుండా నిలిచి సమాజాన్ని చైతన్యవంతులుగా చేస్తూ విద్యతోనే అన్ని సాధించవచ్చని తెలిపిన గొప్ప చరిత్రకారులని తెలిపారు. అజ్ఞానంలో ఉన్న సమాజానికి విద్యాబాటలు నేర్పిన అసలైన చదువుల తల్లిదండ్రులన్నారు. సమాజాభివృద్ధికి, బానిసత్వాన్ని పారద్రోలెందుకు ఎల్లవేళలా పాటుపడిన మహనియులైన పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్షుడు పోతన్న యాదవ్, గౌరవ అధ్యక్షుడు నారాయణ, విశ్వంబర్, ఎంపీటీసీ దేవోజీ భూమేష్, మాజీ సర్పంచ్లు అనిల్, వెంకటాపూర్ రాజేందర్, మాజీ ఎంపీపీ ఎజాజ్ ఉద్దీన్, ఖలీద్ పటేల్, ప్రధాన కార్యదర్శి తాటివార్ రమేష్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సంజీవ్, కో అప్షన్ సభ్యులు మక్దుం ఖాలీద్, స్థల దాత రిజ్వాన్, క్యాషియర్ మంత్రి సాయన్న, సభ్యులు శృంగారే రాహుల్, వందేమాతరం, వాగ్మారే నారాయణ, బాలనంద్ దేశాయి, గంగాధర్, మైత్రి సాయినాథ్, పున్నం కుమార్, కెర్బ, అశోక్, గౌతం, అనిల్, సునీల్, రాహుల్ సొన్ కాంబ్లే, మజర్, అజహర్, యాసిన్ మీర్జా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట శాపంగా మారిన గ్రీన్ ఫీల్డ్ హైవే.

-రాష్ట్ర సంఘటన కార్యదర్శి దోనూరి రాములు.





లక్షెట్టిపేట మార్చి 31 (వుదయం విలేఖరి ) రైతుల పాలిట శాపంగా మారిన గ్రీన్ ఫీల్డ్ హైవే అని భరతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి దోనూరి రాములు అన్నారు. ఆదివారం లక్షెట్టిపేట మండలం లోని సూరారం రైతు వేదికలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు దోనూరి రాములు, ముదిగంటి శ్రీధర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... గత కొంత కాలంగా మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల మీదుగా వెళుతున్న ఎన్ హెచ్ 63 గ్రీన్ ఫీల్డ్ హైవే పేరుతో రైతు పండించే పంట పొలాలను లాక్కోవడం సరైనది కాదని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితుల బాధలను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని అన్నారు. రైతులు ఒంటరిగా పోరాటం చేసినంత వరకు అధికారులు, నాయకులు గాని పట్టించుకున్న పాపాన పోరని అన్నారు. రైతులందరూ ఒక సంఘటితంగా ఏర్పడి పోరాటం చేస్తే గాని పరిష్కారం లభించదని సూచన చేశారు. అటెండర్ నుంచి కలెక్టర్, సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ జీతాలు తీసుకుని పని చేసేవారే కాని రైతు మాత్రం పదిమందికి పని కల్పించే వాడని గుర్తు చేశారు. పదిమందికి పని కల్పించి అన్నం పెట్టే రైతు నిజమైన దేశానికి యజమాని అని అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని ఇది ముమ్మాటికి సత్యమని తెలియజేశారు. వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కి సంబంధించిన ఆందోళనలను, రైతుల పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిరంకుశంగా ప్రవర్తిస్తూ పోలీసుల బందోబస్తు తో దౌర్జన్యంగా సర్వే జరుపడం సరైనది కాదని అన్నారు. బాధిత రైతులు వెనుకడుగు వేయకుండా రైతులు చేస్తున్న పోరాటం గురించి భారతీయ కిసాన్ సంఘ్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. రైతుల జీవనాధారమైన పంట పొలాలను గ్రీన్ ఫీల్డ్ హైవే పేరుతో నాశనం చేస్తే భారతీయ కిసాన్ సంఘ్ ఎల్లవేళలా రైతులకు తోడుగా నిలబడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న నిరంకుశ ధోరణి రైతుల పాలిట శాపంగా మారిందని, రాజకీయ నాయకుల పోకడ సరైనది కాదని అన్నారు. ఈ రైతుల సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుంటక సత్యనారాయణ రెడ్డి, ఓడ్నాల శ్యాంసుందర్, మధుసూదన్, నాగిరెడ్డి జనార్దన్ రెడ్డి, పెట్టెం తిరుపతి, గుర్రాల శశిధర్ రెడ్డి, గుర్రాల నాగభూషణ్ రెడ్డి, తదితర బాధిత రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ



రాయపర్తి మార్చి 31 (వుదయం ప్రతినిధి ): మండలం ,కేశవపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గజే ఆంజనేయులు తండ్రి గజే చిన్న వీరయ్య ఇటివల కాలంలో మరణించగా వారి కు%శీ%టు%శీ%బ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిఅనంతర%శీ%,ఆరెగూడె%శీ% గ్రామానికి చెందిన కడుదుల సోమనర్సయ్య,ఇంగిలి యాకయ్య , కొద్ది రోజుల క్రితం స్వల్ప ఆనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుజాటోత్ హామ్య నాయక్ ,మండల అధ్యక్షులుఈదులకంటి రవీందర్ రెడ్డి, సోమేశ్వర దేవాలయం చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల సీనియర్ నాయకులుమాచర్ల ప్రభాకర్, ఉల్లెంగల నర్సయ్య ,మచ్చ నిలయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గూగులోత్ శ్రీనివాస్,కేశవపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గుజ సుధాకర్, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3 నుంచి పదో తరగతి మూల్యాంకనం ప్రారంభం

.. కేంద్రంలో పటిష్ట ఏర్పాట్లు..
మూల్యాంకనం చేయనున్న వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల నిష్ణాతులైన సబ్జెక్ట్ ఉపాధ్యాయులు



నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి) పదో తరగతి విద్యార్థులు రాసిన పబ్లిక్ పరీక్షల పత్రాల మూల్యాంకనం బుధవారం ప్రారంభం కానుందన్నారు.
ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో చేసిన ఏర్పాట్లు, కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందులకు కేటాయించిన వసతులు, నిబంధనలు తదితర వివరాలను డిఇఓ గోవిందరాజులు ఆదివారం వెల్లడించారు..
పదో తరగతి పరీక్షల ఫలితాల విడుదలకు విద్యాశాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంది. విద్యార్థుల సమాధాన పత్రాల మూల్యాంకనాన్ని ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభించనుంది.
దీనికి సంబంధించిన మూల్యాంకన కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్స్‌లో ప్రభుత్వ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. మూల్యాంకనం ఏప్రిల్ 3 నుంచి 10వ తేదీ వరకు జరగనుంది.
ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు సుమారు 1 లక్షల 53 వేల 753 పేపర్లు మూల్యాంకనానికి రానున్నాయి.
దీని కోసం వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల నుండి 765 మంది సిబ్బందిని నియమించారు.
వీరిలో మూల్యాంకనం నిర్వహించే అసిస్టెంట్ ఎగ్జామినర్లతో పాటు వాటిని పరిశీలించడానికి చీఫ్ ఎగ్జామినర్, స్పెషల్ అసిస్టెంట్లను నియమించారు.
జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు క్యాంపు ఆఫీసర్‌గా, ప్రభుత్వం పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య డిప్యూటీ క్యాంపు ఆఫీసర్లుగా వ్యవహరించనున్నారు. మరో 7 మంది అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లుగా ఉంటారు
ముగ్గురు ఏఈలకు ఒక సీఈ, స్పెషల్ అసిస్టెంట్
విద్యార్థుల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయడానికి ముగ్గురు చొప్పున అసిస్టెంట్ ఎగ్జామినర్లను (ఏఈ) ఒక బృందంగా ఏర్పాటు చేస్తున్నారు. ముగ్గురు ఏఈలకు ఒక చీఫ్ ఎగ్జామినర్(సీఈ)తో పాటు ఒక స్పెషల్ అసిస్టెంట్ ఉంటారు. ఒక్కొక్క ఏఈ రోజుకు 40 సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఏఈలు మూల్యాంకనం చేసి పత్రాలను సీఈలు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. విద్యార్థులు రాసిన సమాధానాలను పరిశీలించి వేసిన మార్కులను నిశిత పరిశీలన చేస్తారు.
అదే విధంగా జవాబు పత్రాల్లో ఏఈలు వేసిన మార్కులను కూడి టోటల్ మార్కులను వేసే విధులను స్పెషల్ అసిస్టెంట్లు నిర్వహిస్తారు. ఈ విధంగా ఒక బృందం రోజుకు 120 సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి మార్కులు వేయడంతో పాటు వేసిన మార్కులు సరిగా ఉన్నవి, లేనివి క్షుణ్ణం తనిఖీ చేస్తారు. క్యాంపు అధికారికి సహాయకులుగా సహాయ క్యాంపు అధికారులను నియమించారు. సీనియర్ హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు మూల్యాంకన విధుల్లో సీఈ, ఏఈ, స్పెషల్ అసిసెంట్లుగా ఉంటారు.
765 మంది టీచర్ల నియామకం
రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి జిల్లాకి వచ్చిన 1,53,753 పేపర్లలో స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో లాంగ్వేజ్ పేపర్లు, సబ్జెక్టుల పేపర్లు మూల్యాంకనం చేయనున్నారు.
దీని కోసం 609 మంది సిబ్బందిని నియమించారు.
వీరిలో చీఫ్ ఎగ్జామినర్లుగా వంద మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లుగా 609 మంది, స్పెషల్ అసిస్టెంట్లుగా 142 మంది, క్యాంప్ స్టాఫ్‌గా 14 మంది ఇలా మొత్తం 765 మంది విధులు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకనం చేయనున్నారు. విధులకు హాజరయ్యే సిబ్బందికి ఇప్పటికు బార్ కోడ్, ఇతర వాటిపై శిక్షణ ఇచ్చారు. వారికి కావాల్సిన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వ పరీక్షల విభాగం కల్పించనుంది.పక్కాగా నిబంధనల అమలు10వ తరగతి మూల్యాంకనంలో పాల్గొనే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నారు. మూల్యాంకనం పూర్తయ్యే వరకు అటు వైపు ఇతరులు రాకుండా ఆంక్షలు విధిస్తున్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. విధుల్లో పాల్గొనే సిబ్బంది సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను వెంట తీసుకెళ్లరాదనే నిబంధన పెట్టనున్నారు. టీచర్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు మూల్యాంకన కేంద్రంలో ఉండాల్సి ఉంది. వారికి అవసరమైన వసతులు కల్పించారు.పటిష్ట ఏర్పాట్లుపదో తరగతి సమాధాన పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 3 నుంచి నిర్వహించనున్నాం. దీనికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నాం. మూల్యాంకన విధులకు హాజరయ్యే సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. తాగునీరు, గదుల్లో లైటింగ్, ఫ్యాన్లు, టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నాం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయం కనుక సిబ్బంది మార్కులు వేసే విషయంలో సబ్జెక్టు ఉపాధ్యాయులు అన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది.డాక్టర్ యం. గోవిందరాజులు, డీఈఓ, నాగర్ కర్నూల్ జిల్లా

## వైయస్సార్ పార్టీని వీడారు... టిడిపి పార్టీలో చేరారు.

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పులివర్తి నాని.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, మార్చి 31(వుదయం ప్రతినిధి): రామచంద్రాపురం మండలం, సి.కె.పల్లి పంచాయతీ, చిట్టత్తూరు గ్రామానికి చెందిన గోవిందయ్య, నాగరాజు, మునిచంద్ర,చెంచు నారయ్య చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ పులివర్తి నాని ఆయన కుటుంబ సభ్యులు గత ఐదేళ్లుగా చేస్తున్న పోరాటాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని పులివర్తి నాని మాట ఇచ్చారు.

## హనుమాన్ మందిరంలో పూజలు

సంగారెడ్డి,,మార్చి (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి పట్టణం బ్రాహ్మణవాడలోని సట్టి హనుమాన్ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు శివశర్మ ఆధ్వర్యంలో హనుమంతునికి మన్యుసూక్త సహిత అభిషేకాలు పూజా కార్యక్రమాలను జరిపించారు. తమలపాకులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# అన్ని శాఖల సమన్వయంతోనే బ్రహ్మోత్సవాలు విజయవంతం

-బ్రహ్మోత్సవాలకి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపిన..
-ఈఓ శ్రీనివాస్,ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు.రవీందర్





ధర్మపురి మార్చి 31(వుదయం విలేఖరి):శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవములు 13రోజులు ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు, దాతలు, పట్టణ వాసులు, స్వచ్ఛంద సంస్థల, వివిధ కుల సంఘాల వారి సహాయ సహకారం తోనే బ్రహ్మోత్సవములు విజయవంతంగా నిర్వహించ బడ్డాయని సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్,ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు.రవీందర్ కృతజ్ఞతలుతెలిపారు .బ్రహ్మోత్సవాల విజయవంతం సందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దర్శనార్థమై విచ్చేసిన భక్తులందరికి దేవస్థా నము తరుపున అవసరమైన విస్తృత ఏర్పాట్లను కూడా నిర్వహించామని ,ప్రతి సంవత్స రము వలె ఈ సంవత్స రము కూడా బ్రహ్మోత్సవములలో 10 రోజుల పాటు వచ్చిన భక్తులకు పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్య, వర్తక సంఘం, రైస్ మిల్లర్స్, పట్టణవాసులు, దాతల సహాయ సహకారములతో ఉచిత అన్నదానము నిర్వహించారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యము కలుగకుండా ఉండేందుకు ముందస్తుగా వివిధ ప్రభుత్వ శాఖల సహాయ సహకారములతో బ్రహ్మోత్సవ ములు ఏలాంటి లోటుపాట్లు లేకుండా నిర్విఘ్న ముగా నిర్వహించుటకు సహకరించిన విప్ అడ్లూరి.లక్ష్మణ్ కు,కలెక్టర్ యాష్మీన్ భాషా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అదే విధంగా రెవెన్యూ, పోలీస్, విద్యుత్,మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖకు , ప్రజాప్రతినిధులు,దేవస్థాన ఉత్సవ కమిటి సభ్యులు, అధికారులు, అనధికారులు, ప్రముఖులు, దాతలకు, స్వచ్చంద సంస్థలు, ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, ధర్మపురి పట్టణ ప్రజలకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పక్షాన పేరుపేరున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వ్యాపార వర్తక సంఘం సభ్యులకు స్వామివారి ప్రసాదం,మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు బొజ్జా.రమేష్, సుపరిండెంట్ కిరణ్,వర్తక వ్యాపార సంఘం సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెంటు నియోజకవర్గం నుండి కామ్రేడ్ మోకాళ్ల మురళీకృష్ణ పోటీ








మహబూబాబాద్ జిల్లా ,మార్చి 31(వుదయం ప్రతినిధి): 2024 మే నెలలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ (ఎస్టి) పార్లమెంటు స్థానం నుండి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థిగా కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణను పోటీకి నిలపాలని రెండు పార్టీలు నిర్ణయించాయి. గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రెండు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు కలిసి పోటీచేసిన విషయం అందరికీ తెలిసినదే! ఈ పార్లమెంటు ఎన్నికలలోనూ కలిసి ఉమ్మడిగా ప్రచార క్యాంపెయిన్ కొనసాగించాలని మా రెండు పార్టీలు భావించాయి.
కేంద్రంలో అధికారం నెరపుతున్న నరేంద్ర మోడీ సర్కార్ రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష రాజకీయ పార్టీలను, ప్రత్యర్థులను, ఇతర ప్రజాసంఘాలను, కవులను, కళాకారులను, మేధావులను అణచివేతకు, నిర్బంధానికీ గురిచేస్తున్నది. దేశంలో విభిన్న మతాలు, జాతులు, తెగలకు చెందిన ప్రజానీకాన్ని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు సిద్ధాంతం ఆధారంగా చీల్చి, దేశ ప్రజల మధ్య ఆరని చిచ్చు రగుల్చుతున్నది. ఒక వైపు స్వదేశీ, విదేశీ కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ, మరోవైపు దేశ ప్రజానీకాన్ని కాషాయీకరించే ప్రయతనాలలో భాగంగా దేశ చరిత్రను తిరగరాసే దుర్మార్గానికి దిగుతున్నది.దేశ ప్రజలు పుట్టెడు కష్టాలలో, కడగళ్ళలోకి నెట్టబడి దుర్భర, దారిద్ర్య పరిస్థితులలో కొట్టుమిట్టాడుతుంటే ఏమాత్రమూ పట్టించుకోని నరేంద్ర మోడీ బిజెపి సర్కార్ దేశంలో మెజారిటీ మతస్తులైన హిందూ ప్రజలను మతోన్మాదంతో రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి రావాలని కలలు గంటున్నది. ఈసారి తనను గెలిపిస్తే తాను కలలుగంటున్న మనువాద హిందూమత రాజ్యాన్ని (అఖండ హిందూ రాష్ట్ర) తీసుకొస్తామని బాహాటంగానే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకులు రాజ్యాంగ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు.
దేశాన్ని, దేశ ప్రజలను నిత్యమూ వంచనకూ, మోసానికి గురిచేస్తూనే దేశ సంపదను స్వదేశీ కార్పోరేట్ భల్లూకాలకు, సామ్రాజ్యవాదులకు కట్టబెడుతూన్న బిజెపిని, దాని మిత్రులను యీ ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు పిలుపునిస్తున్నాయి.
మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో పోటీచేస్తున్న మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించాలని, తద్వారా ఈ ప్రాంత విప్లవోద్యమానికి తగిన మద్దతునివ్వాలని మా రెండు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు కోరుతున్నాయి.కామ్రేడ్ మురళీకృష్ణ(57) బయ్యారం మండలం పంది పంపుల గ్రామానికి చెందినవాడు. బాల్యం నుండి విప్లవోద్యమంలోనే కొనసాగుతున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుదీర్ఘ కాలం పాటు రహస్య జీవితం గడిపాడు. ఈ క్రమంలో పోలీసు చిత్రహింసలు, తీవ్ర నిర్బంధం, జైలు జీవితం అనుభవించాడు. 2013 నుండి 2018 వరకు ఉమ్మడి కంబాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేశాడు. గతంలోనూ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశాడు.

గౌని ఐలయ్య ఆవునూరి మధు
జడ సత్యానారాయణ బండారి ఐలయ్య
శివ్వారపు శ్రీధర్, మండల వెంకన్న
ఇడంపాక శ్రీశైలం. హెచ్ లింగ్యా.

ఈరోజు జరిగిన ప్రెస్మీట్ కార్యక్రమంలో పైవారితోపాటు న్యూడెమోక్రసీ రెండు సంస్థల, ప్రజాసంఘాల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,గుగులోత్ సక్రు, యస్కే బాబు,ఊడుగుల లింగయ్య,సనప పొమ్మయ్య ,బట్టు చైతన్య, బోనగిరి మధు,చారి హరీష్, మాదారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో వైసీపీ కంచుకోటకు బీటలు.

- టీడీపీ తీర్థం పుచ్చుకున్న 100 మంది వైకాపా నాయకులు.
- కష్ట కాలంలో పార్టీకి అండగా ఉంటున్న ఎవ్వరిని మర్చిపోను.
- గురువులకు పంగనామాలు పెట్టే చెవిరెడ్డిని నమ్మకండి.
- పులివర్తి నాని



తిరుపతి జిల్లా,చంద్రగిరి, మార్చి 31(వుదయం ప్రతినిధి): వైసీపీ కంచుకోటకు బీటలు వాలాయి. అగరాల, ఐతేపల్లి, పులిత్తివారిపల్లి, ఎజీ పల్లెలకు సుమారు 100 మంది నేతలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఆదివారం చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆగరాలలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్, బిజెపి ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తం నాయుడులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ యువత అధ్యక్షుడు అల్తాఫ్ ఆధ్వర్యంలో యువత అతిథులను భారీ గజమాజలతో సత్కరించారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ గతంలో పార్టీలకు అతీతంగా అగరాల వైసీపీ నాయకుల స్థల వివాదంలో తెలుగుదేశం పార్టీ సహాయం చేసిన అంశాన్ని గుర్తు చేశారు.
కుల, మత, వర్గ, వర్ణ విభేదాలు లేకుండా అందరికీ సహాయం చేయడం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధాంతమని పేర్కొన్నారు. ఆయన నేర్పిన క్రమశిక్షణతో పార్టీ నేతలు కార్యకర్తలు ముందుకుపోతున్నారని వెల్లడించారు. అగరాలలో కొన్ని అరాచక శక్తులు తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని కూడా అడ్డుకోవాలని చూడడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రూలింగ్ లేదని, రెండవ సారి గెలిచిన తర్వాత కనిపించకుండా పోయారని ఆరోపించారు. నిజంగా చంద్రగిరి అభివృద్ధి పై కాస్తంత మమకారం ఉన్న సీఎం జగన్ కు ఆత్మీయుడు కావడంతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఉండవచ్చున్నారు. అలా కాకుండా సహజ సంపదను మొత్తం దోచేసి ఒంగోలుకు మకాం మార్చాడని దుయ్యబట్టారు. ఆయన గురువులు అని చెప్పుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని పార్టీలో నుంచి పంపించేశారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విజయసాయి రెడ్డి మాత్రం తప్పించుకున్నాడని పేర్కొన్నారు. గురువుకు పంగనామాలు శీర్షికతో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన కథనాలు చూస్తే ఆయన బాగోతం అర్థమవుతుందన్నారు. పార్టీలో ఏ ఒక్క నాయకుడు చేతికి పవర్స్ ఇవ్వకుండా నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలను అణిచివేసిన ఘనత చెవిరెడ్డికే దక్కుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ లు దగ్గర డబ్బులు వసూళు చేసిన ఘనత కూడా ఆయనకే చెల్లిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క అవినీతికి పాల్పడినా టవర్ క్లాక్ దగ్గర ప్రశ్నించవచ్చన్నారు. కార్యకర్తలను, ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకుంటానన్నారు. చంద్రబాబు కల, నా కోరిక కోటపై జెండా ఎగురవేయడమే నని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిన 50 పడకల హాస్పిటల్ తప్ప అభివృద్ధి పనులు ఏం జరగలేదని ఆరోపించారు. అండర్ డ్రైనేజ్ లేదు. మంగాపురం రోడ్డు వెడల్పు చేయలేదు, బస్టాండ్ లేదు. మేజర్ పంచాయతీలో స్మశాన వాటిక లేదని మండిపడ్డారు. అగరాలలో కొందరు ముస్లింలకు ఇళ్లు ఇవ్వలేదన్నారు. మినీ షాదీమహల్ నిర్మిస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటున్న ఎవ్వరిని మరచిపోనని వెల్లడించారు. గత వారం నుంచి ఎమ్మెల్యే కుల, మత వర్గాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఆయన ట్రాప్ లో పడొద్దుని హితవు పలికారు.
వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాయకులు.
అగరాల పంచాయతీకి చెందిన ఏ. మణికంత, ప్రేమ్ కుమార్, జస్వంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమేష్, యశ్వంత్ రెడ్డి, రవి, రవిచంద్ర రెడ్డి, నాగభూషణం, సుబ్బు, కిరణ్ కుమార్, ఇర్ఫాన్, బాలు, అబ్దుల్, ఇమ్రాన్, సురేష్, బాలాజీ, మస్తాన్, గణేష్, రాజేష్, కార్తీక్, రాజు, చంగల్ రాయులు, ఎర్రయ్య, చాంద్ బాషా, సైపుల్ల, భవి, మంజు, లక్ష్మి, అమ్ములు అలాగే ఐతేపల్లి పంచాయతీకి చెందిన డి.గిరి, ప్రసాద్, రంజిత్, గణేష్, వంశీ, మోహన్, సూరి, సన్నీ, జగదీష్, రాజేష్, పురంధర్ యాదవ్ అలాగే ఎ.జీ. పల్లి పంచాయతీకి చెందిన శివ మునికృష్ణ, మునిరత్నం, ధనంజయులు, వెంకటముని, సుబ్రమణ్యం అలాగే పులిత్తివారి పల్లి పంచాయతీ కి చెందిన సురేష్, రాజేష్, గోపి, జగదీష్, లోకేష్, ఉదయ్ శంకర్, శీను, సుబ్బు, శశి, ముత్తు, కోటి, అరవింద్, మోహన్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

## శేషాద్రి నగర్ ఆత్మీయ సమావేశంలో పులివర్తి నాని.



తిరుపతి జిల్లా,చంద్రగిరి,మార్చి31(వుదయం ప్రతినిధి): తిరుపతి రూరల్ మండలం, శేషాద్రి నగర్ లో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్మశాన వాటిక, వీధిలైట్లు, తాగునీరు వంటి సమస్యలు పరిష్కారించాలని కోరారు. రేషన్ కోసం ఒక స్టోర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. పై సమస్యలు పరిష్కారంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. శేషాద్రి నగర్ ప్రత్యేక పంచాయితీ ఏర్పాటు కోసం కూడా కృషి చేస్తానని పేర్కొన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి నాని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ వేములపల్లి.



ఖానాపురం ,మార్చి 31(వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ భాషబోయిన కేతమ్మచంద్రయ్య దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్ కు ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై నూతన వధూవరులు భాషబోయిన పరమేష్ వర్షితలపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాటోత్ సదర్ లాల్, గుగులోతు బాలునాయక్, పోతురాజు కటయ్య, పట్టాపుర%శీ% రాజ్ కుమార్, బూస కుమారస్వామి, జాటోత్ బద్రునాయక్, ఏమ్మా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ల్యాప్టాప్ అందజేత




ముధోల్, మార్చ్31 (వుదయం ప్రతినిధి) ముధోల్ మండలంలోని అష్టా గ్రామానికి చెందిన పేద విద్యార్థిని బొడ్డు కావ్య హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలజీలో చదువుతున్నది. చదువు రీత్యా ల్యాప్టాప్ అవసరం ఉండడంతో ఆర్థిక పరిస్థితితో ల్యాప్టాప్ కొనే స్థితిలో లేదు. విషయం తెలుసుకున్న అష్టా గ్రామానికి చెందిన పట్టేపూర్ వినోద్ రెడ్డి విద్యార్థిని కావ్య కు ల్యాప్టాప్ అందజేశారు.
శ్రద్ధగా చదివి చదువుల్లో రాణించాలని కోరారు. దింతో విద్యార్థిని, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన



ఖమ్మం మార్చి 31 (వుదయం ప్రతినిధి):ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా 12వ డివిజన్ వివేకానంద నగర్ లో ధరణీ గ్రాండ్ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. 60వ డివిజన్ రామన్నపేటలో జరిగిన గుడవర్తి వీరయ్య దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లిలో కోడె ప్రవీణ్ కుమార్తె అన్నప్రాసన వేడుకలో, గుదిమళ్ళలో జరిగిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి జాతరలో పాల్గొన్నారు. అదేవిధంగా నేలకొండపల్లి మండలంలోని నేలకొండపల్లి, మంద్రాజుపల్లి కొత్తూరు గ్రామాల్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రాజ్యసభ వద్దిరాజు నేలకొండపల్లిలో ఎండిన పొలాల సందర్శన.



పాలేరు మార్చి 31 (వుదయం ప్రతినిధి):రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి నేలకొండపల్లిలో ఎండిన పంట పొలాలను సందర్శించారు,
పరిశీలించారు.ఎండిన పంట పొలాలను సందర్శించి రైతన్నల ఆత్మస్థైర్యాన్ని మరింత పెంపొందించాలని,అండగా ఉంటామని భరోసానివ్వాల్సిందిగా పార్టీ ఆదేశాల మేరకు వారు నేలకొండపల్లిలో పర్యటించారు.ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని పూర్తిగా ఎండిపోయిన వరి పంటపొలాలను వారు సందర్శించారు, పరిశీలించారు,రైతులతో మాట్లాడి ప్రభుత్వంతో పోరాడి ఎకరాకు 10వేల చొప్పున నష్టపరిహారం ఇప్పిస్తామని ధైర్యంగా ఉండాలని చెప్పారు.

# చిగురువాడలో వైసీపీ గుడ్ బై చెప్పిన నేతలు.

### – టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ వర్గం.



తిరుపతి జిల్లా, చంద్రగిరి,మార్చి31(వుదయం ప్రతినిధి): తిరుపతి రూరల్ మండలం, చిగురువాడ గ్రామపంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి ఆయన వర్గీయులు 15 మంది వైసీపీ పార్టీని వీడారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం పార్టీ సమావేశంలో చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పసుపు కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
గత ఐదేళ్లుగా పులివర్తి నాని, ఆయన కుటుంబ సభ్యులు ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నారని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు.ఆయన పోరాట స్ఫూర్తితోనే పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. చంద్రగిరిలో నాని గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని వారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వి.శివ యాదవ్, యస్. రఫీ, వి.యశ్వంత్, వి.సాయి, కె.రుద్రయ్య, టి.వెంకటేష్, పి.రఘు, యస్.షబీర్, యం.చెంచు రామయ్య, యస్. అబ్దుల్ రహమాన్, విబియస్ యాదవ్, వి.నాగరాజు, వి.నవీన్, వి.భాస్కర్ తదితరులు ఉన్నారు.

## బెల్లంకొండ దిలీప్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం మార్చి 31)వుదయం ప్రతినిధి):ఖమ్మం నగర యువజన నాయకుడు బెల్లంకొండ దిలీప్ తండ్రి బెల్లంకొండ వెంకన్న ఇటీవలే మృతి చెందాడు.
ఆదివారం నగరంలోని త్రీ టౌన్ పి ఎస్ ఆర్ రోడ్ నందు దిలీప్ నివాసంకు వెళ్లి వారి కుటుంబాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు.
అనంతరం బెల్లంకొండ వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సరిపుడి రమాదేవి సతీష్ నివాసంలో జరిగిన ఉప్పలమ్మ కార్యక్రమానికి మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెంట తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట న్యూరో సెంటర్,మరియు న్యూరో లాబ్ ను ప్రారంభించిన యం. ఎల్ ఏ. మాధవరెడ్డి



చెన్నరావుపేట ,మార్చి 31(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లో అన్ని సౌకర్యాల తో నెక్కొండ రోడ్ లో నిర్మిత మయిన నర్సంపేట న్యూరో సెంటర్ ను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారం బించారు.ఇక్కడ న్యురో సమస్యలతో అనేక మంది ఇబ్బందిపడి దూరం లో ఉన్న వరంగల్,హనుమకొండ కి వెళ్ళే వారని ప్రస్తుతం అనుభవం ఉన్న యువ న్యూరో డి.యం అమృత్ రెడ్డి అందుబాటులో వుంటారని నర్సంపేట డివిజన్ ప్రజలు వీరి సేవలు సద్వినియోగం చేసుకుని న్యూరో సమస్యల నుండి ఉపశమనం పొందాలని అన్నారు.వారి తో పాటు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజా రాం,ప్రధాన కార్యదర్శి జయుడు, డా.మనోజ్ లాల్, డా.మోహన్ రావు, డా.కాసర్ల తిరుపతి రెడ్డి వైద్యులు ఆంద్రూ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి డా.కట్కూరి రామ కృష్ణ రెడ్డి రెడ్డి సంగం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జై పాల్ రెడ్డి,కామిడి సతీష్ రెడ్డి ఉపేందర్ రావు,ఎర్ర యాకూబ్ రెడ్డి,కౌన్సిలర్ కీర్తి,కంది గోపాల్ రెడ్డి, ఎర్ర జగన్ మోహన్ రెడ్డి,మాడుగుల పాపి రెడ్డి,నల్ల రాజి రెడ్డి,అమృత్ రెడ్డి తల్లి దండ్రులు వెంకట్ రెడ్డి,పుష్ప లీల,సోదరుడు అచ్యుత్ రెడ్డి,గాయత్రి,రావుల సురేందర్ రెడ్డి,ఎదునోతులశోబా రంగా రెడ్డి, కిషన్ రెడ్డి,జై హింద్ రెడ్డి,కోమండ్ల గోపాల్ రెడ్డి ,చందు పట్ల వెంకట్ రాం రెడ్డి, టెక్నీషియన్ ఓంకార్,రఘు, పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫైనాన్స్ నెంబర్ మాలోత్ నెహ్రూ నాయక్ పర్యటన

### –ఘనంగా సన్మానించిన డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్





మహబూబాబాద్ డోర్నకల్ /,మార్చి 31(వుదయం ప్రతినిధి): డోర్నకల్ పట్టణంలో రాష్ట్ర ఫైనాన్స్ నెంబర్ మాలోత్ నెహ్రూ నాయక్ పర్యటించారు ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గాయపడిన హరికృష్ణ ను పరామర్శించారు.. డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్ సతీమణి ఆర్ట్ బైపాస్ సర్జరీ కావడంతో కాలా జ్యోతి జైన్ పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.. మొదటిసారిగా స్టేట్ ఫైనాన్స్ నెంబర్ గా రావడంతో నెహ్రూ నాయక్ మాజీ మార్కెట్ డైరెక్టర్ కాలా సుమేర్ జైన్, మాజీ సర్పంచ్ మదా శ్రీనివాస్, సాలువతో సత్కరించారు.. అనంతరం పవిత్ర రంజాన్ సందర్భంగా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు.. కూరగాయల మార్కెట్లో చిరు వ్యాపారులతో ముచ్చటించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగదీష్ ఆదివాసీ నాయకులు లాలు నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంత ఉపేందర్ సీనియర్ నాయకులు దేవ్ సింగ్ నాయక్ తారాచందు ప్రముఖ వ్యాపారవేత్త వాడు కౌన్సిలర్ శీలం శీను యడమకంటి రవి మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా లాయర్ రవీందర్ కాలా ఆకాష్ జైన్ కొత్త యాకయ్య అక్షయ్ జెన్ ఉజ్వల్ బాదల్ ఆనంద్ కుమార్ జైన్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్వయ రమేష్ నాయక్ దాసరి నాని భగవత్ కిషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు

## ఇంటి పన్ను వడ్డీ పై రాయితీకి నేటితో గడువు ముగింపు.



ఖమ్మం, మార్చి 31 (వుదయం ప్రతినిధి):ఇంటి పన్ను వడ్డీపై రాయితీకి నేటితో గడువు ముగియనుందని, ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకనూ ఇంటి పన్ను కట్టాల్సిన వాళ్ళు ఉంటే నేటి (ఆదివారం) ఉదయం ఏడు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నగర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన కౌంటర్లలో బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్ లోను ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని ఖమ్మం నగరం ప్రజలందరూ ఉపయోగించుకొని ఇంటి పన్ను చెల్లించాలని కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బెల్లంపల్లి సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థి కి ప్రీమియర్ సిఓఈలో సీటు.

### -రెండు దశల్లో జరిగిన ప్రవేశ పరీక్షలో పోటీని నెగ్గి సత్తా చాటిన విద్యార్థి.



బెల్లంపల్లి, మార్చి31 (వుదయం ప్రతినిధి)సెయింట్ మేరీ పాఠశాల బెల్లంపల్లి విద్యార్థి ప్రథం పాండే కీ ప్రతిష్టాత్మకమైన సిఓఈ లో సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ జిన్ని కొరియన్ తెలిపారు.సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ)లలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ అడ్మీషన్స్ కోసం రెండు దశల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను సంస్థ శనివారం విడుదల చేసింది.ఈ ఫలితాల్లో సెయింట్ మెర్రీ బెల్లంపల్లి విద్యార్థి విజయ దుందుభీ మోగించారు.ఏకంగా జనరల్ క్యటగిరిలో సీటు సాధించి తమ సత్తాను చాటారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రీమియర్(స్టేట్)సిఓఈ లైన షేక్ పేట సిఓఈలో అడ్మిషన్లకై విడుదలచేసిన ఫలితాల్లో సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు.తీవ్రమైన పోటీని నెగ్గుకొని సీటు సాధించి తమ సత్తా చాటడం అభినందనీయమని ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అభినందించారు.

# కామ్రేడ్ కిరణ్ అన్న ఆశయాల కొనసాగిద్దాం



సత్తుపల్లి మార్చి 31 (వుదయం ప్రతినిధి)::తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు మరియు ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్.. రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ కిరణ్ అన్న చిత్రపటానికి పూలతో నివాళులర్పించి. జోహార్లు తెలియజేశారు. ఐ ఎఫ్ టి యు అంజనాపురం శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు డి శ్రీనివాసరావు తెలంగాణ ప్రోగ్రెస్ యు ఆటో అండ్ మోటార్ వర్కర్ స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కె లాల్ మియా రవి నాగ బాల ఉపేందర్ రామారావు కాజా మియా సతీష్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## రెడ్డి కార్పొరేషన్ కి నిధులు కేటాయించాలి



చెన్నరావుపేట ,మార్చి 31(వుదయం ప్రతినిధి): రాష్ట్ర రెడ్డి సంగం అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ మంత్రి మండలి లో నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట రెడ్డి సంక్షేమ సంఘం.కార్యాలయం లో జరిగిన సమావేశంలో అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించిగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రెడ్డి సంగం అధ్యక్షులు గోపు జై పాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి మంత్రి మండలి కి,శాసన సభ్యులకి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు చేశారు.తక్షణమే రెడ్డి కార్పొరేషన్ కు రూ .5000 కోట్ల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నిరుపేద రెడ్ల సంక్షేమం కోసం ఉద్యమం చేసిన నర్సంపేట రెడ్డి సంక్షేమ పరపతి సంగాల కృషి ఎనలేనిది అని రెడ్లగడ్డ అయిన నర్సంపేట పట్టణం లో రాజా బహదూర్ వెంకట్ రాం రెడ్డి విగ్రహ ప్రతిష్టాపన కు సభ్యులు అందరూ తీర్మానం చేశారు.ఈ కార్యక్రమం లో రెడ్డి సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, కో ఆర్డినేటర్ మాడుగుల పాపి రెడ్డి,పరపతి సంఘాల అధ్యక్షులు యెర్ర యాకూబ్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు డా.ఆంద్రూ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి,ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, మోతే జై పాల్ రెడ్డి,నల్ల రాజి రెడ్డి,చాడ జై హింద్ రెడ్డి, ముది గంటి వెంకట్ రెడ్డి,తాటి పల్లి గణపతి రెడ్డి,బొమ్మి నేని కేశవ రెడ్డి పాల్గొన్నారు.

# బోడ్రాయి పూజించిన వెన్నారం గ్రామ రైతులు



మహబూబాబాద్ డోర్నకల్ /వుదయం ప్రతినిధి డోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలో ఈరోజు పదార్థుల పండుగ సందర్భంగా ఈరోజు ముత్యాలమ్మ తల్లి కట్ట మైసమ్మ తల్లి బొడ్రాయి గడి మైసమ్మ తల్లి జల బిందెలు బోనాలు ప్రత్యక్షంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు రైతులు పాడిపంట చల్లగా ఉండాలని తల్లిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద రైతులు యల్లాపల్లి ఆంజనేయులు శెట్టి లక్ష్మణ్ రావు సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న మాజీ సర్పంచ్ వెంకన్న తాళ్లాపల్లి రాము వనం రమేష్ నాగుబడి భాస్కరరావు సీనియర్ జర్నలిస్ట్ శెట్టి రజినీకాంత్ నల్ల మాస శీను చింతల కృష్ణమూర్తి బోయినపల్లి బిక్షం శాతరాజు పెళ్లి శీను వెంకన్న బిక్షం మల్లయ్య మడేటి పార్టీ వెంకన్న కొక్కిరేణి నాగేశ్వరరావు రాగిపాటి కృష్ణ చింతల వాసాయ దామోదర్ ఆవుల సీతయ్య తేరాల వెంకన్న శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు

జనగామ, మార్చి (ఎ.ఎం.ఎస్): ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లోని సెర్ఫ్ స్వయం సహాయక సంఘాలకు 2023–24 ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెలలకు సంబంధించిన బ్యాంకు లింకేజీ రుణాలు శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి విడుదల చేశారు. ఈ మేరకు సెర్ఫ్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 36, 545 సంఘాలకు గత నాలుగు నెలకు సంబంధించిన రూ: 37. 65 కోట్లు విడుదలయ్యాయి. దీంతో సంఘాలకు వడ్డీ భారం తగ్గనుంది.

# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం.

–వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజలకు మరింత చేరువైంది.

– తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



ఖమ్మం మార్చి 31 (వుదయం ప్రతినిధి):వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణ ప్రజల ఆధార అభిమానాలు చూరగొన్నదని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కర్మన్ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో జరిగినది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి , రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రామ్ రెడ్డి రాంరెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో తుక్కుగూడలో నిర్వహించిన సోనియా గాంధీ సభతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అదే తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి మోడల్ దేశమంతటికి ఆదర్శం గా నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా అమలు కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన నీతి నియమాలతో ముందుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి లో సమావేశాలు నిర్వహించాలన్నారు. సమన్వయం లోపాలు లేకుండా కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ద్వారా పార్లమెంట్ పరిధిలో ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమగ్ర అభివృద్ధి జరుతుందన్నారు. మూసీని ప్రక్షాళన, సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ను సుసంపన్న రాష్ట్రం గా తీర్చదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

మధుయాష్కి మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గ పాలన.. వంద రోజుల ప్రజాపాలన తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్తుందన్నారు. ఎల్. బి. నగర్ నియోజకవర్గం లో ప్రజా సమస్య లను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన ఆస్తులు, చేసిన కబ్జాలను కాపాడుకోవటం కోసం మళ్ళీ కాంగ్రెస్ లోకి రావాలని ప్రయత్నిస్తున్నాడని, ఆయన్ను కాంగ్రెస్ లోకి రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. మల్కాజిగిరి లో ఎంపీగా గెలిపించి ప్రజలు ఇచ్చిన ఆత్మస్థైర్యం తో రేవంత్ రెడ్డి సీఎం వరకు ఎదిగారని పేర్కొన్నారు. కార్యకర్తలు అంతా పట్టుదలతో పని చేసి పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే నియోజకవర్గం లోని ప్రజా సమస్య లు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రధానంగా వరద నీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. ఇల్లు లేని వారికి కూడా త్వరలో ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని పేర్కొన్నారు . తమ కుటుంబం సేవలు ఉమ్మడి రంగారెడ్డిజిల్లా అంతా ఉన్నాయన్నారు. పట్నం మహేందర్ రెడ్డి రెండుసార్లు జిల్లా మంత్రిగా పనిచేసే ఎల్బీనగర్ నియోజకవర్గం తన సేవలందించారనిపేర్కొన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మర్రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు లింగాల నాగేశ్వరరావు గారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు , మధు యాస్కి గౌడ్ గారి సమక్షంలో సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, టిపిసిసి ప్రతినిధులు గజ్జి భాస్కర్ యాదవ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి,కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ , సామ రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్, మల్లారపు శాలిని, ప్రేమ్నాథ్ గౌడ్, ఉమా శ్రీనివాస్, నాయకులు జిట్టా సురేందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, ఆయా డివిజన్ల అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సదాశివుడు, బుద్ధ సత్యనారాయణ, వేణుగోపాల్, సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మల్లారపు శ్రీనివాస్, మంజుల తదితర నాయకులు హాజరయ్యారు.వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణ ప్రజల ఆధార అభిమానాలు చురగొన్నదని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కర్మన్ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో జరిగినది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి , రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రామ్ రెడ్డి రాంరెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో తుక్కుగూడలో నిర్వహించిన సోనియా గాంధీ సభతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అదే తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి మోడల్ దేశమంతటికి ఆదర్శం గా నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా అమలు కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన నీతి నియమాలతో ముందుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి లో సమావేశాలు నిర్వహించాలన్నారు. సమన్వయం లోపాలు లేకుండా కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ద్వారా పార్లమెంట్ పరిధిలో ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమగ్ర అభివృద్ధి జరుతుందన్నారు. మూసీని ప్రక్షాళన, సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ను సుసంపన్న రాష్ట్రం గా తీర్చదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మధుయాస్కి మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గ పాలన.. వంద రోజుల ప్రజాపాలన తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్తుందన్నారు. ఎల్. బి. నగర్ నియోజకవర్గం లో ప్రజా సమస్య లను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన ఆస్తులు, చేసిన కబ్జాలను కాపాడుకోవటం కోసం మళ్ళీ కాంగ్రెస్ లోకి రావాలని ప్రయత్నిస్తున్నాడని, ఆయన్ను కాంగ్రెస్ లోకి రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. మల్కాజిగిరి లో ఎంపీగా గెలిపించి ప్రజలు ఇచ్చిన ఆత్మస్థైర్యం తో రేవంత్ రెడ్డి సీఎం వరకు ఎదిగారని పేర్కొన్నారు. కార్యకర్తలు అంతా పట్టుదలతో పని చేసి పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే నియోజకవర్గం లోని ప్రజా సమస్య లు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రధానంగా వరద నీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. ఇల్లు లేని వారికి కూడా త్వరలో ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని పేర్కొన్నారు . తమ కుటుంబం సేవలు ఉమ్మడి రంగారెడ్డిజిల్లా అంతా ఉన్నాయన్నారు. పట్నం మహేందర్ రెడ్డి రెండుసార్లు జిల్లా మంత్రిగా పనిచేసి ఎల్బీనగర్ నియోజకవర్గం తన సేవలందించారనిపేర్కొన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మర్రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు లింగాల నాగేశ్వరరావు మంత్రి తుమ్మల నాగేశ్వరావు , మధు యాస్కి గౌడ్ సమక్షంలో సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, టిపిసిసి ప్రతినిధులు గజ్జి భాస్కర్ యాదవ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి,కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ , సామ రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్, మల్లారపు శాలిని, ప్రేమ్నాథ్ గౌడ్, ఉమా శ్రీనివాస్, నాయకులు జిట్టా సురేందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, ఆయా డివిజన్ల అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సదాశివుడు, బుద్ధ సత్యనారాయణ, వేణుగోపాల్, సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మల్లారపు శ్రీనివాస్, మంజుల తదితర నాయకులు హాజరయ్యారు.

# అనారోగ్య 'టెకీ'లు

కడుపులో చల్ల కదలకుండా కూర్చుని పని చేసుకునే ఉద్యోగం దొరికితే బాగుండునని అనుకునేవారు చాలా మందే ఉంటారు. ఐటి ఉద్యోగాలు ఈ కోవకే చెందుతాయనే దురభిప్రాయం చాలా మందిలో ఉన్నమాట నిజం. హాయిగా ఎసి నీడన కంప్యూటర్ ముందు కాళ్లు జాపుకుని కూర్చుని పని చేసుకునే వీలున్న ఐటి ఉద్యోగాలు తమ పిల్లలకు రావాలని కోరుకునే తల్లిదండ్రులు కూడా లేకపోలేదు. అయితే కదలకుండా గంటల తరబడి కుర్చీలను అంటిపెట్టుకుని కూర్చునే ఉద్యోగుల్లో పలు రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయంటూ వైద్యులు అడపాదడపా హెచ్చరిస్తూ ఉండటం కద్దు.ఐటి ఉద్యోగుల విషయానికొస్తే, పని గంటలతో పాటు పని ఒత్తిడీ ఎక్కువే. వీటిని అధిగమించేందుకు కొందరు జంక్ ఫుడ్, సిగరెట్లు, మద్యపానానికి అలవాటు పడుతున్నారు. ఇవి అనారోగ్య సమస్యలను మరింత పెంచుతున్నాయి. తాజాగా ఐటి ఉద్యోగుల ఆరోగ్య స్థితిగతులపై హెచ్.సి.ఎల్. హెల్త్ కేర్ సంస్థ చేపట్టిన విస్తృత అధ్యయనంలో ఆందోళన కలిగించే పలు అంశాలు బయటపడ్డాయి. ఈ హెల్త్ కేర్ సంస్థ దేశవ్యాప్తంగా 25 –40 ఏళ్ల మధ్య వయసున్న 56 వేల మంది ఐటి ఉద్యోగులపై వారి పని ప్రదేశాల వద్దే వైద్యుల సమక్షంలో పరీక్షలు నిర్వహించింది. ప్రీ డయాబెటీస్, డయాబెటీస్, ఊబకాయం, రక్తపోటు, రక్తహీనత, హైపోథైరాయిడిజమ్, అధిక కొవ్వు, ప్రీ హైపర్ టెన్షన్– ఇలా ఎనిమిది అంశాలపై నిర్వహించిన వైద్య పరీక్షల్లో కేవలం 23 శాతం మందిలో మాత్రమే ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవట.మిగిలినవారిలో ప్రతి ఒక్కరూ ఒకటి, అంతకుమించిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తేలింది. కేవలం కూర్చుని పని చేయడం మాత్రమే కాదు, ఏ భంగిమలో కూర్చుంటున్నారనేది కూడా ముఖ్యమే. కూర్చునే రీతిలో కూర్చోకపోవడం వల్ల వెన్నెముక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐటి ఉద్యోగుల్లో తలనొప్పి, కంటి సమస్యలు కూడా ఎక్కువే. ఎక్కువ సేపు కంప్యూటర్ ముందే గడిపేవారు కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ (సివిసి) అనే సమస్యతో సతమతమవుతున్నట్లు గతంలోనూ ఓ సర్వే తేల్చి చెప్పింది. కార్పొరేట్ వ్యవస్థలలో పని చేసే ఉద్యోగులలో పెరుగుతున్న అనారోగ్య సమస్యలను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా హెచ్.సి.ఎల్. సంస్థ ఈ అధ్యయనం చేపట్టడం అభినందనీయం. లక్షల్లో జీతం పొందే ఐటి ఉద్యోగులపై పని భారం, ఒత్తిడి విపరీతంగా ఉంటుందన్నది కాదనలేని సత్యం.

గంటల కొద్దీ కూర్చుని పని చేస్తేనే తప్ప టార్గెట్లు పూర్తి కావు. రోజంతా పని చేసి అలసిసొలసిపోయే ఉద్యోగులకు వ్యాయామం చేసే ఓపిక, శ్రద్ధ ఉండటం లేదు. ఐటి ఉద్యోగాలు చేసే భార్యాభర్తలు భిన్నమైన పని వేళల కారణంగా సంసార సుఖానికి దూరమవుతున్నారనే విషయం తెలిసిందే. కాగా రోజంతా కంప్యూటర్తో సహజీవనం చేసే ఉద్యోగులలో సంతానలేమి సమస్య ఎక్కువగా కనిపిస్తోందని హెచ్.సి.ఎల్. అధ్యయనంలో తేలడం కలవరపెట్టే అంశం. పాతికేళ్ల వయసుకే ఐటి ఉద్యోగులు అనారోగ్యం బారిన పడుతుండగా, 40 ఏళ్లు దాటిన వారిపై వివిధ రకాల రోగాలు ముప్పేట దాడి చేస్తున్నాయట. కేవలం ఐటి ఉద్యోగులే కాదు, యాంత్రిక జీవన శైలికి, రివర్స్ టైమ్లో పనిచేయడానికి అలవాటు పడిన ఉద్యోగులలో అధిక శాతం మంది ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ, చిన్న వయసులోనే తమ ప్రాణాలకు ముప్పు కొనితెచ్చుకుంటున్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు ఊరకనే చెప్పలేదు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు చదువుసంధ్యలు, ఆస్తిపాస్తులు ఎన్ని ఉన్నా, ఆరోగ్యం లేకపోతే అవన్నీ వృథాయే. పని వేళల్లో ప్రతి గంటకు ఐదు నిమిషాల సేపు లేచి నాలుగు అడుగులు వేయడం తప్పనిసరంటూ వైద్యులు చేసే హెచ్చరికలను పెడచెవిన పెడుతున్న ఉద్యోగులే ఎక్కువ మంది. పని ఒత్తిడిలో ఏం తింటున్నామనే విషయాన్ని కూడా వారు పట్టించుకోవడం లేదు. ఆ సమయానికి ఏది దొరికితే అది తినడం, జంక్ ఫుడ్ వైపు మొగ్గుచూపడం ఐటి ఉద్యోగులలో ఎక్కువగా కనిపించే దుర్లక్షణం. పని భారం ఎంత ఉన్నప్పటికీ దైనందిన జీవితంలో వ్యాయామానికి కొంత సమయం కేటాయించుకోవడం ముఖ్యం. ధూమ, మద్యపానాలకూ, జంక్ ఫుడ్కు దూరంగా ఉండటమూ తప్పనిసరి. తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల అనారోగ్య సమస్యలను మొగ్గదశలోనే తుంచివేసే అవకాశం ఉంటుంది. సంపాదనలో పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వివేకవంతుల లక్షణం కాదనే విషయాన్ని గుర్తించి మసలుకున్నప్పుడే ఉద్యోగులలోనూ, వారి కుటుంబాలలోనూ సుఖసంతోషాలు వెల్లివిరిసేది!

# కన్నుల పండుగగా ఉగ్రనారసింహ స్వామి వారి పుష్ప యాగం

–శ్రీ వెంకటేశ్వర స్వామి వారిఏకాంత ఉత్సవం





ధర్మపురి మార్చి 31 (వుదయం విలేకరి): ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉగ్ర నరసింహ స్వామి వారి పుష్ప యాగం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఏకంతో త్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి ఏకాంత ఉత్సవాల సందర్భంగా వివిధ రకాల పుష్పాల తో స్వామివారి మూలవిరాట్టును అలంకరింప చేశారు.రాత్రి ప్రారంభ మై అర్ధరాత్రి వరకు కొనసాగిన ఏకాంత ఉత్సవాలలో ముందుగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి గరుడ స్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మంత్రోచ్చారణల సంగీత నృత్యాలతో బోయితో ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేశారు.అనంతరం కార్యనిర్వహ ణాధికారి సంకటాల. శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు. రవీందర్ ఆధ్వర్యంలో యజ్ఞచా ర్యులు కందాలై.పురు షోత్త మాచార్యుల నేతృత్వంలో ముఖ్య అర్చకులు నంబి. శ్రీనివాసాచా ర్యులు,నెరేళ్ల. శ్రీనివాసాచార్యులు, నంబి నరసింహమూర్తి వేదపండి తులు బొజ్జ రమేష్ శర్మ ముత్యాల శర్మ, సంతోష్ శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ రుత్వికులు ఆలయ ప్రాంగణం లో సర్వాంగ సుందరంగా అలంక రించి న కల్యాణ మండపంలోని ఉయ్యాలలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారినిపవళింపు గావించి సాంప్రదాయ రీతిలో ఏకాంత ఉత్సవాలు నిర్వహించారు అనంతరం పవళింపుసేవ నీరాజనం ప్రసాద వితరణ గావించారు.

ఘనంగా ఉగ్ర నరసింహ స్వామి పుష్పయాగం

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేద పండితుల,అర్చకులు ఆధ్వర్యంలో ఉగ్ర నరసింహ స్వామి నాగవెల్లి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పుష్పాలతో అలంకరించిన పీఠం పై స్వామి వారిని ఆశీనులను చేసి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ఆల్వాల్ శ్రీనివాస్,ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ...



అచ్చంపేట2024 మార్చి31 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కరపత్రం అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశికృష్ణ విడుదల చేయడం జరిగింది. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అచ్చంపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ రామనాథం, సీనియర్ నాయకులు బిసమల ఆనంద్, అంతటి పరమేశ్వర్, మల్లేష్, విజయ్, పాండు, మోతే, రాజు, పర్వతాలు, మల్లేష్, వెంకటయ్య, జగతయ్య, రవి, నారాయణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువ నీటిని వదలండి

**-రైతులను ఆదుకోండి**

**-జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): కథలాపూర్ మండలం భూషణ్ రావు గ్రామంలో వరద కాలువపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న గూగుల్ బన్సీ నాయక్ బైరా నరేష్ కొండ ఆంజనేయులు సూరినేని నర్సింగారావు కారంగుల రాజు కూన ప్రవీణ్ అనే రైతుల వరి పంటలను ఆదివారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ దామ వసంత పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ వరద కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు గూగుల్లో బన్సీ నాయక్ అనే రైతును ఆమె పలకరించగా తాను కౌలుకు తీసుకొని ఐదు ఎకరాల వరకు సాగు చేస్తున్నమే తనతో పాటు ఈ ప్రాంతంలో రైతులు ఆఖరి తడి నీరు అందక పెద్ద మొత్తంలో వరి పంట ఎండిపోతున్నాయని విలపించారు గత ప్రభుత్వం రైతుల కోసం ఎంతో కృషి చేసిందని అందులో భాగంగా ప్రతి పంటకు అలాగే ప్రతి రైతు పొలానికి నీటిని అందించాలని ఉద్దేశంతో మేడిగడ్డ నుండి రివర్స్ పంపింగ్ ద్వారా ఎత్తిపోతల పంపిణీ కార్యక్రమాన్ని కెసిఆర్ ప్రభుత్వం రూపొందించి రైతులకు నీటిని అందించిందని తెలిపారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సోది ఉంటే మల్యాల పంప్ హౌస్ నుండి నీటిని ఎత్తిపోసే వరద కాలువ మీద ఆధారపడ్డ రైతులకు మేలు జరుగుతుందన్నారు కావాలనే గత కెసిఆర్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని తెలిపారు అందుచేతనే యుద్ధ ప్రాతిపదికన వరద కాలువ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని లేదంటే రైతు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉత్పన్నమవుతుందనీ దావ వసంత హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల జడ్పిటిసి సభ్యులు నాగ భూమయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమా దేవేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్దినేని నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ కళ్యాణ శంకర్ ఏ జీబీ మహేందర్ కోలి నరేందర్ రెడ్డి పానుగంటి తిరుజాని సిరికొండ పాక్స్ వైస్ చైర్మన్ బత్తుల నరేష్ గంగం గంగారెడ్డి నర్సయ్య వన్నెల రాజం తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల మ్యాంగో అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

**-అధ్యక్ష కార్యదర్శులుగా అజీమ్**

**-ఉరుమడ్ల శ్రీనివాస్**

కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణ మ్యాంగో యూనియన్ సమావేశం ఆదివారం పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించారు ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా రెండవసారి అజీమ్ ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ ను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈసందర్బంగా అధ్యక్ష





కార్యదర్శులు అజీమ్ ఉరుమడ్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ మ్యాంగో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా లక్షల రూపాయలు ప్రభుత్వానికి టాక్స్ రూపంలో ఆదాయం సమకూర్తున్నామని అనేక ఒడిదుడుకుల మధ్య లాభనష్టాలను ఎదుర్కొని ప్రభుత్వ ఆదాయానికి ఏమాత్రం ఆటంకం కలగకుండా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు మ్యాంగో అసోసియేషన్ లైసెన్స్ దారుల కోసం ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి అరు గుంటల స్థలం కేటాయించాలని అనేకమార్లు నాయకులకు అధికారులకు మెమోరాండం సమర్పించి మా సమస్యలు తెలియజేశామని పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ ఆదాయమే ధ్యేయంగా ఇతర రాష్ట్రాల మామిడి కొనుగోలు దారులచే టాక్స్ లు కట్టించి వ్యవసాయ మార్కెట్ కమిటీకి ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నామని ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్న మాకు స్థలం కేటాయించాలని మ్యాంగో యూనియన్ నాయకులు అధికారులను నాయకులను కోరారు త్వరలోనే సంబంధిత అధికారులను కలుస్తామని గతంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మామిడి కాయ లైసెన్స్ దారులకు స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల మ్యాంగో యూనియన్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు మ్యాంగో యూనియన్ ఉపాధ్యక్షులుగా వెంకట్ రెడ్డి శ్రీనివాన్ కోశాధికారిగా అబ్దుల్ రెహమాన్ లను ఎన్నుకున్నట్లు మ్యాంగో యూనియన్ అసోసియేషన్ నాయకులు ఎడ్ల రమేష్ కలాల భూమ సాయిలు ఇసాక్ జాగిలం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల ప్రభుత్వ ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయుటకు దరఖాస్తుల ఆహ్వానం



ఖమ్మం, మార్చి 31 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను భర్తీ చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ప్రొఫెసర్లు - 6, అసోసియేట్ ప్రొఫెసర్లు - 13, అసిస్టెంట్ ప్రొఫెసర్లు - 6, సీనియర్ రెసిడెంట్ - 18 లు ఉన్నట్లు ఆయన అన్నారు. ఇట్టి ఖాళీలను వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన ఎంపిక చేయబడతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఏప్రిల్ 3 న ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉదయం 10.00 గంటల నుండి వాక్ ఇన్ ఇంటర్వ్యూ లు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. ఖాళీలు, ఇతర వివరాలు కళాశాల వెబ్ సైట్ www.gmckhammam.gov జిల్లా వెబ్ సైట్ https:khammam.telengana.gov.in నందు పొందుపర్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్, ఆఫ్ లైన్ లోనూ స్వీకరిస్తారని ఆయన అన్నారు. దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూ ద్వారా జిల్లా సెలక్షన్ కమిటీ నేతృత్వంలో ఎంపిక చేసి, నియామకపు పత్రాలను అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ట్రేటా నూతన అధ్యక్షులుగా శంకర్ నియామకం





కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ కోరుట్ల శాఖ నూతన అధ్యక్షులుగా ఎన్ శంకర్ ఎన్నికయ్యారు గౌరవాధ్యక్షులుగా మేడి కిషన్ ప్రధాన కార్యదర్శిగా వై రాజేశ్వర్ రావు ఆర్థిక కార్యదర్శిగా జి కాంతారావు ఉపాధ్యక్షులుగా ఎం నర్సయ్య ఎస్ వెంకటేశ్వర్లు అదనపు కార్యదర్శిగా టీ లక్ష్మీనారాయణ సహార్యదర్శులుగా జి రామచంద్రం ఎంఏ వాహీద్ ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా జి రాజేంద్రప్రసాద్ బి వేణుగోపాల్ జి నాగరాజు ఎండి అక్బర్ వాలి ఎమ్మెస్ మూర్తి వి మురళి ఆడిటర్స్ గా ఎం రవీందర్ బి ఆంజనేయులు ముఖ్య సలహాదారుగా రుద్ర మాణిక్యం ఎన్నికయ్యారు

# వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**-ఆర్యవైశ్య నేతలు.**

**-పట్టబద్రులు ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



జగిత్యాల మార్చి 31 (వుదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్యులు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు ప్రశ్నించే గొంతుక పేద ప్రజల మేలుకోరే నాయకులు రాయే ముందు జీవన్ రెడ్డిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకునే బాధ్యత మన అందరి మీద ఉందని జువ్వాడి నర్సింగరావు అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశామని జువ్వాడి నర్సింగరావు తెలిపారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జువ్వాడి నర్సింగరావు అన్నారు ఈ సమావేశంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆర్యవైశ్య నేతలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో చెత్త వసూళ్లు

**-ఇంటిపన్ను కన్న చెత్త పన్నే ఎక్కువ**




గద్వాల మార్చి 31 (వుదయం ప్రతినిధి): గద్వాల పట్టణంలో చెత్తపై ప్రతి ఇంటికి నెలకు రూ.60 చొప్పున చెత్త పన్ను వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోయారు. పట్టణాల్లో ప్రయోగాత్మక మంటూనే ప్రజలందరిని పిండేస్తున్నారు.
మీ కోసమే అంటూ గప్పాలు పరిశుభ్రత పేరిట పన్నుల విన్యాసం చేస్తున్నారు. మహిళలు ఛీకొడుతున్నా బేఖాతర్ చేసి వసూళ్లకే మొగ్గు చూపుతున్నారు. చెత్త సేకరణ కాంట్రాక్టర్ కి శానిటరీ సిబ్బందికి ఇంటింటా మహిళల నుంచి చీవాట్లు తప్పడం లేదు. పట్టణంలో దాదాపు 30 వేల ఇండ్లు ఈ చెత్త వసూళ్లతో మున్సిపాలిటీకి నెల ఆదాయం 18లక్షలు అదనంగా వస్తుందని తెలిపారు. బీద ప్రజలపై అదనపు భారం పడుతుందని తెలిసిన పాలకవర్గం ఏమి పట్టనట్టున్నట్లు వ్యవహరిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# బిజెపి నాయకుల సమావేశం కు హాజరైన


**-ఎమ్ పి అభ్యర్థి భరత్ ప్రసాద్,**


**-జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి**



గద్వాల మార్చి 31(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కార్యాలయం లో గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంనికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి ఎమ్ పి.అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ హాజరైనారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి మోడీ ప్రవేశపెట్టిన పథకాలు చేసిన అభివృద్ధి గురించి వివరించి బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కి ఓటు వేయించాలన్నారు.

# మందమర్రిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు





మందమర్రి, మార్చి 31 (వుదయం విలేకరి): మందమర్రి పట్టణంలో ఈస్టర్ వేడుకలను ఆదివారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి నుడే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. గుడ్ ఫ్రైడే రోజు సిలువ త్యాగ మరణం పొందిన మహోన్నతుడైన ఏసుక్రీస్తు మూడో రోజు ఆదివారం సజీవుడై లేచిన రోజే ఈస్టర్ పర్వదినమని సియస్ఐ చర్చి పాస్టర్ రెవ.జెర్మీయా అన్నారు. పట్టణంలోని మార్కెట్ ఏరియాలో గల సియస్ఐ చర్చి లో ఉదయం 4గంటలకు సిలువ వెలుగింపు కార్యక్రమాన్ని ఉమెన్స్ ప్రెసిడెంట్ సంధ్య అమ్మగారితో కలిసి, ఉమెన్స్ సెక్రెటరీ రీటారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవ.జెర్మీయా సందేశమిస్తూ పాపుల రక్షణార్థం ఏసుక్రీస్తు సిలువ మోసి తన రక్తాన్ని చిందించి ఈ లోకాన్ని శుద్ధి చేసేందుకు రక్షణగా నిలిచారన్నారు. ఏసుక్రీస్తు ముప్పైమూడున్నర ఏళ్ళు ఈ లోకంలో మనుషుల మధ్య జీవించి అనేక మహిమలు, అద్భుతాలు చేశారని గుర్తుచేశారు. ఈ వేడుకలు ప్రతి ఇంటిలో శాంతి సంతోషం వెల్లివిరియాలన్నారు. అనంతరం యువతి, యువకులు ప్రత్యేక పాటలు పాడారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జువ్వడి కృష్ణారావు





కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బద్దం శేఖర్ రెడ్డి మామ రేగుంట గ్రామానికి చెందిన నేరెళ్ల రాజారెడ్డి అనారోగ్యంతో శనివారం ఆత్మహత్య చేసుకోగా శవాన్ని మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో మాట్లాడి పంచనామా చేయించారు అంతకుముందు రేగుంట గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈపరామర్శ లో జువ్వాడి కృష్ణారావు తో పాటు బద్దం శేఖర్ రెడ్డి స్థానిక ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం ఇట్టడి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎద్దాపూర్ మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): కోరుట్ల మండలం పెద్దాపూర్ మల్లన్న స్వామి వారి జాతర మహోత్సవం తేదీ 31 3 2024 ఆదివారం



జరగగా జాతర మహోత్సవంలో పాల్గొని మల్లన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ మల్లన్న స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు

# ముధోల్: కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ




ముధోల్, మార్చ్31 (వుదయం ప్రతినిధి): నిర్మల్ జిల్లా కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీల్లో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో జరిగిన జిల్లా స్థాయి రెండో విడత కరాటే పోటీల్లో ముధోల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సరయూ, శ్రీనిధి ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. దీంతో ఉపాధ్యాయులు, స్థానికులు విద్యార్థులను అభినందించారు.

# బిజెపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**-నర్సంపేట వుదయం ప్రతినిధి మార్చి 31.**

**-నర్సంపేట నియోజకవర్గం**



నల్లబెల్లి మండలంలో మేడపల్లి గ్రామం లో నల్లబెల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బచ్చు వెంకన్న తల్లి బచ్చు సుకపాలమ్మ ఇటీవల మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్, బిజెపి నియోజకవర్గ నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి, మండల ఇంచార్జి మల్యాల వినయ్ కుమార్ గుప్తా, అధ్యక్షులు బొద్దురెడ్డి ప్రతాప్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురి రాజేందర్, మురికి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## చర్మానికి, జుట్టుకి కాఫీతో అద్భుత లాభాలు

మీరెప్పుడైనా కాఫీ మీ అందాన్ని మెరుగుపర్చటంలో అద్భుతాలు ఎలా చేస్తుందని ఆలోచించారా? అవును, ఈ అద్భుతమైన పదార్థం మీరు అందమైన చర్మం పొందటంలో స్క్రబ్,మాస్క్,నూనె మొదలైన రూపాల్లో సాయం చేస్తుంది.

కెఫీన్ మీ చర్మం, జుట్టు రూపాన్ని మెరుగుపర్చి వాటిని మరింత ఆరోగ్యవంతంగా మారుస్తుంది. నల్లమచ్చలు, ముదురురంగు, చర్మంపై ట్యాన్, జుట్టు ఊడిపోవటం, పాదాలపై పగుళ్ళు వంటివాటిని తగ్గించటంలో సాయపడుతుంది.

కాఫీ యాంటీ ఆక్సిడెంట్ గా చర్మాన్ని సాగనీయకుండా చేసి, ఫ్రీ రాడికల్స్ నుంచి దాన్ని రక్షిస్తుందని ముఖ్యంగా అందరికీ తెలుసు. జుట్టు ఊడిపోవటం తగ్గించి మీ జుట్టు కాంతివంతంగా,పొడవుగా పెరిగేలా చేస్తుంది. కాఫీ మీ చర్మాన్ని, జుట్టు కుదుళ్ళను ఎక్స్ ఫోలియేట్ చేసి మరింత ఆరోగ్యవంతంగా,శుభ్రంగా మారుస్తుంది.

చాలారకాల అందాల సమస్యలకి ఇది ఒకటే పరిష్కారంగా పనిచేస్తుంది. ఇక ఇంట్లోంచే మీ అందాన్ని మెరుగుపర్చుకోవచ్చంటే ఉత్సాహంగా ఉంది కదూ? చర్మానికి, జుట్టుకి కాఫీ లాభాలను ఇంట్లోనే సులభంగా ప్రయత్నించే విధానాలు ఇవిగో.

చర్మానికి, జుట్టుకి కాఫీతో అద్భుత లాభాలు

తల రుద్దుకోవటం కోసం

మొహాన్ని,శరీరాన్ని స్క్రబ్ చేసుకోవటం ముఖ్యమని మనందరికీ తెలుసు. కానీ మీ వెంట్రుకల కుదుళ్ళను ఆరోగ్యంగా, శుభ్రంగా ఉంచుకోటానికి తలను కూడా స్క్రబ్ చేసుకోవటం ముఖ్యమని మీకు తెలుసా? తలను రుద్దుకోవటం వలన అక్కడ పేరుకున్న చనిపోయిన చర్మకణాలు తొలగిపోతాయి.

మీరు చేయాల్సిందల్లా కొంచెం కాఫీ పొడిని రెగ్యులర్ గా వాడే ఏదో ఒక కండీషనర్ తో కలపండి. ఈ మిశ్రమాన్ని నెమ్మదిగా కుదుళ్ళకి పట్టించి కొన్ని నిమిషాలు వదిలేయండి. 20 నిమిషాలు అలా వదిలేసాక మైల్డ్ షాంపూతో కడిగేయండి. వారంకోసారి ఇలా చేసి ఆరోగ్యవంతమైన కుదుళ్ళను పొందండి.

జుట్టు రంగు కోసం

కాఫీ మీ జుట్టు రంగును పెంచటంలో చక్కగా పనిచేస్తుంది. ఇది మీ జుట్టును నల్లగా,కాంతివంతంగా మారుస్తుంది. ఇది సహజమైనది కాబట్టి ఏ సైడ్ ఎఫెక్టులు ఉండవు.

మొదటగా, కొంచెం కాఫీని తయారుచేసి, పక్కన చల్లబడనివ్వండి. ఇప్పుడు 1 చెంచా కాఫీ పౌడర్ ను 2 చెంచాల రెగ్యులర్ కండీషనర్ తో కలపండి.బాగా కలపండి. ఇందులో పెట్టిన కాఫీని పోసి బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని మాస్క్ లాగా కుదుళ్ళ నుంచి చివర్ల వరకూ పట్టించండి. గంటసేపు అలా వదిలేసి షవర్ క్యాప్ తో కవర్ చేయండి.

1 గంట తర్వాత మామూలు నీరుతో జుట్టును కడిగేయవచ్చు. మీకు మరింత ముదురు రంగు కావాలంటే,ఒక చెంచా కోకో పౌడర్ జతచేస్తే తేడా మీకే కన్పిస్తుంది.

జుట్టు పెరగటానికి

కాఫీ జుట్టు పెరిగేలా చేయటమేకాక, మృదువుగా,మెరిసేలా చేస్తుంది. ఈ సింపుల్ కాఫీ హెయిర్ మాస్క్ ఎలా తయారుచేయాలో ఇప్పుడు చూద్దాం.

1చెంచా కాఫీ పౌడర్ ను 2 చెంచాల ఆలివ్ నూనెతో కలిపి పేస్టులా తయారుచేయండి. దీన్ని మీ జుట్టుకి పట్టించి గుండ్రంగా నెమ్మదిగా మసాజ్ చేయండి. 15-30 నిమిషాలు ఆగండి. అరగంట తర్వాత మామూలు నీళ్ళతో మైల్డ్, సల్ఫేట్ లేని షాంపూతో కడిగేయండి. దీన్ని వారంకోసారి చేసి మెరుగైన ఫలితాలు చూడండి.

కొంచెం కాఫీని తయారుచేసి దాన్ని చల్లబడనివ్వండి. మీ జుట్టును షాంపూ తర్వాత, కండీషనర్ తర్వాత దీనిని పట్టించి కడిగితే మీ జుట్టు మెరుస్తూ,మృదువుగా కన్పిస్తుంది.

చర్మం కోసం

చర్మం కాంతివంతంగా మారటానికి

కాఫీ చర్మంపై చనిపోయిన కణాలను తొలగించి ఎక్స్ ఫోలియేట్ చేస్తుంది. మీరు ఇంటివద్దనే ప్రయత్నించదగ్గ కొన్ని కాఫీ ఫేస్ మాస్కులు ఇవిగో.



కాఫీ,పెరుగు,తేనె ఫేస్ మాస్క్

మీకు కావాల్సిందల్లా 2 చెంచాల కాఫీ పౌడర్,2 చెంచాల తేనె, 2 చెంచాల పెరుగు. వీటిని కలిపేసి ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోండి. 30-45 నిమిషాలు అలా వదిలేయండి. 45 నిమిషాల తర్వాత మామూలు నీళ్ళతో కడిగేయండి.

కాఫీ, ఓట్ మీల్ స్క్రబ్ తో


ఓట్ మీల్ ను మిక్సీ పట్టి పౌడర్ లా చేయండి. కొంచెం కాఫీ పౌడర్, పెరుగు వేసి పేస్టులా తయారుచేయండి. బాగా కలపండి. దీన్ని మీ మొహంపై గుండ్రంగా తిప్పుతూ రాయండి. 15-20 నిమిషాలు అలానే వదిలేయండి. 20 నిమిషాల తర్వాత మామూలు నీళ్ళతో కడిగేయండి.

కాఫీ,తేనెతో: ఒక బౌల్ లో కొంచెం కాఫీ పొడి,1 చెంచా తేనెను కలపండి. బాగా కలపండి. ఈ పేస్టును మీ మొహంపై సమానంగా పట్టించి నెమ్మదిగా మసాజ్ చేయండి. 20 నిమిషాల తర్వాత మామూలు నీళ్ళతో కడిగేయండి. వారానికోసారి ఇలా చేసి మెరుగైన,వేగవంతమైన ఫలితాలు చూడండి.

కంటి కింద నల్లటి వలయాల కోసం

కాఫీలోని కెఫీన్ కంటి కింద నల్ల వలయాలను తొలగించటంలో సాయపడుతుంది. అది చర్మాన్ని టైట్ చేయటంలో సాయపడి, కంటి చుట్టూ వాచటాన్ని తగ్గిస్తుంది. 1 చెంచా కాఫీ పౌడర్ ను తీసుకుని తాజా ఆలోవెరా జెల్ తో కలపండి. మీరు కేవలం తాజా ఆలోవెరా ఆకునే వాడాలి, ఎందుకంటే దానిలో ఏ రసాయనాలు ఉండవు. ఈ మిశ్రమాన్ని మీ నల్లవలయాలపై రాయండి. 15నిమిషాలు అలా వదిలేసి చల్లనీరుతో కడిగేయండి.

## రంజాన్ మాసంలో మీ జీవిత లో ఉన్నతమైన మార్పులను తీసుకురావడం ఎలా ?



ప్రార్థన, ఆత్మ పరిశీలన మరియు పశ్చాత్తాపానికి కేటాయించిన పవిత్ర మాసం రంజాన్. ఇది ముస్లింలకే కాదు లౌకికవాదం ప్రజ్వరిల్లుతున్న మన దేశంలో అందరికీ ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక సమయంగా చెప్పబడింది. మన జీవితంలో అనేక ఉన్నతమైన మార్పులను తీసుకుని వచ్చే మాసంగా రంజాన్ మాసం ఉంది.

మనుషులుగా, మనం అనేక తప్పులకు తెలిసో తెలియకో కారణభూతమవుతు టాము. మన జీవితాన్ని ప్రభావితం చేసే అనారోగ్య ఆలోచనలు, చెడు అలవాట్లు మరియు నిర్ణయాలు వంటివి సంఘంలో పేరును నాశనం చేయడమే కాకుండా, మనిషిని అదఃపాతాళానికి దిగజారుస్తుంది అనడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు. ప్రతి సంవత్సరం ఈ పవిత్ర మాసం రంజాన్, ప్రతీ మనిషికి సరైన మరియు ఉన్నతమైన మార్గ వైపు జీవితాన్ని నడిపి చుటకు ఒక అవకాశాన్ని ఇస్తుంది.

మన ప్రార్థనల కోస కూర్చోవడ ద్వారా, మన మనసులో జరిగే అనేక మార్పులు మనల్ని ఒక దృష్టికోణంలో ఆలోచించేలా చేస్తుంటాయి. చాలామంది తమ నమాజును యాంత్రికంగా అమలు చేస్తుంటారు,. కొందరికి ప్రార్థనల పట్ల దృష్టి కేంద్రీకరించడం కూడా కష్టంగా ఉంటుంది. పవిత్ర మాసం రంజాన్ వచ్చినప్పుడు మనం ఆధ్యాత్మిక గా ఎక్కువ ప్రభావితమవుతాము. హజ్ కాలంలోని సమయానికి వెళ్ళిన అనుభూతికి లోనవుతుంటాం అవునా.

మీరు ఎప్పుడైనా ఒక్కసారిగా ఆగిపోయి, ఎందుకు మిగిలిన సంవత్సరంలో ఇ తటి పవిత్రమైన, అధికమైన ఆధ్యాత్మిక ధోరణి కనపడదు అని భావించారా? ఈ భావాలు, ప్రశ్నలు మీ మనస్సులో కూడా కలుగుతూ ఉంటే, మన జీవితాల్లో తీవ్ర మార్పులను తీసుకురావడమనేది ఖచ్చితంగా అవసరమే.

మనలో ఎక్కువ శాతం, ఎల్లప్పుడూ తరచుగా విఫలమయ్యే లక్ష్యాలనే కలిగి ఉంటూ అనేక సమస్యలను ఎదుర్కొంటూ ఉంటాం. ప్రతిరోజూ ఖురాన్లోని కనీసం ఒక పేజీని చదవుటకు సిద్ధమవడం ద్వారా, రంజాన్ నెలలో కనీసం ఒక్క చెడ్డ అలవాటునైనా వదులుకునే అవకాశ ఉంది. ఈ తీర్మానాలు లేదా ఉద్దేశాలు తరచూ విఫలమవడానికి ప్రధాన కారణం ఒత్తిళ్లకు లోనవడమే. ఖురాన్ పఠనం ద్వారా, అలాంటి ఒత్తిళ్లను దూరం చేయడం మరియు ఒక క్రమశిక్షణకు అలవాటు పడడం వంటివి జరుగుతాయి.

జీవిత కాలం శాశ్వతమైన మంచి మార్పులకు దారితీసే అంశంగా రంజాన్ మాసాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రంజాన్ తో మీ జీవితంలో అనుకూలమైన మార్పులు చేయడంలో మీకు సహాయపడే చిట్కాలను తెలుసుకోవడానికి ఈ వ్యాసం మీకు సహాయపడుతుంది.

రంజాన్ మాసంలో మీ జీవిత లో ఉన్నతమైన మార్పులను తీసుకురావడం ఎలా ?

ర జాన్ పండుగ మీలోనే కనపడాలి:

మీ జీవితంలో మరియు పరిసరాలలో రంజాన్ సందడిని సృష్టించేందుకు ప్రయత్నించండి. మిమ్మల్ని మెరుగుపర్చడానికి ఈ ఆధ్యాత్మిక ఔత్సాహాన్ని ఉపయోగించండి. మీరు మీ మనసులో రంజాన్ పవిత్రతను గురించిన అభిమానాన్ని కలిగి ఉంటే, మీరు తప్పనిసరిగా మీ జీవితంలో చెడు మరియు ప్రతికూల విషయాలు తీసివేయడానికి అడుగులు ముందుకు వేయగలరు.

రంజాన్ గురించి మరింత తెలుసుకోవడానికి ప్రయత్నించండి:

రంజాన్ గురించి మరింత చదవండి మరియు మాట్లాడండి. రంజాన్ యొక్క ఆధ్యాత్మిక భాగాల గురించిన ప్రశ్న వేసి, విషయ పరిజ్ఞానం ఉన్న వ్యక్తులతో చర్చలు చేయండి. మీకు తెలిసిన జ్ఞానాన్ని జోడించండి, తద్వారా మీరు రంజాన్ గురించిన మరియు ఖురాన్ గురించిన ఎన్నో విషయాలను తెలుసుకోగలుగుతారు. ఈ విధంగా, మీరు నెమ్మదిగా మీ జీవితంలో సానుకూల మార్పులను పొందగలరు.

రంజాన్లో ఏదైనా ప్రణాళికను సిద్ధం చేయండి:

ఈ రంజాన్ కోసం ఏదైనా ఒక ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేయండి. ఈ ప్రణాళిక మీ ఆధ్యాత్మిక మరియు వ్యక్తిగత జీవితంపై పెద్ద ప్రభావాన్ని చూపించగలిగే చిన్న మార్పులను కలిగి ఉండాలి. కనీసం రోజులో ఒకసారి ఖురాన్ లోని ఒక పేరా చదవడం మరియు ప్రతిరోజు పేదవారికి మీ స్థోమతకు తగ్గట్లు దానం చేయడం, వంటివి కొన్ని ఉదాహరణలు. మీరు పూర్తిగా మీ జీవన శైలిని మార్చడానికి అవసరమైన భారీ ప్రణాళికలు ఏర్పరచుకోవలసిన అవసరం లేదు,. ప్రణాళికాబద్దంగా లేని ప్రయోగాలు వెంటనే విఫలమవుతాయని మరువవద్దు. మరో విషయం ఏమిటంటే ఈ తక్షణ ప్రణాళికలు రంజాన్ నెలలోపు ముగియకపోవడమే. భవిష్యత్ ప్రణాళికలకు నిర్ణయాలు తీసుకుని తద్వారా అభ్యాసం చేయవలసి ఉంటుంది.

మానసికంగా సిద్ధంగా ఉండండి:

మీరు మీ జీవితంలో కలిగే మార్పు కోసం మానసికంగా మిమ్మల్ని సిద్ధం చేసుకోవాలి. మీ ఆలోచనల గురించిన అవగాహన కలిగి ఉండాలని తెలుసుకోండి. మీరు రంజాన్ నుంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలనుకుంటున్నట్లయితే, మీ కోసం మీకు సరిపడని లేదా చెడు ఆహారాల, పానీయాలవైపుకు మనసు వెళ్ళకుండా ఆలోచనలను జాగ్రత్తగా ఉంచండి. ఏవైనా చెడు ఆలోచనలు వస్తున్నాయని మనసుకు అనిపించిన ఎడల, వెంటనే వాటిని గుర్తించి, మీ ఆలోచనా విధానాలను సరిదిద్దండి. ఉదాహరణకు, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ తినడం గురించి మీరు ఆలోచనలు చేస్తే , ఈఆలోచనలు కలిగి ఉన్నారని గుర్తించండి. తద్వారా నెమ్మదిగా వాటిని దూరం చేసే ప్రయత్నాలు చేయండి. అలా మనసును సావధానపరుస్తూ ముందుగు సాగేలా మనసును సిద్ధం చేసుకోండి.

మీ ప్రధాన లక్ష్యం ఆరాధన అని మరవొద్దు:

మీ జీవితానికి ప్రధాన లక్ష్యం ఉండాలి. మీ జీవితం భవిష్యత్తులో మిగిలిన ప్రార్థనలు మరియు ఆరాధన చుట్టూ నిర్మించబడాలి. మీరు ఆరాధన కోసం నిర్దిష్ట సమయాన్ని కేటాయిస్తారని అనుకోకండి. ఏరోజుకారోజు ఈరోజు ఆరాధనకు సొంతమన్న భావన మీ మనసులో ఉండాలని నిర్ధారించుకోండి. ప్రార్థనలే జీవిత పరమావధిగా ఉండేలా మనసును సిద్ధపరచుకోండి. ఎప్పుడైతే ఆరాధన మనసునిండా ఉంటుందో, చెడు అనే అంశమే మీ జీవితం నుండి శాశ్వతంగా తొలగిపోతుంది. చెడు ప్రవర్తనలను మరియు ప్రతికూల అంశాల కోసం మీ ప్రార్థనల నుండి విరామం తీసుకోరాదు. ఎటువంటి విరామం అయినా ఒక మంచి పనికే కేటాయించాలి. ఒక హిందువు ప్రాణాలు కాపాడుటకు ఉపవాస దీక్షను సైతం పక్కన పెట్టిన ఒక యువకుడి కథను మనం ఇది వరకే చదివాం. అతను మానవసేవలో అల్లా ప్రార్థనని చూశాడు.

రంజాన్ కోసం ఆధ్యాత్మిక సన్నద్ధతను కలిగి ఉండండి:

రంజాన్ యొక్క మొదటి రోజు నుండి జీవన శైలిలో మార్పులు చేయబడతాయని నిర్ణయించడ ఆచరణ యోగ్యం కాదు. అలాంటి ప్రణాళికలు ఆరంభం నుండే ఉండాలి అప్పుడే దీర్ఘకాలం కొనసాగగలవు. ఆదర్శవంతంగా, మీరు పవిత్ర మాసం రంజాన్ కు కొంతకాలం ముందే మీ ప్రణాళికను మొదలుపెట్టాలి. కొన్ని అంశాలు ప్రతికూల ప్రభావాల కారణంగా విఫలమైనా, కొన్ని మాత్రం నిలబడుతాయి. తద్వారా మీ లక్ష్యం నేరవేరగలదు. నిర్ణయం అనేది మానసికంగా అంతరాత్మతో ధ్రువీకరించబడాలి, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని పూర్తిచేయగలరు. తద్వారా కొన్ని సానుకూల మార్పులను మీజీవితంలో పొందగలరు.

## శరీర బరువును తగ్గించి, మలినాలను బయటకు నెట్టే కివీ-పుచ్చకాయ జ్యూస్

ఈ వేసవిలో మీ దాహార్తిని తీర్చి, మీలో ఉత్తేజాన్ని నింపడానికి పుచ్చకాయ-కివి జ్యూస్ కి మించినది లేదు. ఇది బరువు తగ్గించడానికే కాక, శరీరంలో మలినాలను బయటకు నెట్టడానికి కూడా ఉపయోగపడుతుంది. వేసవిలో విరివిగా దొరికే ఈ పుచ్చకాయ, నూతనోత్తేజాన్ని అందిస్తుంది. దీనిలో ఉండే వివిధ పోషకాలు శరీరాన్ని పునరుజ్జీవింపజేస్తుంది. ఇంకోవైపు, కివీ కూడా బరువును కోల్పోవడానికి సహకరిస్తుంది. ఈ వ్యాసంలో పుచ్చకాయ-కివి జ్యూస్ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం.

పుచ్చకాయలో డయూరిటిక్ లక్షణాలు ఉన్నందున, మూత్రపిండాలను మరియు మూత్రాశయమును శుద్ధి చేస్తుంది. దీనివలన శరీరంలో పేరుకున్న విషతుల్య పదార్థాలను బయటకు నెట్టి, ద్రవ నిలుపుదలను తగ్గిస్తుంది.

పుచ్చకాయ లో 92 శాతం నీరు ఉండటం వలన అద్భుతమైన డయూరిటిక్ గా పనిచేసి మూత్రపిండాలలో రుగ్మతలను, మూత్రాశయ రుగ్మతలను, మలబద్దకం మరియు ద్రవ నిలుపుదలను నిరోధిస్తాయి. బరువు తగ్గడానికి సహకరిస్తుంది.

కివీలో నారింజలతో పోలిస్తే విటమిన్ సి మెండుగా ఉంటుంది. అంతేకాక దీనిలో మెగ్నీషియం, కాపర్, పొటాషియం వంటి ఖనిజాలు, పీచుపదార్థం, విటమిన్ ఎ, సి మరియు ఈ పుష్కలంగా ఉంటాయి. కివీ శరీరానికి శక్తిని అందిస్తుంది.

కివీ కొవ్వులు జరిగించడానికి ఉపయోగపడదని మీకు తెలుసా? పీచుపదార్థాలు అధికంగా ఉన్నందున కివీని తింటే, బరువు సులువుగా కోల్పోవచ్చు.

శరీర బరువును తగ్గించి, మలినాలను బయటకు నెట్టే కివీ-పుచ్చకాయ జ్యూస్

కివీ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:

ఒక కివీ పండులో 42 కెలోరీలు ఉంటాయి కనుక తక్కువ కొవ్వులు కలిగిన ఆహారప్రణాళికలో వీటిని భాగంగా చేసుకోవచ్చు. ఒక్క కివీలో 0.4 గ్రాముల కొవ్వు మరియు2.1 గ్రాముల పీచుపదార్థం ఉంటాయి. ప్రతిదినం కివీని మీ ఆహారంగా తీసుకోవడం వలన, కడుపు నిండిన భావన కలిగి తక్కువ కెలోరీలు తీసుకునేందుకు దోహదపడుతుంది.

తక్కువ శక్తి సాంద్రత కలిగిన కివీ వంటి పండ్లు తక్కువ కెలోరీలు ఉన్నందున బరువు తగ్గటానికి ఉపయోగపడతాయి. ఒక గ్రాము కివీలో 0.6 కెలోరీలు ఉంటాయి.

ప్రతిదినం కివీలను తినడం వలన హృద్రోగ సమస్యలు నివారింపబడటమే కాక, రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. ఇంకేం ప్రయోజనాలు ఉన్నాయి? ఇవి మన శరీరాన్ని ప్రక్షాళన చేయటం వలన చర్మం ప్రకాశవంతం అవుతుంది.

కివీలలోని విటమిన్ సి, క్రానిక్ దగ్గు, ఆస్తమా వంటి ఊపిరితిత్తుల సమస్యలు కలిగినవారికి మేలు చేస్తుంది. ఇవి శ్వాస మార్గాన్ని శాంతపరచి, పిల్లికూతలు, ముక్కు దిబ్బడ వంటి చికాకులను నియంత్రిస్తాయి.

పుచ్చకాయ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:

పుచ్చకాయ బరువు తగ్గడానికి ఏ విధంగా ఉపయోగపడుతుందని మీరు ఆశ్చర్యపోతున్నారు కదా?

పుచ్చకాయ తినడానికి రుచి తీయగా ఉన్నప్పటికీ, దానిలో కెలోరీలు ఎక్కువగా ఉండవు. దీనిలో నీటి శాతం అధికంగా ఉండటంతో ఎటువంటి కొలెస్ట్రాల్, కొవ్వు లేకపోయినా అది మన కడుపు నింపుతుంది

అయితే పుచ్చకాయను తినడం బరువు కోల్పోడానికి దోహదం చేస్తుందా? రెండు కప్పుల పుచ్చకాయలో కొవ్వు లేకుండా 80 కెలోరీలు ఉంటాయి. దీనిలో ఒక గ్రాము పీచుపదార్థం ఉండటం వలన ఎక్కువ సమయం పాటు కడుపు నిండిన అనుభూతి నిలిచి ఉంటుంది.

# వావ్..మనవళ్ల ముందే... రికార్డులు బద్దలు కొట్టింది!

ఒక బామ్మ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. మహిళల స్టమక్ ప్లాంక్స్‌లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు క్రియేట్ చేసింది. కెనడాలోని అల్బెర్టాకు చెందిన ఒక బామ్మ డోనాజీన్ వైల్డ్ ఏకంగా 4.5 గంటల పాటు పొత్తికడుపు ప్లాంక్స్ చేసింది. 2019లో కెనడియన్ డానా గ్లోవాకాతో గతంలో నెలకొల్పిన రికార్డు కంటే కేవలం 10 నిమిషాలు ఎక్కువ ప్లాంక్స్ చేసిన ఈ రికార్డును అధిగమించింది. గతంలో వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఉన్నత పాఠశాలలోనే డోనాజీన్ ఈ ఘనతను సాధించడం విశేషం. దీంతో స్కూలు విద్యార్థులు, తన 12 మంది మనవళ్ల కేరింతల మధ్య ఈ రికార్డు సాధించింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అడ్జుడికేటర్ టీనా షి రికార్డును పరిశీలించారు. మొదటి రెండు గంటలు త్వరగానే గడిచిపోయాయని, కానీ తర్వాతి రెండు గంటలు చాలా కష్టంగా గడిచాయని, ఇక చివరి గంటలోచుక్కలు కనిపించాయంటూ తన అనుభవాన్ని పంచుకున్నారు డోనాజీన్. పదేళ్ల కఠిన ప్రాక్టీస్ తరువాత వరల్డ్ రికార్డ్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. విశేషం ఏమిటంటే ఆమె చేతుల్లో దీర్ఘకాలిక నొప్పి, తిమ్మిరితో బాధపడేవారు.




దీన్నుంచి బయటపడేందుకు ప్రతీరోజూ ఇచేయడం మొదలు పెట్టారట. డోనాజీన్ ప్రతిరోజూ మూడు గంటల పాటు ప్రాక్టీస్ చేసేదని, ఈ రికార్డులో భాగంగా దానిని ఆరు గంటలకు పెంచిందని చెప్పుకొచ్చారు ఆమె భర్త రాండీ.

# కాంగ్రెస్‌కు మరో రెండు 'ఐటీ' నోటీసులు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీని ఆదాయపన్ను శాఖ(ఐటీ) వెంటాడుతోంది. శుక్రవారమే(మార్చ్ 29)రూ.1800 కోట్ల మేర ఆదాయపన్ను రికవరీ నోటీసులు అందుకున్న కాంగ్రెస్ పార్టీకి తాజాగా మరో రెండు నోటీసులను ఐటీ శాఖ పంపిందని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ చెప్పారు. ఈ నోటీసులు శనివారం రాత్రి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ట్యాక్స్ టెర్రరిజానికి కాంగ్రెస్ టార్గెట్‌గా మారిందని జైరామ్ ఫైర్ అయ్యారు. కాగా, 2017-18 నుంచి 2020-21 ఆదాయపన్ను అసెస్‌మెంట్ సంవత్సరాలకుగాను పెనాల్టీ, వడ్డీని కలిపి రూ.1800 కోట్ల పన్ను కట్టాలని శుక్రవారం ఇచ్చిన నోటీసులో ఐటీ శాఖ పేర్కొంది. నాలుగేళ్ల రిటర్న్స్‌పై రీఅసెస్‌మెంట్ ప్రొసిడింగ్స్ ప్రారంభించాలన్న ఆదాయ పన్ను శాఖ ఆదేశాలను కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసినా ఫలితం లేకపోయింది. దీంతో ఐటీ రికవరీ నోటీసులు పంపింది. 2014-15, 2015-16,2016-17 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఆదాయ పన్ను రిటర్నులను కూడా రీ అసెస్‌మెంట్ చేసే చర్యలు ఐటీ ఇప్పటికే ప్రారంభించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఖాతాలో ఉన్న రూ. 135 కోట్ల మేర నగదును ఫ్రీజ్ చేసింది.




# తగ్గనున్న పారుబాకీలు..

దేశీయ బ్యాంకుల స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏ) 2024-25 ఆర్థిక సంవత్సరంలో తగ్గనున్నాయని కేర్ రేటింగ్స్ నివేదిక అంచనా వేసింది. జీఎన్‌పీఏలు 2.1-2.4 శాతానికి పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎన్‌పీఏలు 2.5-2.7 శాతంగా ఉన్నాయని సంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదికలో చెప్పింది. పారుబాకీలను ఎన్‌పీఏలుగా పేర్కొనడంతో పాటు, వాటికి తగిన కేటాయింపులు చేసి, వాస్తవ విలువలను చూపించాల్సిందిగా ఆర్‌బీఐ బ్యాంకులకు సూచించింది. ఈ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని కేర్ రేటింగ్స్ తెలిపింది. అధిక వడ్డీ రేట్లు, నియంత్రణల ప్రభావం, ద్రవ్య లభ్యత, వాతావరణం, అంతర్జాతీయ సమస్యలు బ్యాంకుల జీఎన్‌పీఏలపై ప్రభావం చూపొచ్చనీ విశ్లేషించింది. 2013-14లో బ్యాంకుల జీఎన్‌పీఏలు 3.8% కాగా, 2015-16లో ఏక్యూఆర్ (ఆర్‌బీఐ ఆస్తుల నాణ్యతా పరిశీలన) కారణంగా 2017-18 నాటికి 11.2 శాతానికి చేరాయి. ఎన్‌పీఏలను గుర్తించడం, వాటిని పునర్‌వ్యవస్థీకరణ చేయడం లాంటివి చేపట్టడంతో చాలా బ్యాంకులు ఒత్తిడికి గురయ్యాయని పేర్కొంది. తదుపరి తీసుకున్న కఠిన చర్యల కారణంగా 2018-19 నుంచి జీఎన్‌పీఏలు తగ్గుముఖం పట్టాయి. 2022-23 నాటికి దశాబ్ద కనిష్ఠ స్థాయి 3.9 శాతానికి దిగి





వచ్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికం చివరికి ఇవి 3 శాతం వద్ద ఉన్నాయని నివేదిక వెల్లడించింది. రంగాల వారీగా చూస్తే.. 2023 సెప్టెంబరు చివరకు వ్యవసాయ రంగంలో 7% జీఎన్‌పీఏలు ఉన్నాయి. పారిశ్రామిక రుణాల్లో 4.2%, రిటైల్ రుణాల్లో 1.3% జీఎన్‌పీఏలు ఉన్నాయని తెలిపింది.

## ఎన్నికల విధుల్లో ఎవరుంటారు? మినహాయింపు ఎవరికి?

దేశంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం పెద్ద సంఖ్యలో ఉద్యోగులకు వివిధ బాధ్యతలను అప్పగిస్తుంది. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, జాతీయ బ్యాంకులు, ఎల్‌ఐసీతో సహా వివిధ సంస్థల ఉద్యోగులు ఎన్నికల విధులలో పాల్గొనాల్సి ఉంటుంది. ఈ పోలింగ్ బృందాలలో ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, సెక్టార్, జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, సహాయ వ్యయ పరిశీలకులు, డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనర్లు మొదలైనవారు ఉంటారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల బాధ్యత రాష్ట్ర పోలీసులు, సెక్టార్, జోనల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులపై ఉంటుంది. వీరు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని జిల్లాలలో ఎన్నికల నిర్వహణలో భాగస్వాములవుతారు. ఎన్నికల విధులలో నియమితులైనవారు గైర్హాజరయ్యేందుకు అవకాశం ఉండదు. విధులకు హాజరుకానివారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుంది. కేంద్రం లేదా రాష్ట్రంలో శాశ్వత ఉద్యోగులుగా ఉన్నవారిని మాత్రమే ఎన్నికల విధులలో నియమిస్తారు. అవసరమైతే పదవీ విరమణ తర్వాత డిప్యూటేషన్‌లో ఉన్న ఉద్యోగులను కూడా ఎన్నికల విధులలో నియమిస్తారు. కాంట్రాక్టు లేదా రోజువారీ ఉద్యోగులను ఎన్నికల డ్యూటీలో నియమించరు. భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే ఎన్నికల విధుల నుంచి మినహాయింపు పొందవచ్చు. అటువంటి పరిస్థితిలో భార్యాభర్తలిద్దరికీ విధులు అప్పగించరు. దంపతుల్లో ఒకరు పిల్లలను లేదా వారి వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడానికి మినహాయింపు కోరుతూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఎవరైనా ?ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగి అప్పటికే విదేశాలకు వెళ్లే ప్లాన్‌లో ఉంటే, అతను ఎన్నికల డ్యూటీ నుంచి మినహాయింపును కోరుతూ దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇందు కోసం ముందుగా ప్రయాణాన్ని బుక్ చేసుకోవాలి. దరఖాస్తులో ప్రయాణ రుజువుగా సంబంధిత టికెట్, వీసాను జత చేయాలి. ఇదేవిధంగా తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఎన్నికల విధుల నుంచి మినహాయింపును కోరవచ్చు.

## నాగాలాండ్‌లో ఎన్నికల బహిష్కరణ?



లోక్‌సభ ఎన్నికలను నాగాలాండ్‌లోని ఒక వర్గం బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. తూర్పు నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ (ఈఎన్‌పీవో) రాష్ట్రంలోని ఆరు జిల్లాలను కలిపి ప్రత్యేక పరిపాలన కేంద్రం లేదా రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తూవస్తోంది. వీటిని నెరవేర్చని పక్షంలో రాష్ట్రంలోని ఏకైక లోక్‌సభ స్థానానికి జరిగే ఎన్నికల్లో పాల్గొనబోమని తేల్చిచెప్పింది. ఈఎన్‌పీవోతో పాటు అపెక్స్ నాగా బాడీ, ఆరు జిల్లాల్లోని దాని అనుబంధ సంస్థలు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ గత సంవత్సరం (ఫిబ్రవరి 27) అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చాయి. అయితే ఆ తరువాత ఈ విషయమై ప్రభుత్వం నుంచి హామీ వచ్చింది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సలహాదారు ఏకే మిశ్రా అధ్యక్షతన ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు నాగాలాండ్‌ను అనేకసార్లు సందర్శించి, అక్కడి ప్రజల అభిప్రాయాలను సేకరించారు. మరోవైపు నాగాలాండ్‌లోని తూర్పు ప్రాంత ప్రజలకు స్వయంప్రతిపత్తి ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి సిఫార్సు చేసిందని నాగాలాండ్ ముఖ్యమంత్రి నీఫియు రియో ?? ఇటీవల తెలిపారు. కాగా ఇఎన్‌పీవో ఇప్పటికే పబ్లిక్ ఎమర్జెన్సీని ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ఏ పార్టీకి అనుమతి ఇవ్వబోమని తేల్చిచెప్పింది.

## రాజ్‌నాథ్ అధ్యక్షతన బీజేపీ మేనిఫెస్టో కమిటీ




**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా విడుదలలో ముందున్న భారతీయ జనతా పార్టీ కీలకమైన ఎన్నికల మేనిఫెస్టో కమిటీని శనివారం నాడు ఏర్పాటు చేసింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన 27 మందితో కమిటీని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కో-కన్వీనర్‌గా పీయూష్ గోయెల్‌ను నియమించారు. కమిటీ ఇతర సభ్యులుగా ఇటీవలే ఎన్నికైన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజీవ్ చంద్రశేఖర్, కిరణ్ రిజిజు, రాజీవ్ చంద్రశేఖర్, స్మృతి ఇరానీ తదితరులు ఉన్నారు. ఏడుదశల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19న మొదలై జూన్ 1వ తేదీతో ముగియనున్నాయి. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

## ఎల్‌జేపీ లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదల



**ఢిల్లీ:** రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విడతల వారీగా లోక్‌సభ అభ్యర్థుల జాబితాను ప్రకటించాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర రాజకీయ పార్టీ 'లోక్ జనశక్తి పార్టీ' తమ అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. ఎన్డీయే ప్రభుత్వంలో భాగమైన లోక్ జనశక్తి పార్టీ.. వైశాలి, హాజీపూర్, సమస్తిపూర్, ఖగారియా, జముయి స్థానాల్లో పోటీ చేయనుంది. దీనికోసం ఐదు మంది అభ్యర్థులతో కూడిన లిస్ట్ రిలీజ్ చేసింది. హాజీపూర్ నుంచి పార్టీ చీఫ్ 'చిరాగ్ పాశ్వాన్' పోటీ చేయనున్నారు. జముయ్ నుంచి అరుణ్ భారతి, ఖగారియా నుంచి రాజేష్ వర్మ, సమస్తిపూర్ నుంచి శాంభవి చౌదరి, వైశాలి నుంచి వీణాదేవిలను ఎన్నికల బరిలో దించింది. మార్చి 18న.. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ లోక్‌సభ ఎన్నికల కోసం బీహార్‌లో సీట్ల ఒప్పందాన్ని ప్రకటించింది. బీజేపీ 17 స్థానాల్లో, జేడీయూ 16 స్థానాల్లో, జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్థానీ ఆవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ ఒక్కో స్థానంలోనూ పోటీ చేయనున్నాయి. కాగా లోక్ జనశక్తి పార్టీ ఐదు స్థానాల్లో పోటీ చేస్తుంది.

## లిక్కర్ కేసు.. ఢిల్లీ మంత్రిని 5 గంటల పాటు విచారించిన 'ఈడీ'



**న్యూఢిల్లీ:** లిక్కర్ కేసులో ఆమ్‌ఆద్మీపార్టీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నీడలా వెంటాడుతోంది. ఇటీవలే ఈ కేసులో పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన ఈడీ తాజాగా ఢిల్లీ ప్రభుత్వంలోని మరో మంత్రి కైలాష్ గెహ్లాట్‌ను శనివారం(మార్చ్ 30) ఐదు గంటల పాటు విచారించింది. లిక్కర్ స్కామ్ సొమ్మును గోవా ఎన్నికల్లో ఆప్ పార్టీ ఖర్చు చేసిన విషయం తనకు తెలియదని గెహ్లాట్ ఈడీకి సమాధానమిచ్చినట్లు తెలిసింది. కాగా, రద్దయిన వివాదాస్పద లిక్కర్ పాలసీ 2021-22 రూపొందించడంలో కైలాష్‌గెహ్లాట్ కూడా కీలకంగా వ్యవహరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పన కోసం ఏర్పాటు చేసిన ప్యానెల్‌లో గెహ్లాట్ సభ్యులుగా ఉన్నారు. లిక్కర్ పాలసీని అధికారికంగా వెల్లడించకముందే సౌత్ గ్రూప్‌నకు పాలసీ డ్రాఫ్ట్ లీకయిందని ఈడీ ఆరోపిస్తోంది. పాలసీ రూపొందిస్తున్న సమయంలో గెహ్లాట్ తన అధికారిక నివాసాన్ని వాడుకోవడానికి ఆప్ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జ్ విజయ్‌నాయర్‌కు అనుమతిచ్చారని, ఇంతేగాక గెహ్లాట్ తన మొబైల్ నంబర్లను పదే పదే మార్చారని ఈడీ చెబుతోంది. విజయ్‌నాయర్ తన అధికారిక నివాసంలో ఉన్నాడన్న విషయాన్ని తాను ఒప్పుకుంటున్నట్లు గెహ్లాట్ తాజా విచారణలో ఈడీకి చెప్పినట్లు తెలిసింది.

## జమ్ము కశ్మీర్‌కు రేవంత్ రెడ్డి

**శ్రీనగర్ :** జమ్ము కశ్మీర్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో 27 మంది స్టార్ కాంపేయనర్లు పాల్గొన్నారు. అందుకు సంబంధించిన జాబితాను ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కే.సీ వేణుగోపాల్.. కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శికి శనివారం అందజేశారు. ఆ జాబితాలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతోపాటు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా, రేవంత్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఇక కేంద్ర పాలిత ప్రాంతం జమ్ము కాశ్మీర్‌లో 5 విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న ఉదంపూర్‌లో.. ఏప్రిల్ 26న జమ్ములో.., మే 7న అనంతనాగ్, రాజోరీల్లో.., మే 13న శ్రీనగర్‌లో.., మే 20న బారాముల్లాలో జరగనున్నాయి. ఇక ఎన్నికల కౌంటింగ్ జూన్ 4వ తేదీన జరగనుంది. అయితే జమ్ము కాశ్మీర్ లోక్‌సభ ఎన్నికల అనంతరం ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఆ రాష్ట్రంలో జరుగు తోన్న తొలి లోక్ సభ ఎన్నికలు. అయితే జమ్ము కశ్మీర్ ఓటర్ల నాడి ఎలా ఉందన్నది ఈ ఎన్నికల ఫలితాల సరళి బట్టి అర్థమవుతోందని రాజకీయ వర్గాల్లో ఓ చర్చ సైతం సాగుతోంది.

## సీపీఎం మొదటి లిస్ట్ విడుదల



రానున్న లోక్‌సభ ఎన్నికలకు సీపీఎం తమ అభ్యర్థుల మొదటి జాబితాను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా మొత్తం 44 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. చాలా రాష్ట్రాల్లో ఒకటీ రెండు స్థానాలకే అభ్యర్థులను ప్రకటించిన సీపీఎం.. కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎక్కువ సీట్లకు తమ అభ్యర్థులను వెల్లడించింది. ఈ జాబితాలో అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో 17 స్థానాలు ఉన్నాయి. కేరళకు చెందిన 15 మంది అభ్యర్థులు ఉన్నారు. ఇందులో అలప్పుజా నుంచి సిట్టింగ్ ఎంపీ ఆరిఫ్, వడకర నుంచి మాజీ ఆరోగ్య మంత్రి కేకే శైలజ టీచర్, కాజీకోడ్ నుంచి రాజ్యసభ ఎంపీ ఎలమరం కరీం ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని 17 పేర్లలో ముర్షిదాబాద్‌కు చెందిన మహ్మద్ సలీం పేరు కూడా ఉంది. ఈ జాబితాలో తమిళనాడుకు చెందిన ఇద్దరు అభ్యర్థులు ఉన్నారు. మధురై నుంచి సిట్టింగ్ ఎంపీలు ఎస్ వెంకటేశన్, దిండిగల్ ఆర్ సచ్చిదానందంలకు టిక్కెట్లు ఇచ్చారు. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే తెలంగాణలోని భువనగిరి స్థానానికి ఎండీ జహంగీర్ పేరును, ఆంధ్ర ప్రదేశ్‌లోని అరకు సానానికి పాచిపెంట అప్పలనరస పేరును మొదటి జాబితాలో వెలడించింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.